జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి శుక్రవారం 9 మే 2025 సంపుటి : 15 సంచిక : 240 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# ఎవరికి ఎర్త్...
# ఎవరికి బెర్త్?



- మంత్రివర్గ విస్తరణలో జనసేనకు ఒక మంత్రి పదవి
- సమయంలో బిజెపికి సైతం చాన్స్
- ఇప్పటికే జనసేనకు మూడు మంత్రి పదవులు ఇచ్చింది
- తాజాగా నాగబాబుకు అవకాశం ఇవ్వడం ద్వారా నాలుగో మంత్రి పదవి
- ఏపీలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకోనుంది
- ప్రస్తుతం 10 నెలల పాలన పూర్తి చేసింది
- మరోవైపు మిత్రపక్షాలకు సైతం రాజకీయంగా అవకాశం కల్పించి మరింత పట్టు సాధించాలని చూస్తోంది

**విజయవాడ**

తాజాగా మంత్రివర్గ విస్తరణలో జనసేనకు ఒక మంత్రి పదవి ఇవ్వనుంది. అదే సమయంలో బిజెపికి సైతం చాన్స్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే జనసేనకు మూడు మంత్రి పదవులు ఇచ్చింది. తాజాగా నాగబాబుకు అవకాశం ఇవ్వడం ద్వారా నాలుగో మంత్రి పదవి ఇవ్వనుంది. అదే సమయంలో బిజెపికి సైతం మరో పదవి ఇవ్వనున్నట్లు తెలుస్తోంది ఏపీలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకోనుంది. ప్రస్తుతం 10 నెలల పాలన పూర్తి చేసింది. 11వ నెలలో అడుగు పెట్టింది. ప్రస్తుతం పాలనపై పట్టు సాధించింది. ఈ నెల నుంచి కీలక సంక్షేమ పథకాలపై దృష్టి పెట్టింది. మరోవైపు మిత్రపక్షాలకు సైతం రాజకీయంగా అవకాశం కల్పించి మరింత పట్టు సాధించాలని చూస్తోంది. జనసేనతో పాటు బిజెపికి అవకాశాలు కల్పించి ఆ రెండు పార్టీలు తమకు వెన్నుదన్నుగా నిలవాలని టిడిపి భావిస్తోంది. అందుకు తగ్గట్టుగా వ్యూహాలు రూపొందిస్తోంది. తాజాగా మంత్రివర్గ విస్తరణలో జనసేనకు ఒక మంత్రి పదవి ఇవ్వనుంది. అదే సమయంలో బిజెపికి సైతం చాన్స్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే జనసేనకు మూడు మంత్రి పదవులు ఇచ్చింది. తాజాగా నాగబాబుకు అవకాశం ఇవ్వడం - మిగతా 3లో

## పునర్విభజన చట్టంలో అమరావతి పేరు



- ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం
- అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీకి క్యాబినెట్ ధన్యవాదాలు
- తీరప్రాంత భద్రత, రక్షణ రంగ పరిశ్రమల వద్ద జాగ్రత్తలు వంటి అంశాలపై సమీక్ష
- అమృత్ స్కీమ్ నిధుల సద్వినియోగానికి కొత్త విధానం
- జలవనరుల శాఖలో జలహారతి కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదం

**అమరావతి**

పునర్విభజన చట్టంలో విభజిత ఆంధ్రప్రదేశ్ రాజధాని స్థానంలో అమరావతి పేరు చేర్చే ప్రతిపాదనకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అమరావతి పేరును పునర్విభజన చట్టంలో చేర్చేలా చట్ట సవరణ చేయాలని క్యాబినెట్ తీర్మానం చేసింది. ఈ తీర్మానాన్ని కేంద్రానికి పంపించనున్నారు. అలాగే, ఈ భేటీలో అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ కి క్యాబినెట్ ధన్యవాదాలు తెలిపింది. 47వ సీఆర్డీఏ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు ఆమోదముద్ర వేసింది. రాజధాని పరిధిలో వివిధ సంస్థలకు భూకేటాయింపులకు ఆమోదం - మిగతా 3లో



పాక్ కుయుక్తులు..

## భారత్ సీరియస్ వార్నింగ్

- పలు ప్రాంతాలను పాక్ టార్గెట్ చేసింది
- ఉత్తర, పశ్చిమ, భారత్‌లోని 15 ప్రాంతాలపై దాడులకు ప్రయత్నించింది
- 'ఆపరేషన్ సిందూర్'లో పాకిస్థాన్ సైన్య స్థావరాలను లక్ష్యంగా చేసుకోలేదు
- పాక్ దాడులను తిప్పికొట్టాం
- పాక్ మిస్సైళ్లను కూల్చేశాం

## అన్ని వ్యవస్థలు నాశనం చేసేశారు

- మనం మాట తప్పలేదు. విలువలు వదల్లేదు.
- 'మీ బాధలు చూశా.. ఇబ్బందిపెట్టిన వారి పేర్లు రాసుకోండి'
- "రాష్ట్రంలో కూటమి సర్కార్.. విలువలు, విశ్వసనీయత లేని రాజకీయాలు చేస్తోంది.
- ఏ నాయకుడు అయినా ఆదర్శంగా ఉండాలి
- మన ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు విలువలు, విశ్వసనీయతతో పని చేస్తున్నారు



**తాడేపల్లి**

వైఎస్సార్‌సీపీ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమావేశమయ్యారు. రాజంపేట, మడకశిర, మున్సిపాలిటీలతో పాటు రామకుప్పం, రొద్దం మండలాల నేతలతో భేటీ అయిన ఆయన... ఇటీవల జరిగిన ఎంపీపీ ఉప ఎన్నికల్లో టీడీపీ అక్రమాలను ప్రస్తావించారు. పచ్చగూండాల దాడులను ఎదుర్కొన్నవారిని అభినందించారు. "రాష్ట్రంలో కూటమి సర్కార్.. విలువలు, విశ్వసనీయత లేని రాజకీయాలు చేస్తోంది. ఈ పరిస్థితుల మధ్య తులసి మొక్కల్లా.. తెగువ చూపించి, విలువలతో కూడిన రాజకీయాలకు అర్థం చెప్పి.. వాటిని చంద్రబాబుకు చూపారు.. నిలబడిన మీ అందరికీ - మిగతా 3లో

## సవాల్ చేస్తే చావుదెబ్బే..



- దేశ సమగ్రతే టాప్ ప్రయారిటీ: రాజ్‌నాథ్ సింగ్
- "మా సార్వభౌమత్వాన్ని ఎవరు సవాల్ చేయలేరు
- ఒక వేళ అలా అనుకుంటే ఊరుకునేది లేదు
- దాడులకు ప్రతి దాడులు తప్పవు.
- భారతదేశ సహనాన్ని పరీక్షించొద్దని పాక్ కు స్ట్రాంగ్ వార్నింగ్

## తిరుపతిలో ఎల్‌జీ యూనిట్

- యూనిట్ ఏర్పాటుకు శ్రీసిటీలో భూమి పూజ చేసిన మంత్రి నారా లోకేష్
- మేం ఈరోజు ఎల్ జి యూనిట్ కు మాత్రమే కాదు
- ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం కొత్త పునాదులు వేస్తున్నాం
- ఈ కార్యక్రమం ఒక నిర్మాణ ప్రాజెక్టు ప్రారంభం కంటే పెద్దది
- ఇది మన రాష్ట్రంతోపాటు భారతదేశ పారిశ్రామిక వద్ధి, సాంకేతిక పురోగతిలో ఒక మైలురాయి.



**తిరుపతి**


రాష్ట్రంలో సృష్టించబడే ప్రతి ఉద్యోగం, ఆవిష్కరణ ద్వారా ఆంధ్రప్రదేశ్ ను ఎలక్ట్రానిక్ పవర్ హౌస్ గా మార్చేందుకు బాటలు వేస్తున్నామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. అంతర్జాతీయస్థాయి గృహోపకరణాల తయారీ సంస్థ ఎల్ జి ఎలక్ట్రానిక్స్ శ్రీసిటీ యూనిట్ కు లోకేష్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.... మేం ఈరోజు ఎల్ జి యూనిట్ కు మాత్రమే కాదు - ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం కొత్త పునాదులు వేస్తున్నాం. ఈ కార్యక్రమం ఒక నిర్మాణ ప్రాజెక్టు ప్రారంభం కంటే పెద్దది. ఇది మన రాష్ట్రంతోపాటు భారతదేశ పారిశ్రామిక వద్ధి, సాంకేతిక పురోగతిలో ఒక మైలురాయి. ఆవిష్కరణ పెట్టుబడిని కలిసే చోట, భవిష్యత్తు రూపుదిద్దుకుంటుంది. రూ. 5,000 కోట్లకు పైగా పెట్టుబడితో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఆంధ్రప్రదేశ్‌కు ప్రపంచ స్థాయి తయారీ యూనిట్‌ను తీసుకురావడమే గాక ఏపిని పెట్టుబడుల గమ్యస్థానంగా ప్రపంచ విశ్వాసాన్ని పునరుద్ఘాటిస్తోంది. మేడ్ ఇన్ ఆంధ్ర నుండి మేడ్ ఫర్ ది వరల్డ్ వరకు - మిగతా 3లో

# పాక్ కుయుక్తులు..
# భారత్ సీరియస్ వార్నింగ్




**ఢిల్లీ:** భారత్‌లోని పలు ప్రాంతాలను పాక్ టార్గెట్ చేసిందని.. ఉత్తర, పశ్చిమ, భారత్‌లోని 15 ప్రాంతాలపై దాడులకు ప్రయత్నించిందని కల్నల్ సోఫియా ఖురేషి తెలిపారు. 'ఆపరేషన్ సిందూర్'లో పాకిస్థాన్ సైన్య స్థావరాలను లక్ష్యంగా చేసుకోలేదని.. ఉగ్రవాద శిబిరాలపై మాత్రమే దాడి చేశామని ఆమె స్పష్టం చేశారు. విదేశాంగశాఖ, రక్షణ శాఖ సంయుక్తంగా నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. పాక్ దాడులను తిప్పికొట్టామని.. పాక్ మిస్సైళ్లను కూల్చేశామని వెల్లడించారు. నియంత్రణ రేఖ వెంబడి పాక్ జరుపుతున్న విచక్షణారహిత కాల్పుల్లో ముగ్గురు మహిళలు, ఐదుగురు చిన్నారులు సహా 16 మంది మృతి చెందినట్లు ఆమె వెల్లడించారు. విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ మాట్లాడుతూ.. జలంధర్, లూథియానా, ఆదంపూర్, భటిండా, చండీగఢ్, నాల్, ఫలోడి,భుజ్‌లో పాక్ సైన్యం దాడులు చేసిందని.. మేం చేసిన దాడులు ఎక్కడా రెచ్చగొట్టేలా లేవన్నారు. నియంత్రణ కచ్చితత్వంతో మేం కేవలం ఉగ్రవాద శిబిరాలపై మాత్రమే దాడి చేశాం. మిలటరీ స్థావరాలపై మేం దాడి చేయలేదు. పాక్ దాడుల్లో 16 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారని ఆయన తెలిపారు. కుప్వారా, బారాముల్లా, పూంచ్, రాజౌరీ సెక్టార్లలో పాక్ సరిహద్దు వెంబడి కాల్పులు జరుపుతోంది. పాకిస్తాన్ తనకేమీ సంబంధం లేదంటూ చేతులు కడుక్కునే ప్రయత్నం చేస్తోందని విక్రమ్ మిస్త్రీ అన్నారు. "పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు దిగితే.. ఇంతకంటే ధీటుగా సమాధానం ఇస్తాం. 65 ఏళ్ల నుంచి భారత్‌ను పాక్ రెచ్చగొడుతున్నా సహనంగా ఉన్నాం. పాకిస్థాన్‌తో ఎలాంటి దౌత్యపరమైన చర్చలు జరపడం లేదు. ఐరాసతోనే పాకిస్థాన్ అబద్ధాలు చెప్పింది. పాక్‌లో ఉన్న టీఆర్ఎఫ్.. లష్కరే తొయిబాకు అనుబంధ సంస్థ. ఉగ్రవాదులతో తమకు సంబంధం లేదని పాక్ బుకాయిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఉగ్రవాదులకు పాకిస్థాన్ కేంద్రం. మోస్ట్‌వాంటెడ్ ఉగ్రవాదులు పాక్‌లో రక్షణ పొందుతున్నారు. బిన్ లాడెన్‌కు కూడా పాకిస్థాన్ ఆశ్రయం కల్పించింది. పాకిస్థాన్ ప్రోత్సహించిన ఉగ్రవాదులే.. పఠాన్‌కోట్, ముంబైలో దాడులు చేశారు. ఉగ్రవాదుల అంత్యక్రియలకు పాక్ అధికారులు హాజరయ్యారు. ఉగ్రవాదులకు అధికార లాంఛనాలతో పాక్ అంత్యక్రియలు చేసింది. ప్రార్థనా మందిరాలను టార్గెట్ చేశామని అబద్ధాలు చెప్తోంది. మేం ఎక్కడా ప్రార్థనా కేంద్రాలను టార్గెట్ చేయలేదు. పూంఛ్‌లో సిక్కు పౌరులపై పాక్ కాల్పులు జరిపింది. పాక్ కాల్పుల్లో ముగ్గురు సిక్కులు చనిపోయారు, పహల్గాం ఉగ్రదాడి వల్లే ఉద్రిక్తతలు ప్రారంభమయ్యాయి. పల్గాహం ఉగ్రదాడికి నిన్న భారత్ సమాధానం చెప్పింది" అని విక్రమ్ మిస్త్రీ చెప్పారు.

# సవాల్ చేస్తే చావుదెబ్బే..


పాకిస్తాన్‌పై కచ్చితమైన దాడులు చేసిన భారత సాయుధ దళాలను రాజ్ నాథ్ మరోసారి ప్రశంసించారు. 2014లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం

సవాల్ చేయడాలు, కుతంత్రాలు చేస్తూ కపటనాటకాలాడితే చావుదెబ్బ తీస్తామంటూ పాకిస్థాన్ ను హెచ్చరించారు భారత రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్. దేశ సమగ్రతే టాప్ ప్రయారిటీ అని చెప్పిన రాజ్‌నాథ్ "మా సార్వభౌమత్వాన్ని ఎవరు సవాల్ చేయలేరు. ఒక వేళ అలా అనుకుంటే ఊరుకునేది లేదు. దాడులకు ప్రతి దాడులు తప్పవు. దేశ సమగ్రత, భద్రతే మాకు ముఖ్యం. మరిన్ని సైనిక దాడులకు సిద్ధంగా ఉన్నాం." అని రాజ్ నాథ్ సింగ్ పాకిస్థాన్ కు తేల్చి చెప్పారు. ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోందన్న ఆయన.. భారతదేశ సహనాన్ని పరీక్షించొద్దని పాక్ కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ప్రారంభించిన ఆపరేషన్ సింధూర్ ఇవాళ(గురువారం) కూడా కొనసాగుతోందని రాజ్ నాథ్ సింగ్ ప్రకటించారు. భారతదేశ సంరక్షణ అన్నింటికంటే ముఖ్యమని ఆయన అన్నారు.

అధికారంలోకి వచ్చిన తర్వాత, ప్రధాని మోదీ చాలా ముఖ్యమైన కార్యక్రమాలు చేపట్టారన్నారు. రక్షణ రంగ ఉత్పత్తి, సాధికారతపై మోదీ ప్రత్యేక దృష్టి సారించారన్నారు. రక్షణ రంగంలో సార్వభౌమాధికారం ఉండాలని ప్రధాని మోదీ చెప్పేది ఇందుకేనని రాజ్ నాథ్ వెల్లడించారు. భారత్ వద్ద నైపుణ్యం పొందిన సైన్యంతో పాటు బలమైన ఆయుధాలు ఉన్నాయని గుర్తుచేశారు. సైనికులు చూపిన సాహసాలకు దేశం గర్విస్తుందన్నారు. భారత రక్షణ వ్యవస్థను పటిష్టం చేయాలని ప్రధాని మోదీ పదేళ్ల క్రితం చెప్పారని గుర్తుచేశారు. రక్షణ పరికరాల కోసం తీవ్రంగా శ్రమించామన్నారు. నేడు భారత్ ఉత్పత్తి చేస్తున్న రక్షణ పరికరాలు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందాయన్నారు. భారత రక్షణ రంగంలో క్వాలిటీ, క్వాంటిటీని పెంచుతూ వచ్చామన్నారు.

# దేశ సరిహద్దుల్లో హైఅలర్ట్.. సిద్ధంగా క్షిపణులు



ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్, పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం క్షిపణులతో విరుచుకుపడిన విషయం తెలిసిందే. దీంతో ఆ ఉగ్రవాదదేశం ఏవిధంగా స్పందిస్తుందనే విషయమై ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. పాక్ వైపు నుంచి ఎలాంటి దాడులనైనా ఎదుర్కొనేందుకు భారత త్రివిధ దళాలు సర్వం సిద్ధం చేసుకున్నాయి. ఈ క్రమంలో పాకిస్తాన్‌తో సరిహద్దు కలిగి ఉన్న రాజస్థాన్, పంజాబ్ రాష్ట్రాలలో హై అలర్ట్ ప్రకంటించారు. రిహద్దులను మూసివేసి గస్తీని ముమ్మరం చేశారు. బహిరంగ ప్రదేశాల్లో ప్రజలు గుమికూడవద్దని ఆదేశాలు జారీచేశారు. పాకిస్థాన్‌తో రాజస్థాన్ 1037 కిలోమీటర్ల పొడవైన సరిహద్దును కలిగి ఉంది. దీనిని పూర్తిగా మూసివేశారు. ఎవరైనా అనుమానస్పదంగా కనిపిస్తే స్పాట్‌లోనే కాల్చివేసేలా భద్రతా బలగాలకు ఆదేశాలు జారీచేశారు. మరోవైపు ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ హైఅలర్ట్ ప్రకటించింది. ఫైటర్ జెట్స్ ప్రొటోకాల్ నేపథ్యంలో జోధ్‌పూర్, కిషన్‌గఢ్, బికనీర్‌లో విమానాల రాకపోకలపై ఈ నెల 9 వరకు నిషేధం విధించారు. సరిహద్దుల్లో యాంటీ డ్రోన్ వ్యవస్థతోపాటు మిసైల్ డిఫెన్స్ వ్యవస్థను యాక్టివేట్ చేశారు. గంగానగర్ నుంచి రాణా ఆఫ్ కట్ వరకు సుఖోయ్-30 ఎంకెఐ యుద్ధ విమానాలు ఎయిర్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాయి. ఉద్రిక్తతల నేపథ్యంలో బికనీర్, గంగానగర్, జైసల్మేర్, బర్మేర్‌లో జిల్లాల్లో స్కూళ్లను మూసివేశారు. ప్రస్తుతం జరుగుతున్న పరీక్షలను వాయిదావేశారు. అత్యవసర సేవల్లో ఉండే ఉద్యోగుల సెలవులను రద్దుచేశారు.

# ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుంది.. కేంద్రం ప్రకటన



**ఢిల్లీ:** ఆపరేషన్ సిందూర్‌పై అఖిలపక్ష సమావేశం ప్రారంభమైంది. ఆపరేషన్ సిందూర్‌పై అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వం. రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో అఖిలపక్ష సమావేశం జరుగుతోంది. ఈ సమావేశానికి ప్రతిపక్ష పార్టీ నేతలు హాజరయ్యారు. వివిధ రాజకీయ పార్టీలకు ఆపరేషన్ సిందూర్ వివరాలను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలియజేశారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ హాజరయ్యారు. ఇక, వైఎస్సార్‌సీపీ తరపున పార్లమెంటరీ పార్టీ నేత, ఎంపీ వైవీ సుబ్బారెడ్డి అఖిలపక్ష సమావేశానికి హాజరయ్యారు. అఖిలపక్ష సమావేశంలో భాగంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్‌లో కనీసం 100 మంది ఉగ్రవాదులు చనిపోయి ఉంటారని అన్నారు. అనంతరం, కేంద్రమంత్రి కిరణ్ రిజుజు మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్‌ను అన్ని పార్టీలు సమర్థించాయి. కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలిచాయి. ఆపరేషన్ సిందూర్‌లో సుమారు 100 మంది ఉగ్రవాదులు హతం. ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతోంది. ప్రస్తుతం కొనసాగుతున్న ఆపరేషన్ వివరాలు ఇవ్వలేం. పాకిస్తాన్ తప్పుడు ప్రచారం చేస్తోంది. అలాంటి ప్రచారాన్ని నమ్మవద్దు' అని చెప్పుకొచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి 'ఆపరేషన్ సిందూర్' పేరిట భారత్ గట్టిగా బదులిచ్చిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో ఆపరేషన్ గురించి వివరించేందుకు ప్రభుత్వం తాజాగా అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. దేశమంతా ఐక్యంగా నిలబడాలంటూ ప్రధాని మోదీ ఇచ్చిన సందేశాన్ని వినిపించింది. ఈ భేటీకి ముందు ప్రధాని మోదీ నివాసానికి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ వచ్చారు. ప్రస్తుత భద్రతా పరిస్థితులను ప్రధానికి వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ పై అఖిలపక్ష నేతలకు వివరిస్తున్న కేంద్రం

పహల్గాం ఉగ్రదాడి తర్వాత అఖిలపక్ష భేటీ జరగడం ఇది రెండోసారి. పార్లమెంట్ ప్రాంగణంలో జరిగిన ఈ భేటీకి కేంద్రం తరపున మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, ఎస్.జైశంకర్, జేపీ నడ్డా, నిర్మలా సీతారామన్ పాల్గొన్నారు. విపక్ష నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, సందీప్ బందోపాధ్యాయ్, టీఆర్ బాలు తదితరులు పాల్గొన్నారు. రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా ప్రధాని మోదీ సందేశాన్ని వినిపించారు.

## పాక్ వెబ్ కంటెంట్‌పై కేంద్రం నిషేధం..
## తక్షణం అమల్లోకి రావాలని ఆదేశాలు జారీ




**న్యూఢిల్లీ :** పాకిస్తాన్ వెబ్ కంటెంట్‌పై కేంద్రం ప్రభుత్వం నిషేధం విధించింది. దాయాది దేశం పాకిస్తాన్ కేంద్రంగా పని చేస్తున్న ఓటీటీ వేదికల కంటెంట్‌ను నిలిపివేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. దీంతో భారత్‌లో పాక్ వెబ్ సిరీస్‌లు ఆగిపోనున్నాయి. సినిమాలు, పాటలు పాడ్ కాస్ట్ సహా మీడియా కంటెంట్ సేవలన్నీ రద్దు చేయాలన్నారు. వీటన్నింటిని అన్ని రకాల మీడియా కంటెంట్ ప్లాట్ ఫాం నుంచి తొలగించాలని భారత్‌కు చెందిన ఓటీటీ సంస్థలకు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. జాతీయ భద్రత దృష్ట్యా పాకిస్తాన్ మూలాలున్న ఓటీటీ కంటెంట్, ఓటీటీ వేదికలు, మీడియా స్ట్రీమింగ్ ప్లాట్‌ఫాంలు, మధ్యవర్తిత్వం ద్వారా అయ్యే ఏ ప్రసారమైనా ఇక పూర్తిగా నిలిపివేస్తున్నాం. పాకిస్తాన్ వెబ్ సిరీస్‌లు, సినిమాలు, పాటలు, పాడ్ కాస్ట్‌లు సహా మీడియా కంటెంట్ ఏదీ ఇక భారత్‌లో అందుబాటులో ఉండదు. సబ్‌స్క్రిప్షన్, సహా ఇతర మార్గాల ద్వారా కంటెంట్ పొందుతున్న వారికీ ఇందులో ఏ మినహాయింపు లేదు. ఓటీటీ వేదికలు పాకిస్తాన్ కంటెంట్‌ను భారత్‌లో స్ట్రీమింగ్ చేయడానికి వీల్లేదు అని సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆదేశించింది.

## లాహోర్‌ను వీడండి..
## తమ పౌరులకు అమెరికా హెచ్చరిక




పాక్ ఉన్న తమ పౌరులు వెంటనే వెనక్కి వచ్చేయాలని అమెరికా హెచ్చరికలు జారీ చేసింది. భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. తాజా పరిస్థితుల నేపథ్యంలో అగ్రరాజ్యం అమెరికా అప్రమత్తమైంది. ఈ మేరకు పాక్‌లోని తమ పౌరులు, దౌత్యవేత్తలను అప్రమత్తం చేసింది. వెంటనే లాహోర్‌ను వీడి సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలని ఈ మేరకు లాహోర్‌లోని యూఎస్ ఎంబసీ సూచనలు జారీ చేసింది. లాహోర్‌లో విమానాశ్రయం మూసివేయడంతో దౌత్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అమెరికా సూచించింది. కాగా, మరిన్ని సైనిక దాడులకు సిద్ధంగా ఉన్నామని భారత రక్షణ శాఖమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ స్పష్టం చేశారు. పీవోకేలో ఉగ్ర వాదులను వేటాడుతున్నామని ఆయన తెలిపారు. పాకిస్థాన్ గగనతల రక్షణ వ్యవస్థలే లక్ష్యంగా భారత్ ప్రతీకార దాడులు చేస్తోంది. లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను ధ్వంసమైనట్లు తెలుస్తోందని భారత్ ఇప్పటికే వెల్లడించింది. పాకిస్థాన్ మిస్సైళ్లను భారత దళాలు కూల్చివేశాయి. యాంటి మిస్సైల్ సిస్టమ్ ద్వారా పాకిస్థాన్ మిస్సైళ్లను గాల్లోనే భారత్ పేల్చేసింది. ఎస్-400 మిస్సైళ్లను ఉపయోగించి పాక్‌కు భారత్ బుద్ధి చెప్పింది. గత రెండు రోజులుగా భారత సైనిక స్థావరాలే లక్ష్యంగా డ్రోన్లతో దాడులకు పాకిస్థాన్ యత్నిస్తుండగా, వీటిని భారత రక్షణ వ్యవస్థలు సమర్థంగా అడ్డుకుంటున్నాయి. ఈ క్రమంలోనే లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ ధ్వంసమైనట్లు తెలిసిందని భారత రక్షణశాఖ వెల్లడిచింది.

## భారత్‌తో ఉద్రిక్తతలు..
## మనం పాపులం అంటూ జాతీయ అసెంబ్లీలో పాక్ నేత కన్నీరు



భారత్‌తో ఉద్రిక్తతల నడుమ పాక్ సీనియర్ నేత ఒకరు జాతీయ అసెంబ్లీ వేదికగా కన్నీరుమున్నీరయ్యారు. పాక్‌ను దేవుడే కాపాడాలని రోదించారు. పాక్ జాతీయ అసెంబ్లీ సభ్యుడు, మాజీ ఆర్మీ అధికారి మేజర్ తహీర్ ఇక్బాల్ ఆవేదన తాలూకు వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. "మనమందరం బలహీనులం, పాపులం.. మనల్ని అల్లాహ్‌నే కాపాడాలి" అంటూ ఆయన రోదించారు. ఈ ప్రసంగం పూర్వాపరాల వివరాలు ఇంకా తెలియాల్సి ఉన్నప్పటికీ ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. భారత్‌తో ఉద్రిక్తతల నడుమ పాక్ నేతల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోందని అనేక మంది కామెంట్ చేస్తున్నారు. ఏప్రిల్ 22న పహల్గాంలో పాక్ ప్రేరేపిత ఉగ్రమూకల దాడితో భారత్‌లో ఆగ్రహం కట్టలు తెంచుకున్న విషయం తెలిసిందే. ఈ దాడిలో అమాయకులు బలైనందుకు ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ లాంచ్ చేసింది. బుధవారం రాత్రి సమయంలో మిసైల్, డ్రోన్ దాడులతో ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. ఆ తరువాత కవ్వింపు చర్యలకు దిగిన పాకిస్థాన్.. భారత్‌లోని పశ్చిమ, ఉత్తర ప్రాంతాల్లో ఆర్టిలరీ, డ్రోన్ దాడులకు ప్రయత్నించింది. అయితే, పాక్ చర్యలకు భారత్ దీటుగా బదులిచ్చింది. ఎస్-400 సుదర్శన్ చక్ర గగనతల రక్షణ వ్యవస్థతో పాక్ యత్నాలను విఫలం చేసింది. అంతేకాకుండా, భారత సాయుధ దళాలు పాక్‌లోని పలు ప్రాంతాల్లో గగనతల రక్షణ వ్యవస్థలను కూడా ధ్వంసం చేశాయి. ప్రస్తుతం సరిహద్దు వెంబడి ఉన్న కుప్వారా, బారాముల్లా, రాజౌరీల్లో పాక్ ఆర్టిలరీ దాడులకు పాల్పడుతోంది.

# పునర్విభజన చట్టంలో అమరావతి పేరు

-మొదటిపేజీ తరువాయి

తెలిపింది. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ తదితర సంక్షేమ కార్యక్రమాలపై చర్చించింది. తీరప్రాంత భద్రత, రక్షణ రంగ పరిశ్రమల వద్ద జాగ్రత్తలు వంటి అంశాలపై సమీక్ష నిర్వహించింది.

ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన త్రివిధ దళాలకు క్యాబినెట్ అభినందనలు తెలిపింది. ఆపరేషన్ సిందూర్ అనే పేరు బాగుందని, దేశ ప్రజల భావోద్వేగాలను ప్రతిబింబించేలా ఈ పేరు ఉందని క్యాబినెట్ అభిప్రాయపడింది. ఇదే తరహాలో రాష్ట్రంలోని పలు సంక్షేమ పథకాలకు మంచి పేర్లు పెట్టేలా దృష్టిపెట్టాలని నిర్ణయించింది. దేశ సరిహద్దుల్లో యుద్ధ వాతావరణానికి సంబంధించి సుదీర్ఘంగా చర్చించారు. విశాఖ, మచిలీపట్నం, నాగాయలంకలలో వంటి ప్రదేశాల్లో భద్రత, కార్యాచరణపై మంత్రులతో సీఎం సుదీర్ఘంగా చర్చించారు. తీర ప్రాంతాల్లో భద్రతకు సంబంధించి జాగ్రత్తగా ఉండాలని మంత్రులకు సీఎం సూచించారు. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో ఆర్థిక సాయం పెంపు, రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి మెగా ఈవెంట్స్ నిర్వహించే ప్రతిపాదనకు అంగీకారం తెలిపింది. మున్సిపల్ శాఖ 281 పనులను హైబ్రిడ్ యాన్యూటీ విధానంలో చేపట్టేందుకు ఆమోదం తెలిపింది. వైకాపా హయాంలో ఆమోదించి కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న 3 చట్టసవరణ బిల్లులను వెనక్కి తీసుకోవాని క్యాబినెట్‌లో నిర్ణయించారు.

క్యాబినెట్ నిర్ణయాలు పాయింట్ల వారీగా..

క్యాబినెట్ భేటీలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి పార్థసారథి మీడియాకు వెల్లడించారు. అందులో ముఖ్యాంశాలివే..



అమృత్ స్కీమ్ నిధుల సద్వినియోగానికి కొత్త విధానం

జలవనరుల శాఖలో జలహారతి కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదం

రూ.349 కోట్లతో కాలువల్లో పూడికతీతకు ఆమోదం

చెరువుల్లో మట్టిని రైతులు ఉచితంగా తీసుకెళ్లేందుకు ఆమోదం

కేంద్ర హెూంశాఖ వద్ద పెండింగ్ బిల్లులు వెనక్కి తీసుకొనేందుకు నిర్ణయం

పారిశ్రామిక వివాదాల సవరణ చట్టం, లేబర్ లాస్ సవరణ చట్టంవెనక్కి తీసుకుంటూ నిర్ణయం

జాలర్లకు రూ.20వేల చొప్పున ఆర్థిక సాయానికి ఆమోదం

కడప జిల్లాలో ఆదానీ గ్రీన్ ఎనర్జీ పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుకు నెడ్ క్యాప్ ద్వారా 19,164 ఎకరాల భూ కేటాయింపు..

రైతులకు రూ.31వేలు చొప్పున చెల్లించేలా ఆదేశం

కర్నూలు జిల్లాలో సిటీ గ్యాస్ టెర్మినల్ కోసం ఐవోసీకి ఐదెకరాలు

విశాఖలో టూరిజం డెవలప్‌మెంట్ అథారిటీకి 18.7 ఎకరాలు కేటాయింపు

పర్యాటక శాఖ మెగా ఈవెంట్లకు రూ.78 కోట్లు కేటాయింపునకు ఆమోదం

మారిటైమ్ బోర్డు భూములను ఏపీఐఐసీకి బదలాయించేందుకు ఆమోదం

నెల్లూరు భగత్‌సింగ్ నగర్‌లతో కట్టడాలు క్రమబద్ధీకరిస్తూ క్యాబినెట్ ఆమోదం

# అన్ని వ్యవస్థలు నాశనం చేసేశారు

-మొదటిపేజీ తరువాయి

హ్యాట్సాఫ్. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలి. కానీ వాటన్నింటినీ దిగజార్చారు చంద్రబాబు. ఈ పరిస్థితి చూడాల్సి వస్తుందని అనుకోలేదు" అని వైఎస్ జగన్ పేర్కొన్నారు.

**స్థానిక సంస్థల్లో చంద్రబాబు అనైతిక చర్యలు:**

రామకుప్పంతో ఒక ఎంపీటీసీ చనిపోతే, ఉప ఎన్నిక జరిగింది. అక్కడ మొత్తం 16 మంది వైఎస్సార్‌సీపీకి చెందినవారే. అయినా అక్కడ చంద్రబాబు తమ పార్టీ అభ్యర్థిని పోటీకి పెట్టి, ఆరుగురిని లాక్కునే ప్రయత్నం చేయడంతో పాటు, మన పార్టీ ఎంపీటీలు ప్రయాణిస్తున్న వాహనాన్ని పోలీసుల ద్వారా అడ్డుకున్నారు. కోరం లేకపోయినా, కేవలం ఆరుగురు మాత్రమే అటువైపు వెళ్లినా, ఏకపక్షంగా డిక్లేర్ చేసుకున్నారు. రొద్దం మండలంలో మొత్తం 15 ఎంపీటీసీలు వైఎస్సార్‌సీపీకి చెందిన వారే. అక్కడ ఒకరు చనిపోతే ఉప ఎన్నిక జరిగింది. ఇక్కడా చంద్రబాబు దిక్కుమాలిన రాజకీయం చేశాడు. చెడిపోయిన రాజకీయాలకు దిక్సూచిలా పని చేస్తూ.. మార్గం చూపాడు. పెనుకొండలో ఎంత ప్రలోభపెట్టినా ఒక్కరూ వెళ్లలేదు. మడకశిర ఎస్సీ నియోజకవర్గం. అక్కడా 15 మంది మన పార్టీ వారే. అక్కడా కౌన్సిలర్లను లాగాలని విశ్వప్రయత్నం చేశాడు. అంత కన్నా దిగజారిన నాయకుడు ఎవరూ ఉండరు. అన్నమయ్య జిల్లా రాజంపేట మున్సిపాలిటీలో 29 వార్డుల్లో 24 మంది కౌన్సిలర్లు. కేవలం ముగ్గురు టీడీపీ. ఇంకొకరు ఇండిపెండెంట్. అయినా అక్కడా చంద్రబాబు దిక్కుమాలిన రాజకీయం చేశారు.

**చంద్రబాబు సిగ్గు పడాలి**

ఏ నాయకుడు అయినా ఆదర్శంగా ఉండాలి. మన ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు విలువలు, విశ్వసనీయతతో పని చేస్తున్నారు. చంద్రబాబు సిగ్గుపడి తల దించుకునేలా మన వాళ్లు రాజకీయాల్లో ఉన్నారు. మనం మాట తప్పలేదు. విలువలు వదల్లేదు. మనం అధికారంలో ఉన్నప్పుడు కోవిడ్ వచ్చింది. రెండేళ్ల తర్వాత స్థానిక ఎన్నికలు జరిగాయి. కోవిడ్ వల్ల రాష్ట్రంలో ఎప్పుడూ చూడని పరిస్థితులు. ఆదాయాలు తగ్గాయి. ఖర్చులు పెరిగాయి. కానీ, ఏనాడూ సాకు చూపలేదు. ఎగ్గొట్టే పని చేయలేదు. మాట తప్పలేదు. చిక్కటి చిరునవ్వుతో ఉన్నాం. మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రతి మాటకు కట్టుబడ్డాం. పథకాలు అమలు చేశాం. బటన్ నొక్కాం. మాట తప్పకుండా పని చేశాం కాబట్టే, కోవిడ్‌లో అలా పని చేశాం కాబట్టే.. అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు గెలిచాం

**అవకాశం ఉన్నా తాడిపత్రి వదులుకున్నాం**

నాడు కేవలం రెండు మున్సిపాలిటీల్లోనే టీడీపీకి మెజారిటీ వచ్చింది. తాడిపత్రి మున్సిపాలిటీలో మన పార్టీ వారు 16 మంది గెలిస్తే, టీడీపీ నుంచి 18 మంది గెలిస్తే.. ఎవరినీ లాక్కోవాలని చూడలేదు. అప్పుడు నేను మన ఎమ్మెల్యేను నేను హౌజ్ అరెస్టు చేశాను. దాంతో తాడిపత్రి మున్సిపాలిటీ ఛైర్మన్ పదవిని టీడీపీ గెల్చింది. మనం ఆనాడు అలా రాజకీయం చేస్తే, అదే మాజీ ఎమ్మెల్యేను ఇప్పుడు తాడిపత్రిలోకి అడుగు పెట్టనీయడం లేదు. ఆస్తులు విధ్వంసం చేస్తున్నారు.

**మీ బాధలు చూస్తున్నాను.. హామీ ఇస్తున్నా..**

ఇవన్నీ చూశాక, నేను ఒకటే చెబుతున్నాను. కేవలం వైఎస్సార్‌సీపీని ప్రేమించినందుకు, పార్టీని అభిమానించినందుకు కార్యకర్తలు పడుతున్న బాధను చూశాను. అందుకే జగన్ 2.0 లో కార్యకర్తలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తాను. వారికి పూర్తి న్యాయం చేస్తాను. మిమ్మల్ని, కార్యకర్తల్ని ఇబ్బంది పెడుతున్న పోలీసు అధికారుల పేర్లు రాసుకోండి. అధికారంలోకి వచ్చాక వారిని చట్టం ముందు నిలబెడదాం. ఈరోజు నువ్వు (చంద్రబాబు, పోలీసులు) చేస్తున్న దుర్మార్గం. వారు ఈరోజు ఏదైతే విత్తనం వేస్తున్నారో రేపు అదే పెరుగుతుంది. అందుకే ఈరోజు దౌర్జన్యాలు చేస్తున్న అధికారులు, పోలీసులు.. ఆరోజు ఎక్కడున్నా, రిటైర్ అయినా, సప్త సముద్రాల అవతల ఉన్నా వదిలిపెట్టం. అది మామూలుగా ఉండదు.

**చంద్రబాబు ఇవన్నీ ఎందుకు చేస్తున్నాడంటే..**

ఈ రోజు తప్పుడు కేసులు, తప్పుడు సాక్ష్యాలు. సంబంధం లేకున్నా కేసుల్లో ఇరికిస్తున్నారు. ఇలాంటి రాజకీయాలు గతంలో ఏనాడూ చూడలేదు. చంద్రబాబు ఇవన్నీ ఎందుకు చేస్తున్నాడంటే, ఆయన ప్రజల్లో చులకన అయ్యారు. హామీలు అమలు చేయడం లేదు. దీంతో ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోంది. కాబట్టి, ఎవరూ ప్రశ్నించకూడదని, రాష్ట్రంలో భయానక పరిస్థితి సృష్టిస్తున్నాడు. ఎక్కడ ఏ సమస్య వచ్చినా, ప్రజల్లో వ్యతిరేకత కనిపించినా, వెంటనే డైవర్షన్. ఒకరోజు తిరుపతి లడ్డూ అంటాడు. ఇంకోరోజు సినీ నటి కేసు.

ఈ రోజు ప్రజలు అడిగే ప్రశ్నలకు చంద్రబాబు సమాధానం చెప్పలేడు. టీడీపీ వారు ఎక్కడికి వెళ్లినా.. ఏం జరుగుతుంది?. నా రూ.15 వేలు ఏమయ్యాయని పిల్లలు, మా రూ.26 వేలు ఏమయ్యాయని రైతులు, అవ్వలు వారి రూ.48 వేలు, యువత తమ రూ.36 వేలు ఏమయ్యాయని అడుగుతారు. ఎన్నికల ముందు మాట ఇచ్చి, మోసం చేయడంతో సమాధానం చెప్పలేని దుస్థితి.

**అన్ని వ్యవస్థలు నాశనం చేసేశారు..**

ఈరోజు అన్ని వ్యవస్థలు నాశనం చేశారు. నాడు%-%నేడు లేదు. ఇంగ్లిష్ మీడియ లేదు. పిల్లలకు ట్యాబ్‌లు లేవు. గోరుముద్ద సక్రమంగా లేదు. గవర్నమెంటు బడులు రివర్స్‌లోకి వెళ్లాయి. పిల్లలు ఎదగాలంటే, ఆ కుటుంబం బాగు పడాలంటే, ఆ పిల్లవాడు బాగా చదవాలి. అందుకే ఫీజు చెల్లించాలి. మన ప్రభుత్వంలో ప్రతి మూడు నెలలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ విద్యాదీవెన ఇచ్చాం. అందుకే ప్రతి మూడు నెలలకు రూ.700 కోట్లు, అలా ఏటా రూ.2800 కోట్లు, వసతి దీవెన కింద మరో రూ.1100 కోట్లు ఇవ్వాలి. ఇచ్చాం. కానీ, ఈ పెద్దమనిషి చంద్రబాబు గత ఏడాది రూ.3900 కోట్లకు బదులు రూ.700 కోట్లు మాత్రమే ఇచ్చాడు. ఈ ఏడాది ఏమీ ఇవ్వలేదు.

**దీంతో పిల్లలు చదువుకు దూరం అవుతున్నారు.**

ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేశారు. మనం పక్కాగా అమలు చేశాం. ఇంకా ఆరోగ్య ఆసరా అమలు చేశాం. ఆరోగ్యశ్రీకి నెలకు రూ.300 కోట్లు కావాలి. రూపాయి ఇవ్వలేదు. ఆరోగ్య ఆసరా ఇవ్వడం లేదు. దీంతో పేదలు వైద్యం కోసం అప్పులు చేయాల్సి వస్తోంది. రైతులకు ఏ పంటకూ గిట్టుబాటు ధర రావడం లేదు. రైతు ఈరోజు దళారుల పాలయ్యాడు. టమోటా కిలో రూ.2 కూడా రావడం లేదు. ఆర్బీకేలు నీరు గారిపోయాయి. ఉచిత పంటల బీమా లేదు. మన ప్రభుత్వ హయాంలో ఎక్కడ ప్రకృతి వైపరీత్యం జరిగినా, ప్రభుత్వ యంత్రాంగం కనిపించేది. సీజన్ ముగిసేలోగా వారిని ఆదుకునే వాళ్లం. ఇంకా మనం పెట్టుబడి సాయంగా రూ.13,500 ఇస్తే, రూ.26 వేలు ఇస్తానన్న చంద్రబాబు, వారినీ మోసం చేశాడు.

**అవినీతి రాజ్యమేలుతోంది..**

విచ్చలవిడిగా ఎక్కడ చూసినా అవినీతి యథేచ్ఛగా రాజ్యమేలుతోంది. రైతులకు ఉచితంగా విద్యుత్ ఇవ్వడం కోసం యూనిట్ విద్యుత్ కొనుగోలు కోసం సెకీతో రూ.2.49కి ఒప్పందం చేసుకుంటే, ఈ రోజు రూ.4.60కి ఒప్పందం చేసుకున్నారు. రూపాయికి ఇడ్లీ వస్తుందో లేదో తెలియదు కానీ, ఊరూ పేరూ లేని ఉర్సా కంపెనీకి రూపాయికి రూ.3 వేల కోట్ల విలువైన భూమి. లులూ కంపెనీకి కూడా రూ.1500 కోట్ల విలువైన భూమి ఇచ్చారు. ఇక మద్యం. ఎక్కడ చూసినా అందుబాటు. ఊరూరా బెల్టుషాప్‌లు. ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. డోర్ డెలివరీ చేస్తున్నారు. ఉచిత ఇసుక పేరుకే. కానీ, ఎక్కువ ధరకు ఇస్తున్నారు. మనం వర్షాకాల సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని 80 లక్షల టన్నులు స్టాక్ పెడితే, ఈ ప్రభుత్వం వచ్చీ రాగానే ఎక్కడికక్కడ అమ్మేసుకున్నారు. ఇప్పుడు రాష్ట్రంలో ఏ కంపెనీ నడపాలన్నా, ఎక్కడ ఏ మైనింగ్ చేయాలన్నా ఎమ్మెల్యేకు కప్పం కట్టాల్సిందే.

**బాండ్ల పేరుతో కొత్త అవినీతి:**

ఇంత పచ్చిగా అవినీతి చేస్తూ, దాన్ని గత మన ప్రభుత్వం మీదకు నెడుతూ, అదే పనిగా తప్పుడు ఆరోపణలు. విమర్శలు చేస్తున్నారు. ఇంకా వాటికి ఎల్లో మీడియా వంత పాడుతోంది. ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5 అదే పనిగా దుష్ప్రచారం చేస్తున్నాయి. కొత్తగా బాండ్ల పేరుతో అవినీతి. ఏపీ ఎండీసీలో కొత్తగా బాండ్లు జారీ చేస్తూ, అవినీతికి పాల్పడుతున్నారు. అలా కోరుకున్న వారికి గనులన్నీ ఇచ్చుకునే తంతు చేస్తున్నారు. ఇలాంటి అవినీతి వ్యవహారం ఇప్పటి వరకు చూడలేదు.

**మళ్లీ వచ్చేది మనమే:**

చూస్తుండగానే ఏడాది గడిచింది. కళ్లు మూసుకుని తెరిస్తే మూడేళ్లు గడుస్తాయి. మనం గట్టిగా నిలబడి మూడేళ్లు ఇలాగే పోరాడితే, ఆ తర్వాత వచ్చేది కచ్చితంగా మన ప్రభుత్వమే. ఇప్పుడు మిమ్మల్ని వేధిస్తున్న వారెవ్వరినీ వదిలిపెట్టబోము. మనం అధికారంలోకి వచ్చాక, వారిని చట్టం ముందు నిలబెడతాం.

# ఎవరికి ఎర్త్... ఎవరికి బెర్త్?

-మొదటిపేజీ తరువాయి

ద్వారా నాలుగో మంత్రి పదవి ఇవ్వనుంది. అదే సమయంలో బిజెపికి సైతం మరో పదవి ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.ఏపీ సీఎం గా చంద్రబాబు ఉన్నారు. డిప్యూటీ సీఎం హోదాను పవన్ కళ్యాణ్ కు కల్పించారు. మరోవైపు క్యాబినెట్లో 24 మంది మంత్రులు ఉన్నారు. ఒక మంత్రి పదవి ఖాళీగా ఉంది. ఇప్పుడు తాజాగా నాగబాబుకు పదవి ఇవ్వడం ద్వారా ఆ స్థానం భర్తీ కానుంది. అయితే ఇదే సమయంలో బిజెపి నుంచి సైతం ఒక మంత్రి పదవి డిమాండ్ వచ్చింది. అందుకే బిజెపికి స్థానం కల్పించేందుకు, నాగబాబుకు మంత్రి పదవి ఇచ్చేందుకు విస్తరణ ప్రకటన చేయనున్నారు సీఎం చంద్రబాబు. నాగబాబుకు మంత్రివర్గంలో స్థానం కల్పిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు ఆయనకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. ఆయనకు మంత్రివర్గంలో స్థానం ఇవ్వడమే తరువాయిగా ఉంది. మరోవైపు బిజెపి సైతం మంత్రి పదవి కోరుకుంటుంది.దీంతో మంత్రివర్గ కూర్పు జఠిలంగా మారింది.2024 జూన్ లో టిడిపి కూటమిఅధికారంలోకి వచ్చింది. 164 అసెంబ్లీ స్థానాలతో కూటమి అధికారంలోకి రాగలిగింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 11 స్థానాలకే పరిమితం అయింది.

మూడు పార్టీల కూటమి అధికారంలోకి వచ్చిన తరుణంలో.. మంత్రివర్గంలో సైతం మూడు పార్టీలకు అవకాశం కల్పించాల్సిన అవసరం ఏర్పడింది. జనసేన నుంచి ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ కు అవకాశం కలిగింది. బిజెపి నుంచి సత్య కుమార్ యాదవ్ కు ఛాన్స్ దక్కింది. తెలుగుదేశం పార్టీ 20 మంది మంత్రి పదవులు దక్కించుకున్నారు. క్యాబినెట్ లో ఒక మంత్రి పదవిని ఖాళీగా ఉంచారు. అదే పదవిని నాగబాబు ద్వారా భర్తీ చేయనున్నారు. మరోవైపు టిడిపికి చెందిన ముగ్గురు మంత్రులు పదవులు వదులుకుంటారని ప్రచారం నడుస్తోంది. ప్రధానంగా కోస్తా, ఉభయగోదావరి, ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ముగ్గురు మంత్రి పదవుల నుంచి వైదొలుగుతారని ప్రచారం జరుగుతోంది.అయితే ఈసారి మంత్రివర్గంలో చాలామంది సీనియర్లకు అవకాశం చిక్కలేదు. కొత్తగా ఎమ్మెల్యేలుగా ఎన్నికైన పదిమంది వరకు క్యాబినెట్లో చోటు ఇచ్చారు. అయితే టిడిపికి చెందిన ఓ ముగ్గురు మంత్రులపై వేటుపడనున్నట్లు తెలుస్తోంది. సంబంధిత మంత్రులకు ముందుగానే చెప్పుకొచ్చారని.. ఏడాదిలో పనితీరు బాగానే ఉంటే కొనసాగిస్తామని హామీ ఇచ్చారని.. ప్రస్తుతం వారి పరిస్థితి బాగా లేకపోవడంతో మార్చే అవకాశం వచ్చిందని తెలుస్తోంది. అయితే కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న నేపథ్యంలో ఇటువంటి సాహస నిర్ణయం.. తీసుకుంటారో? లేదో? చూడాలి.

## లిక్కర్ స్కాంలో కొత్త మలుపు.. రంగంలోకి ఈడీ




**అమరావతి,** మే 8: ఏపీలో సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఎంట్రీ ఇచ్చింది. ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ కింద కేసు నమోదుకు రంగం సిద్ధం చేసింది ఈడీ. పీఎమ్ఎల్ఏ సెక్షన్ కింద కేసు నమోదుకు తమకు డాక్యుమెంట్లు కావాలని సిట్ అధిపతి, విజయవాడ సీపీకి ఈడీ లేఖ రాసింది. అలాగే కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్, ఇప్పటి వరకు సీజ్ చేసిన బ్యాంక్ అకౌంట్లు వివరాలు పంపాలని ఈడీ కోరింది. రాష్ట్రంలో పెను దుమారం రేపుతోన్న లిక్కర్ స్కాంకు సంబంధించి సిట్ ఇప్పటికే ఎంతో సమాచారాన్ని సేకరించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డితో పాటు ఆయన పీఏ పైలా దిలీప్‌ను అరెస్ట్ చేసింది. వారిని కస్టడీలోకి తీసుకుని లిక్కర్ స్కాంకు సంబంధించి కీలక సమాచారాన్ని రాబట్టినట్లు తెలుస్తోంది. అలాగే ఈ కేసులో మరికొన్ని అరెస్ట్‌లు కూడా జరిగాయి. ఈ కేసుకు సంబంధించి పలువురికి నోటీసులు ఇచ్చిన సిట్ అధికారులు వారిని విచారించారు కూడా. లిక్కర్ స్కాం కేసులో నిందితులుగా ఉన్న ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, గోవిందప్ప బాలాజీ తమకు మధ్యంతర రక్షణ కల్పించాలని ఏపీ హైకోర్టు, సుప్రీం కోర్టులను కోరినప్పటికీ వారికి నిరాశే ఎదురైంది. ఈ కేసు మొదలైనప్పుడే ఈ ముగ్గురు కూడా సుప్రీంను ఆశ్రయించారు. అయితే ఏపీ హైకోర్టులో ఈ కేసు పెండింగ్‌లో ఉన్నందున అక్కడ తేల్చుకుని రావాలని సుప్రీం సూచించింది. అయితే ఈ ముగ్గురు నిందితులకు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. దీంతో వెంటనే వారు ఈరోజు సుప్రీంలో పిటిషన్ వేశారు. మధ్యంతర రక్షణ కల్పించాలని కోరారు. అందుకు సుప్రీంకోర్టు కూడా నిరాకరించింది. గతంలో వేసిన పిటిషన్‌ను సవరణ చేయాలని లేదా కొత్త పిటిషన్‌ను వేయాలని సుప్రీం కోర్టు తెలియజేస్తూ విచారణను వాయిదా వేసింది. వీరికి ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం నిరాకరించడంతో ఈ ముగ్గురి కోసం సిట్ బృందం వేట మొదలుపెట్టింది. విజయవాడ, హైదరాబాద్‌లలో వీరి కోసం తీవ్రంగా గాలిస్తున్నాయి. కానీ ఈ ముగ్గురు తమ సెల్‌ఫోన్లను స్విచ్‌ఆఫ్ పెట్టుకున్నట్లు సిట్ గుర్తించింది.

## తిరుపతిలో ఎల్‌జీ యూనిట్



-మొదటిపేజీ తరువాయి

మా జైత్రయాత్ర కొనసాగుతుంది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి ప్రధాన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో ఒకటిగా ఎల్ జి శ్రీసిటీ యూనిట్ ఆవిష్కతమైంది. పారిశ్రామిక రంగంలో వేగం, బలమైన మౌలిక సదుపాయాలు... ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుపై చంద్రబాబునాయుడు గారి నిబద్ధతకు ఇది అద్దం పడుతోంది. మేము సులభతరమైన వ్యాపారానికి హామీ ఇవ్వడంమేగాక స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను అనుసరిస్తున్నాం. శ్రీసిటీలో ఔఎ ఎలక్ట్రానిక్స్ అత్యాధునిక తయారీ కర్మాగారానికి శంకుస్థాపన కార్యక్రమం సందర్భంగా మీ ముందుకు రావడం గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. ఔఎ ఎలక్ట్రానిక్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ హాంగ్ జు జియోన్, ఔఎ, దాని విక్రేత కంపెనీల నాయకత్వ బందాలు, భాగస్వాములందరికీ నేను హదయపూర్వక స్వాగతం పలుకుతున్నాను. ఎల్‌జీ ఫ్యాక్టరీ అధునాతన గృహెూపకరణాలైన రిఫ్రిజిరేటర్లు, ఎయిర్ కండిషనర్లు, వాషింగ్ మెషీన్లు స్మార్ట్, ఇంధన %-%సమర్థవంతమైన సాంకేతికతతో ఉత్పత్తులను అందిస్తుంది. ఒక స్మార్ట్ ఫ్యాక్టరీ, ఒక స్మార్ట్ రాష్ట్రం, ఒక స్మార్ట్ దేశం యొక్క సరికొత్త ప్రయాణం ఈరోజు ప్రారంభమవుతుంది. ఇది కేవలం తయారీ గురించి కాదుఇది జీవన భవిష్యత్తును రూపొందించడం గురించి. ఇది ఉద్యోగాలను సష్టించడం, మన యువతకు సాధికారత కల్పించడం, జీవితాలను మార్చడం గురించి. మేము కేవలం కర్మాగారాలను నిర్మించడం లేదుబీ మేము రాష్ట్ర భవిష్యత్తును నిర్మిస్తున్నాం. ఎల్ జి ప్రధాన యూనిట్ దాదాపు 1,500 ప్రత్యక్ష ఉద్యోగాలను సష్టిస్తుంది. ఔఎ ముఖ్య విక్రేతలు అదనంగా ?839 కోట్లు పెట్టుబడి పెట్టడం ద్వారా మరో 690 కి పైగా ఉపాధి అవకాశాలను కల్పిస్తారు. ఇది స్థానిక ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన భారీ ప్రభావాన్ని చూపుతుంది. ఇది కంపెనీకి ఒక కొత్త ఆవిష్కరణ కంటే ఆంధ్రప్రదేశ్ యువతకు కలల సాకార క్షణం. ఎల్‌జీ సప్లయ్ చైన్ ను మరింత బలోపేతం చేయడమేగాక దిగుమతిపై ఆధారపడటాన్ని తగ్గించే హైటెక్ యూనిట్. ఎల్ జి నాలుగు కీలక విక్రేత భాగస్వాములైన ఎకోరియా, కురోడా ఎలక్ట్రిక్, హేంగ్ సంగ్ ఇండియా, క్యుంగ్‌సంగ్ ప్రెసిషన్ అండ్ టేసంగ్ ఎలక్ట్రానిక్స్ భాగస్వామ్య శక్తి పురోగతికి పాస్‌పోర్ట్ లాంటివి. ఇది వారి ఉమ్మడి సహకార వద్ధి శక్తిని చాటడమేగాక ప్రపంచ ఎలక్ట్రానిక్స్ తయారీ పర్యావరణ వ్యవస్థగా ఆంధ్రప్రదేశ్ తనను తాను ఎలా నిలబెట్టుకుంటుందో కూడా ప్రపంచానికి చూపిస్తుంది.

**ఎయిర్ పోర్టుకు డైరెక్ట్ కనెక్టివిటీ ఇస్తాం**

ఎల్జి యూనిట్ నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం, ఇక్కడ అనుబంధ యూనిట్లతోపాటు ఎల్జి సిటీ నిర్మించండి. రాబోయే నాలుగేళ్లలో శ్రీ సిటీకి తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం తో డైరెక్ట్ కనెక్టివిటీ కల్పిస్తాం.ఆంధ్రప్రదేశ్ వాణిజ్యానికి తమ ద్వారాలను తెరిచే ఉంటుంది, సరికొత్త ఆవిష్కరణల కోసం, మార్పుకోసం ఆతతగా ఎదురుచూస్తోంది. పరస్పర విశ్వాసం, ఉమ్మడి శ్రేయస్సు, ప్రపంచాన్ని అనుసంధానించే సమిష్టి లక్ష్యంతో కూడిన ఈ భాగస్వామ్యాన్ని మనం కొనసాగిద్దాం. ఒక ప్రతిష్టాత్మకమైన యూనిట్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ను ఎంచుకున్న ఎల్ జి ఎలక్ట్రానిక్స్ కు ధన్యవాదాలు. ఎల్ జి ఫ్యాక్టరీ ప్రతి యువ ఇంజనీర్, ప్రతి ఆశావహ సాంకేతిక నిపుణుడు, ప్రతి వ్యవస్థాపకుడికి కలల కర్మాగారంగా మారబోతోంది. మనం కలసికట్టుగా యంత్రాలు ఏర్పాటు చేసుకోవడం, ఉత్పత్తులను సాధించడమేగాక అవకాశాలను నిర్మించుకుందామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. భారత్ లో కొరియా రాయబారి లీ సియాంగ్ హూ మాట్లాడుతూ... గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి సహకారంతో ఆంధ్రప్రదేశ్లో తమ దేశానికి చెందిన కియా కంపెనీ ఏర్పాటైంది, ఇప్పుడు ఎల్జి వస్తోంది. రాష్ట్రంలో పారిశ్రమల ఏర్పాటుకు అన్నివిధాల సహాయ, సహకారాలు అందిస్తున్న చంద్రబాబు నాయుడు గారికి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఔఎ ఎలక్ట్రానిక్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ హాంగ్ జు జియోన్, భారత్ లో కొరియన్ రిపబ్లిక్ రాయబారి లీ సియాంగ్ హెూ, ఔఎ ఎలక్ట్రానిక్స్ హెూం సొల్యూషన్స్ సిఈఓ జేచియోల్ లియు, ఎకో సొల్యూషన్స్ సిఈఓ జే సంగ్ లీ, సీడాప్ ఛైర్మన్ దీపక్ రెడ్డి, జిల్లాపరిషత్ ఛైర్మన్ జి. శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు బొజ్జల సుధీర్ రెడ్డి, గాలి భాను ప్రకాష్, పులివర్తి నాని, కోనేటి ఆదిమూలం, ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్ సెక్రటరీ కాటంనేని భాస్కర్, కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏపీఐఐసి వైస్ ఛైర్మన్ అభిషిక్త్ కిషోర్, కాన్సులేట్ జనరల్ (ఏపీ, తెలంగాణా) చుక్కపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# ఉదార జాతీయవాది

స్వాతంత్ర్య సమరంలో తెరముందు కనిపించి, పోరాట యోధులుగా, త్యాగధనులుగా, ప్రజానాయకులుగా చరిత్రపుటలకు ఎక్కినవారు కొందరైతే, సమర నేపథ్యంలో తెర వెనుక నిశ్శబ్దంగా కార్యకలాపాలు సాగించిన వారెందరో. లక్ష్యం ఒకటే స్వాతంత్ర్య సాధన. మార్గాలు, కార్యాచరణ మార్గాలు వేరు. స్వాతంత్ర్య సమరంలో నిరంతరం కదలాడుతూ, గాంధీజీ, నేతాజీ, తిలక్, లాలాలజపతి రాయ్, టంగుటూరి ప్రకాశం లాంటి యోధులు ముందు వరుసలో ఉంటే, నిశ్శబ్దంగా, నిర్మాణాత్మకంగా, ఆచరణాత్మకంగా ఉద్యమాలకు ఊపిరిపోసి, లక్ష్య సాధనలో తమ జీవితాల్ని జాతికి ధారపోసి, తెర వెనుక నిలిచిన వారెందరో... అలాంటి తెర వెనుక కార్యసాధకులలో అగ్రగణ్యులు గోపాలకృష్ణ గోఖలే.ఆయన ఆంగ్లంలో నిష్ణాతుడవడమే మాకుండా పాశ్చాత్య రాజకీయాలను అవగాహన చేసుకున్నారు. పాశ్చాత్య తత్వ శాస్త్రాన్నీ ఆకళింపు చేసుకున్నారు.భారతీయ, పాశ్చాత్య సంస్కృతుల మధ్య సమన్వయకర్తగా నిలిచిన గోపాలకృష్ణ గోఖలేను అటు శ్వేత జాతి పాలకులు, ఇటు దేశీయ అధిక సంఖ్యాక నేతలు విశ్వసించారు. అలాంటి భిన్న వ్యక్తిత్వ కారణంగానే గాంధీ, ముహమ్మద్ అలీజిన్నా లాంటి వారిని ఆకట్టుకొని, వారిని తమ రాజకీయ 'గురువు'గా భావించేలా చేసింది.గోపాలకృష్ణ గోఖలే (మే 9, 1866 – ఫిబ్రవరి 19, 1915) మహారాష్ట్ర లోని రత్నగిరి జిల్లాలోని కోట్లుక్‌లో 1886 మే 9న ఒక సాంప్రదాయిక బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. విశ్వవిద్యాలయ స్థాయి విద్యను అభ్యసించిన తొలితరం భారతీయులలో ఆయన ఒకరు. జస్టిస్ రణడే శిష్యరికంలో భారతీయ అర్ధశాస్త్రాన్ని అభ్యసించి, పూనాలోని ఫెర్గూసన్ కళాశాలలో చరిత్ర, రాజకీయార్థ శాస్త్ర ఆచార్యునిగా చేరారు.తరువాత ఆ కళాశాల ప్రిన్సిపాల్ అయ్యారు. ఆ సమయంలోనే ఆయన పదవికి రాజీనామా చేసి భారత జాతీయ కాంగ్రెస్‌లో చేరారు. 1900 సంవత్సరంలో బొంబాయి లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికైన గోఖలేకి అక్కడ ఫిరోజ్‌షా మెహతా సహచర్యం లభించింది. 1902 లో వైస్రాయ్ కౌన్సిల్ సభ్యులయ్యారు. ఆ సమయంలో అస్తవ్యస్తతమై ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ గురించి గోఖలే ఉపన్యసించిన తీరు పలువురిని ఆకట్టుకుంది. ఆయనలోని ఆర్థిక వేత్తను ప్రంపంచానికి పరిచయం చేసింది. 1905 లో బెనారస్‌లో జరిగిన కాంగ్రెస్ సమావేశాల్లో అధ్యక్షుడిగా ఎన్నికైనపుడు గోఖలే చేసిన ప్రసంగం నేటికీ అత్యుత్తమ ప్రసంగాలలో ఒకటిగా కీర్తించ బడుతోంది.1902 నుంచి 1915లో మరణించే వరకు భారత శాసన మండలి సభ్యుడిగా ఉన్నారు. గొప్ప విద్యావేత్తగాను, పార్లమెంటేరియన్ గాను ఘనమైన చరిత్ర ఉంది.1905లో సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీని ఏర్పాటుచేశాడు. బ్రిటీష్ వారి విధానాలను తీవ్రంగా వ్యతిరేకించకున్ననూ భారతీయులలో జాతీయతా భావాన్ని పెంపొందించ డానికి విశేష కృషిచేశారు.విదేశాలలో వున్న భారతీయుల హక్కుల సాధన పట్ల శ్రద్ధ క్రమంలో, దక్షిణాఫ్రికాలో భారతీయుల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించిన గాంధీ పరిచయం అయ్యారు. అలా వారి పరిచయం గురుశిష్యుల బంధంగా అభివృద్ధి చెందింది.భారతదేశంలో రాజ్యాంగ సంస్కరణల ప్రక్రియకు ఊతం అందించిన మాంటెగ్ చెమ్స్‌ఫర్డ్ చట్ట రూపకల్పనలో, బెంగాల్ విభజన జరిగిన సందర్భంలో, భారత జాతీయ కాంగ్రెస్ చరిత్రలో, బ్రిటిష్ ఇండియా చరిత్రలో గోఖలే పాత్ర ఎన్నదగినది. (1905) కాశీలో జరిగిన కాంగ్రెస్ వార్షిక సభలలో విదేశీ వస్తు బహిష్కరణ వంటి కీలక నిర్ణయం తీసుకున్న సభలకు అధ్యక్షునిగా గోఖలే ఉండడం గమనార్హం. బ్రిటిష్ పాలనకు విధేయత చూపిస్తూ దేశ వ్యవహారాలను నడిపించడంలో ఆయన మితవాదిగా ముద్ర వేసుకున్న నేపథ్యం. సైద్ధాంతిక భేదాలు ఉన్నా, గోఖలే తన ప్రత్యర్థులతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగించారు. బొంబాయిలో, గోఖలే... బ్రిటిష్ ప్రభుత్వ కఠినమైన భూ ఆదాయ విధానాలను వ్యతిరేకించారు. ఉచిత మరియు నిర్బంధ ప్రాథమిక విద్యను సమర్థించారు. అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాడటానికి వెనకాడలేదు. గోఖలే సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ ని స్థాపించారు. గోఖలే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పొలిటిక్స్ అండ్ ఎకనామిక్స్ (గోఖలే ఇన్‌స్టిట్యూట్ అనే పేరుతో ప్రసిద్ధి). భారత్ లో ప్రాచీన ఆర్థికశాస్త్ర విద్యాలయం. ఇది మహారాష్ట్ర పుణె లోని జింఖానా ప్రాంతంలో సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ వారి ఆర్థిక సహాయముతో స్థాపించబడిన విద్యాలయం. నేటికినీ సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ వారే ఈ విద్యాలయానికి ట్రస్టీలు. గోఖలే పిలుపు మేరకే గాంధీజీ 1915లో దక్షిణాఫ్రికాను వీడి శాశ్వతంగా భారత దేశానికి వచ్చారు. పలువురిని ప్రభావితం చేసిన గోపాల కృష్ణ గోఖలే గాంధీజీ వచ్చిన దాదాపు నెల రోజులకే ఫిబ్రవరి 19, 1915న గోఖలే తుదిశ్వాస విడిచారు.

# వియత్నాం విజయానికి స్ఫూర్తి



ప్రపంచంలో అగ్రరాజ్యమైన అమెరికాతో 20 ఏళ్లు పోరాటం చేసి, ఎదురే లేదనుకుని విర్రవీగిన అమెరికా మెడలు వంచి విజయం సాధించిన దేశం వియత్నాం. అమెరికాపై సాధించిన విజయం తర్వాత వియత్నాం అధ్యక్షుడిని ఒక విలేకరి ఇలా ప్రశ్నించాడు. "మీరు అమెరికాను ఎలా ఓడించారో ఎవరికీ అంతుబట్టడం లేదు" అని. ఆ విలేకరి అడిగిన ప్రశ్నకు వియత్నాం అధ్యక్షుడు చెప్పిన సమాధానం... "శక్తివతంమైన అమెరికాను ఓడించడానికి నేను గొప్ప దేశభక్తిగల భారతీయ రాజు చరిత్రను చదివాను.... ఆయన జీవితం నుంచి ప్రేరణ పొంది యుద్ధనీతి, ప్రయోగాలతో విజయం సాధించాం" అని అన్నాడు. ఎవరా భారతీయ రాజు? అని విలేకరి అడిగితే వియత్నాం అధ్యక్షుడు లేచి నిలబడి ఆయనే రాజస్థాన్‌లోని "మేవాడ్ వీరుడు మహారాజు రాణా ప్రతాప్ సింగ్" అని గర్వంగా ప్రకటించాడు. మహారాణా ప్రతాప్ సింగ్ పేరు చెప్పేటప్పుడు అతడి కళ్లల్లో వీరత్వం తొణికిస లాడింది. "అలాంటి రాజు మా దేశంలో జన్మించి ఉంటే మేము ఈ ప్రపంచాన్నే జయించే వారమని" అన్నాడు. కాలక్రమంలో వియత్నాం అధ్యక్షుడు చనిపోయిన తర్వాత అతడి సమాధి మీద "ఇది మహారాణా ప్రతాప్ యొక్క శిష్యుడిదని" రాశారు. కొన్నేళ్లకు వియత్నాం విదేశాంగమంత్రి భారత పర్యటనకి రావడం జరిగింది. దేశంలోని గొప్పవారికి శ్రద్ధాంజలి ఘటించడానికి ఆయనకు మొదట గాంధీ సమాధి చూపించారు. ఆ తర్వాత ఎర్రకోట ఇలా చూపించే టప్పుడు... వియత్నాం మంత్రి మహారాణా ప్రతాప్ సమాధి ఎక్కడ? అని ప్రశ్నించాడు. ఆ మంత్రి ప్రశ్నకు ఆశ్చర్య పోయిన భారత అధికారి ఉదయపూర్‌లో ఉందని తెలిపాడు. ఆయన ఉదయ్‌పూర్ వెళ్లి సమాధిని దర్శించి, అక్కడ నుంచి "పిడికెడు మట్టిని" తీసుకొని తన బ్యాగ్‌లో వేసుకున్నాడు. దీన్ని గమనించిన భారత అధికారి మట్టిని బ్యాగ్‌లో ఎందుకు పెట్టుకున్నారని అడిగాడు.... ఇదే మట్టి దేశ భక్తులైన వీర పుత్రులకు జన్మనిచ్చింది... అందుకే దీన్ని తీసుకెళ్లి మాదేశం మట్టిలో కలుపుతాను. ఇలాంటి రాజు ప్రేరణతో అక్కడ కూడా దేశభక్తులు జన్మిస్తారని.... మహారాణా ఈ దేశమే కాదు ప్రపంచం గర్వించదగ్గ రాజని" అన్నాడు. రాజపుత్ర వీరుడు మహారాణా ప్రతాప్ 1540 మే 9 (జ్యేష్ఠ శుక్ల తదియ) రాజస్థాన్‌లోని కుంబల్‌లో జన్మించాడు. 1568లో మేవాడ్ పాలకుడిగా బాధ్యతలు చేపట్టిన మహారాణా 1597 వరకు పరిపాలించాడు. గొప్ప చక్రవర్తిగా చరిత్రకారులు పేర్కొన్న అక్బర్ ఆ సమయంలో ఢిల్లీ సింహాసనాన్ని పాలిస్తున్నాడు. స్వాతంత్రం, ఆత్మ గౌరవం కోసం నిరంతరం మొఘలులతో పోరాటం చేస్తూ రాణా ప్రతాప్ ఏనాడు తల వంచలేదు. మహారాణా ప్రతాప్ ఒకసారి తలదించి, తన కాళ్లమీద పడితే సగం హిందూస్థాన్‌కు రాజును చేస్తానని అక్బర్ ప్రతిపాదిస్తే, దాన్ని తుచ్ఛమైందిగా తిరస్కరించాడు. ఒకసారి భారత్ పర్యటన కోసం అబ్రహాం లింకన్ సిద్ధమవు తుండగా తన తల్లిని తిరిగి వచ్చే టప్పుడు ఏమి తీసుకు రావాలని అడిగాడు. దానికి ఆమె రాజస్థాన్‌లోని "మేవాడ్ నుంచి పిడికెడు మట్టి తీసుకురా", అక్కడి రాజు ఎంత విశ్వస పాత్రుడిగా ఉండే వాడంటే సగం దేశాన్ని ఇస్తామని ప్రలోభపెట్టినా తన మాతృ భూమినే కోరుకున్నాడు, కానీ స్వార్థం చూప లేదని చెప్పిందట. అయితే కొన్ని కారణాల రీత్యా అతని పర్యటన రద్దయ్యింది. ఈ విషయాలు "బుక్ ఆఫ్ ప్రెసిడెంట్ యుఎస్‌ఏ"లో పేర్కొన్నారు. మహారాణా ప్రతాప్ 7 అడుగుల ఎత్తు ఉండేవాడు. 235 కిలోల బరువున్న మహారాణా యుద్ధ సామగ్రి ఉదయపూర్ ప్యాలెస్‌లో భద్రపరచ బడింది. భాలా (ఈటె) మాత్రమే 35 కిలోల బరువు ఉంటుంది. అల్ బరౌని అనే రచయిత మహారాణా ప్రతాప్ దగ్గర ఉన్న "రాంప్రసాద్" అనే ఏనుగు గురించి తన పుస్తకంలో రాశాడు. మేవాడ్ మీద యుద్ధం చేసేటప్పుడు మహారాణా ప్రతాప్ తోపాటు అయన ఏనుగు రాంప్రసాద్‌ను కూడా బంధిగా పట్టుకుంటే సరిపోతుందని అక్బర్ తన సైన్యంతో అన్నాడు. రాంప్రసాద్ మొఘలకు చెందిన 13 ఏనుగులను హత మార్చింది. అలాగే దాన్ని బంధించడానికి 7 పెద్ద ఏనుగుల మీద 14 మంది నైపుణ్యం కలిగిన మావటిలు చక్రవ్యూహం పన్నారని అల్ బరౌని తన రచనలో పేర్కొన్నాడు. బంధించిన రాంప్రసాద్‌ను అక్బర్ ముందు నిలబెడితే దానికి "పీర్ ప్రసాద్" అని నామకరణం చేశాడు. అయితే ఆ ఏనుగు 18 రోజుల వరకు మంచి నీళ్లు కూడా ముట్టు కోకుండా ప్రాణాలు కోల్పోయింది. తర్వాత ఈ దృశ్యాన్ని చూసిన అక్బర్ ఈ ఏనుగునే వంచలేక పోయాను... మహారాణాను ఎలా వంచగలుగుతా అని అన్నాడట. మహా రాణా ప్రతాప్ సింహ్ చనిపోయాక అక్బర్ కూడా కన్నీళ్లు పెట్టుకున్నట్లు చరిత్ర కారులు పేర్కొన్నారు. రాణా గుర్రం అయిన "చేతక్" మహారాణాను మోస్తూ, 26 అడుగుల కందకం మీద నుంచి దూకి అది దాటిన తరువాత చనిపోయింది. అంతకంటే ముందే దానికి ముందు కాలు విరిగి ఉన్నప్పటికి ఆ కందకాన్ని దుమికింది. అది ఎక్కడైతే చనిపోయిందో, అదే ప్రదేశంలో దాని గౌరవార్థం చేతక్ మందిరం కట్టారు. చేతక్ ఎంత బలమైనదంటే తన ఎదుట ఏనుగుమీద ఉన్న సైనికుణ్ణి అందు కోవటానికి అంత ఎత్తులో గాలిలో ఎగిరేది. అంతటి శక్తి కలిగినది కనుకే చేతక్ పేరును ద్విచక్ర వాహనానికి పెట్టడం గమనార్హం. హల్ది ఘాట్ యుద్ధం జరిగి 300 సంవత్సరాల తరువాత కూడా అక్కడి నేలలో కత్తులు లభించాయి. చివరి సారిగా 1985 లో ఒక ఆయుధం దొరికింది. "ఒంటరిగా, మరే రాజపుత్ర రాజ్యాల మద్దతూ లేకుండా మొగలు సామ్రాజ్యాన్ని ధిక్కరించిన రాణా ప్రతాప్ శౌర్యం, రాజపుత్ర శౌర్య ప్రతాపాలను, వారి ఆత్మ గౌరవాన్నీ, వారి విలువలనూ వివరించే గొప్ప గాథ. రాణా ప్రతాప్ అవలంబించిన యుద్ధ తంత్రాన్ని ఆ తరువాత మాలిక్ అంబర్, ఛత్రపతి శివాజీలు కూడా అనుసరించారని", చారిత్రికుడు సతీష్ చంద్ర పేర్కొన్నాడు.

# నిషేధానికి గురైన తొలి తెలుగు చిత్రం 'రైతుబిడ్డ'



తెలుగు సినిమా చరిత్రలో ప్రభుత్వం ఆంక్షలకు, నిషేధానికి గురైన మొట్ట మొదటి చిత్రం 'రైతుబిడ్డ'. ఆ రోజుల్లో జమీందారీ వ్యవస్థకూ, విధానాలకూ వ్యతిరేకంగా ఈ చిత్రం చేయడం ఒక రకంగా పెద్ద సాహసమే. ఈ చిత్రంలో జమీందార్ల దౌర్జన్యాలను కళ్ళకు కట్టినట్టుగా చూపించారు గూడవల్లి రామబ్రహ్మం. ఆనాటి జమీందారీ గ్రామాలలో సన్న కారు రైతులు అనుభవిస్తున్న కడ గండ్లను, జమీందారుల అకృత్యాలను, ఈ సినిమాలో కళ్లకు కట్టినట్టుగా చిత్రీకరించాల ని, ఈ విషయంలో ఎలాంటి అవాంతరాలు ఎదురైనా తట్టుకుని నిలబడాలని రామబ్రహ్మం ధృఢ నిశ్చయం చేసుకున్నారు. ఈ వాస్తవాన్ని జీర్ణించు కోలేని జమీందారులు ఆగ్రహించి, ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి చివరికి ఆయా జమీందార్ల ప్రోద్బలంతో నిషేధింప చేశారు. బొబ్బిలి రాజా, వెంకటగిరి రాజా సినిమా నిర్మాత మీద పరువు నష్టం దావా వేస్తామని బెదిరించారు. తెలుగు చలన చిత్రాల్లోని కథా గమనానికి కొత్త స్ఫూర్తినిచ్చిన ఈ చిత్రంను లక్ష రూపాయలకు పైగా వ్యయంతో మద్రాసులోని ఎం.పి.పి.సి. స్టూడియో ప్రాంతంలో నిర్మించి 27-8-1939న విడుదల చేశారు. 'గూడవల్లి రామబ్రహ్మం... 'దున్నే వాడిదే భూమి', 'జమీందారీ విధానాలు పోవాలి' లాంటి అంశాలను ప్రాతిపదికగా చేసుకుని 'రైతుబిడ్డ' కథ సిద్ధం చేశారు. తాపీ ధర్మారావు నాయుడు, త్రిపురనేని గోపీచంద్ తో కలిసి 'రైతుబిడ్డ'కు మాటలు రాశారు. కొన్ని పాటలను తాపీ ధర్మారావు, సముద్రాల రాఘవాచార్య రాశారు. మల్లాది విశ్వనాథ కవిరాజు హాస్య సంభాషణలు సమ కుర్చారు. అప్పటికే రైతు ఉద్యమం మీద పాటలు రాసిన కొసరాజు రాఘవయ్య చౌదరిని రైతు ప్రతినిధి రామిరెడ్డి పాత్రకు ఎంపిక చేశారు. ప్రముఖ రైతు ఉద్యమ నాయకులు, నెల్లూరు. ''జమీన్ రైతు' వార పత్రిక స్థాపకులు నెల్లూరు వెంకట్రామా నాయుడు గేయాలను, తుమ్మల సీతా రామమూర్తి పద్యాలను కూడా ఈ చిత్రంలో రామబ్రహ్మం వినియోగించు కున్నారు. కథానాయకుడైన రైతు పెద్ద నర్సిరెడ్డి పాత్రకు బళ్ళారి రాఘవను ఎంపిక చేసుకున్నారు. ఆయన భార్య పాత్రకు ప్రముఖ రంగస్థల నటి కొమ్మూరి పద్మావతి దేవి ఎంపికయ్యారు. ఆంధ్రకేసరి' టంగుటూరి ప్రకాశం పంతులు సోదరుని కుమార్తె 14 ఏళ్ల టంగుటూరి సూర్య కుమారిని రైతు కుమార్తె పాత్రకు తీసుకున్నారు. 1939 ఆగస్టు 27న 'రైతుబిడ్డ' ఆంధ్ర దేశంలో 11 కేంద్రాల్లో విడుదలైంది. అంతకు ముందే ఆ చిత్ర ప్రదర్శనను ఆపు చేయిం చాలని కొంత మంది జమీందార్లు న్యాయస్థానం ద్వారా 'స్టే ఆర్డర్' జారీ చేయించారు. కానీ, అప్పటికే సెన్సార్ బోర్డు వారు ఆ సినిమా ప్రదర్శనకు అనుమతి ఇవ్వడంతో సినిమా విడుదలకు ఎలాంటి ఇబ్బందీ కలగలేదు. వెంకటగిరి జమీందార్లు. ''రైతుబిడ్డ' చిత్రం ప్రింట్లు కొన్నింటిని తగలబెట్టించి ప్రదర్శనలను ఆపు చేయించడానికి ప్రయత్నించ డంతో అల్లర్లు చోటు చేసు కున్నాయి. జమీందారీ వ్యవస్థలను రద్దు చేయాలని ప్రభుత్వం బిల్లు పెట్టిన కొన్నేళ్లకు ముందే రామబ్రహ్మం 'రైతు బిడ్డ'ను తీసి దర్శకుడిగా తానెంత ముందు చూపు గల వాడినో నిరూపించు కున్నారు. అందుకే మదరాసు అసెంబ్లీలో టంగుటూరి ప్రకాశంగా బిల్లు ప్రవేశ పెట్టడానికి 'రైతు బిడ్డ' సినిమా ఎంత గానో తోడ్పడిందని అప్పట్లో చెప్పుకునేవారు. 'మాలపిల్ల' సినిమాతో తెలుగు సినిమా సంగీతాన్ని ఒక మలుపు తిప్పిన భీమవరపు నరసింహారావు 'రైతుబిడ్డ'తో మరోసారి తన సత్తా చాటుకున్నారు. అలాగే జమీందారు అనుచరుడిగా రైతులను పీడించే ఖాసా సుబ్బన్న పాత్రలో ఆయన నటించారు. కొసరాజు పాటలు రాసి, నటుడుగా కూడా ఆయనకు తన పాత్రకు సంబంధించిన పాటలను తానే పాడుకున్నారు. బళ్లారి రాఘవ కీర్తిని మరింత పెంచింది ఈ సినిమా. ప్రసిద్ధ నృత్య దర్శకుడు వేదాంతం రాఘవయ్య ఈ చిత్రానికి నృత్య సారథ్యం వహించడమే కాక, దశావతార నృత్య సన్నివేశంలో నటించారు కూడా. గూడవల్లి రామబ్రహ్మం కూడా ఈ చిత్రంలో పత్రికా సంపాదకునిగా నటించారు. ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ మాగోఖలే ఈ సినిమా ద్వారానే ప్రవేశించారు. మద్రాసు ప్రావిన్స్ ప్రధాన మంత్రిగా వున్న (1930-32) బొల్లిని ముని స్వామి నాయుడికి ఈ చిత్రాన్ని అంకితమిచ్చారు. ఆయన రైతు పరిరక్షణకు తనవంతు సహాయ సహకారాలు అంద జేశారు. కొమ్మూరి పద్మావతీదేవి చెన్నై లో 1970 మే 9 తేదీన పరమపదించారు.

# మహిళల అభివృద్ధే కూటమి ప్రభుత్వం లక్ష్యం

## పలు అభివృద్ధి కార్యక్రమాలకి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే సత్యప్రభ






**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్...** ప్రత్తిపాడు, ప్రత్తిపాడు నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్నానని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు.దీనిలో భాగంగా ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెంలో సుమారు 37.80 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన మంచినీటి ట్యాంకుని ఎమ్మెల్యే సత్యప్రభ ప్రారంభించారు.అనంతరం ప్రత్తిపాడులో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సత్యప్రభ చేతుల మీదుగా ప్రారంభించారు.ప్రత్తిపాడు ఏవో కార్యాలయంలో రైతులకు సుమారు 34 లక్షల రూపాయల వ్యయంతో సబ్సిడీతో కూడిన వ్యవసాయ పనిముట్లను ఆయా రైతులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ మహిళా సాధికారతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, దానిలో భాగంగానే మహిళలకు కుట్టు శిక్షణ ఉచితంగా ఇచ్చి కుట్టు మిషన్లను లబ్ధిదారులకు అందజేయనున్నామని అన్నారు.రైతులను అన్ని విధాల ఆదుకునే విధంగా సబ్సిడీలపై రైతులకు అవసరమగు వ్యవసాయ పనిముట్లను అందజేశామని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుమార్ బాబు,ఏవో గంగాధర్,కూటమి నాయకులు మేడిశెట్టి సూర్యకిరణ్ (బాబి), సింగిలిదేవి సత్తిరాజు,యాళ్ల జగదీష్,గొంతిన సురేష్,అమరాది వెంకటరావు,వెలుగుల నాని,ఇళ్ల అప్పారావు,లొండ లోవరాజు,యర్రాబత్తుల గోవిందు నాయుడు,దాకారపు కృష్ణ,గోపిశెట్టి శ్రీను,కరణం సుబ్రహ్మణ్యం,గాబు సుభాష్, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు విస్మరించిన కూటమి ప్రభుత్వం

**బద్వేల్ మే 8 (ప్రజా జ్యోతి న్యూస్)** స్థానిక పట్టణంలో గురువారం నాడు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపల్ ఉద్యోగ-కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్రవ్యాప్త నిరసనలో భాగంగా బద్వేల్ మున్సిపల్ వర్కర్స్ఏ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు కె. నాగేంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి పది నెలలు గడుస్తున్నప్పటికీ మున్సిపల్ కార్మికులకు గత రాష్ట్రవ్యాప్త సమ్మె సందర్భంగా ప్రభుత్వం అంగీకరించిన ఒప్పందాలకు జీవోలు జారీ చేయకపోవడం, కార్మికులకు వెన్నుదన్నుగా ఉన్న ఆప్కాస్ సంస్థను సైతం రద్దు చేసి ప్రైవేట్ ఏజెన్సీలను ప్రోత్సహించాలనుకోవడం, 60 సంవత్సరాలు నిండిన కార్మికులను బలవంతంగా పదవీ విరమణ చేయించడం కూటమి ప్రభుత్వనికి మంచిది కాదని,ఈ చర్యలన్నీ కార్మిక వర్గాన్ని విస్మరించడమేనని విమర్శించారు.స్థానిక మున్సిపాలిటీలో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఉద్యోగ -ఉపాధి అవకాశాలు మరియు ఎక్స్గ్రేషియాలు, మట్టి ఖర్చుల డబ్బులు కూడా చెల్లించకపోవడం చాలా బాధాకరమని, గత సమ్మె కాలపు వేతనం మంజూరు చేయలేదని, పారిశుధ్య కార్మికులకు ఇవ్వవలసిన రక్షణ పరికరాలను సైతం ఇచ్చేందుకు అనుమతులు లేవని చెప్పడం హాస్యాస్పదమని, మరమ్మతులకు గురైన చెత్త తరలించు వాహనాలను మరమ్మత్తులు చేయించడంలో వంతులు వేసుకోవడం అధికారులకు తగదని ఇప్పటికైనా బడుగు బలహీన వర్గాల కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు మున్సిపల్ అధికారులు కృషి చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు చేపడతామని హెచ్చరించారు.





ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు ముడియం చిన్ని. గంగనపల్లె నాగార్జున, షేక్ ఆదిల్, గంప సుబ్బరాయుడు, షేక్ మస్తాన్ బీ,మూర ప్రసాద్, యూనియన్ పట్టణ అధ్యక్షులు పులి శ్యామ్ ప్రవీణ్, కార్యనిర్వాహక అధ్యక్షులు దియ్యాలహరి, ఉపాధ్యక్షులు గంటా శ్రీనివాసులు, దియ్యాల దేవమ్మ, సహాయ కార్యదర్శులు నాగరపు సత్యరాజు, బద్వేల్ ప్రవీణ్ కుమార్, కోశాధికారి కాలువ శివకుమార్, కార్మికులు కలివేల విజయ్, అమిలిపోగు బాబు, దియ్యాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారి ఆలయంపై చక్కర్లు కొట్టిన విమానం

**మే 8,(ప్రజా జ్యోతి)తిరుపతి జిల్లా ప్రతినిధి** తిరుమల శ్రీవారి ఆలయ శిఖరం మీదుగా విమానం పయనించిన ఘటన మరోసారి తీవ్ర కలకలం రేపింది. ఆగమ శాస్త్ర నిబంధనలకు విరుద్ధంగా పవిత్ర ఆలయంపై విమానాలు ఎగరడం పట్ల భక్తులు తీవ్ర ఆందోళన, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తరచూ ఇటువంటి ఘటనలు పునరావృతమవుతున్నప్పటికీ, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం భారత ప్రభుత్వం "ఆపరేషన్ సింధూర్" పేరిట పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌పై సైనిక చర్య చేపట్టిన్న నేపథ్యంలో, శ్రీవారి ఆలయంపై విమానం చక్కర్లు కొట్టడం భక్తుల్లో మరిన్ని భయాందోళనలకు దారితీసింది. ఈ పరిణామం ఆలయ భద్రతపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తింది.

### "నో ఫ్లయింగ్ జోన్" ప్రతిపాదనకు కేంద్రం నుండి స్పందన కరువు



తిరుమల క్షేత్రాన్ని "నో ఫ్లయింగ్ జోన్"గా ప్రకటించాలని టీటీడీ చాలా కాలంగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ వస్తోంది. ఆగమ శాస్త్రాల ప్రకారం ఆలయ గోపురంపై ఎలాంటి విమానాలు, ఇతర వస్తువులు ప్రయాణించకూడదు. ఆలయ పవిత్రతను కాపాడటంతో పాటు, భద్రతా కారణాల దృష్ట్యా కూడా ఈ డిమాండ్ ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే, టీటీడీ విజ్ఞప్తులపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు సానుకూలంగా స్పందించలేదు. తిరుమలకు సమీపంలో రేణిగుంట విమానాశ్రయం ఉండటం, వైమానిక నిబంధనల వంటి అంశాలను కేంద్రం పరిగణనలోకి తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అయినప్పటికీ, ప్రత్యామ్నాయ విమాన మార్గాల గురించి చర్చలు జరిగాయని గతంలో వార్తలు వచ్చాయి. ఇటీవలే టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడు ఈ విషయంపై కేంద్ర విమానయాన శాఖ మంత్రికి లేఖ రాసినప్పటికి పెద్దగా ఉపయోగం లేదు.

### భద్రతాధికారుల విచారణ

తాజాగా జరిగిన విమాన ప్రయాణ ఘటనపై భద్రతాధికారులు విచారణ చేపట్టారు. విమానం ఏ సంస్థకు చెందింది, ఎందుకు ఆలయం మీదుగా ప్రయాణించింది వంటి అంశాలపై ఆరా తీస్తున్నారు. ఈ ఘటన నేపథ్యంలో తిరుమలలో భద్రతను మరింత కట్టుదిట్టం చేసినట్లు తెలుస్తోంది. ఈ సంఘటన మరోసారి తిరుమల పవిత్రత, భద్రతకు సంబంధించిన ఆందోళనలను ముందుకు తెచ్చింది. భక్తుల మనోభావాలను గౌరవిస్తూ, ఆలయ ఆగమశాస్త్ర నియమాలను పాటిస్తూ, తిరుమలను నో ఫ్లయింగ్ జోన్‌గా ప్రకటించాలని డిమాండ్ మళ్లీ ఊపందుకుంది.


## సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డి అరెస్టు అప్రజాస్వామికం

**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్...** ప్రత్తిపాడు నియోజకవర్గం సాక్షి పత్రిక ఎడిటర్ ధనుంజయరెడ్డి పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని ఐలాజ్ రాష్ట్ర కార్యదర్శి బుగత శివ అన్నారు.స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డి అరెస్టును ఖండిస్తూ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వార్యంలో ధర్నా చేపట్టారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ కె.పుణ్యవతికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ వ్యతిరేక వార్తలు రాసినందుకు సాక్షి పత్రిక ఎడిటర్ ధనుంజయరెడ్డి ఇంటికి ఏపీ పోలీసులు వెళ్లి భయానక వాతావరణాన్ని సృష్టించి అరెస్టు చేశారన్నారు.పోలీసుల తీరుకు ఆయన కుటుంబ సభ్యులు భయాందోళనకు గురయ్యారన్నారు.ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా ఆయన్ని పోలీసులు అరెస్టు చేయడం దారుణమన్నారు. పత్రికా స్వేచ్చను హరిస్తూ ఈ తరహాలో అరెస్టులు చేయడం సరికాదన్నారు.తక్షణమే ధనుంజయరెడ్డిని విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు సోర్నపూడి



సోమేశ్వరరావు, ప్రగడ రామకృష్ణ,ప్రత్తి శ్రీనివాసరావు,బర్ల లోవరాజు, తుమ్మల సుబ్బ తదితరులు పాల్గొన్నారు.

## కీలక పరిపాలనా విభాగాల్లో వైస్-ఛాన్సలర్ ఆకస్మిక తనిఖీలు





**మే 8,(ప్రజా జ్యోతి)తిరుపతి జిల్లా ప్రతినిధి** శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య అప్పారావు, పరీక్షల విభాగం, అభివృద్ధి విభాగం, ఆర్థిక విభాగం,ఇడిపి సెల్‌తో సహా పలు విభాగాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు ,పని పద్ధతులను వ్యక్తిగతంగా సమీక్షించారు. ఆయన ఉద్యోగులతో మాట్లాడుతూ కార్యాలయంలో క్రమశిక్షణ ,జవాబుదారీతనం ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. లి" కర్తవ్య నిర్వహణే పూజ"అని వ్యాఖ్యానించారు. విశ్వవిద్యాలయం ప్రతిష్టను నిలబెట్టడానికి ఉద్యోగులు నిజాయితీ ,నిబద్ధతతో పనిచేయాలని ఆయన కోరారు.సమిష్టి కృషి ,అంకితభావం ద్వారా విశ్వవిద్యాలయం ప్రగతి సాధించగలదని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఆలయ పరిసరాల్లో దుకాణాలు రోడ్లపై పెట్టకుండా చర్యలు చేపట్టండి.

కమిషనర్ ఎన్.మౌర్య





**మే 8,(ప్రజా జ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** తాతయ్యగుంట గంగమ్మ ఆలయ పరిసర ప్రాంతాల్లో రోడ్లపై దుకాణాలు పెట్టకుండా తగు చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. జాతర నేపథ్యంలో ఆలయంలో భక్తులకు కల్పించిన ఏర్పాట్లను వివిధ శాఖల అధికారులతో కలసి కమిషనర్ గురువారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆలయానికి భక్తులు వచ్చి, వెళ్ళే మార్గాల్లో ఎటువంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని అన్నారు. ముఖ్యంగా ఆలయ పరిసరాల్లో రోడ్లపై దుకాణాలు పెట్టడంతో ఇబ్బందులు వస్తున్నాయని, అలా రోడ్లపైకి రాకుండా లైన్లు వేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులను, ట్రాఫిక్ పోలీసులను ఆదేశించారు. ఈ నెల 12,13,14 తేదీల్లో భక్తులు ఎక్కువగా వస్తారని అందుకు తగ్గ ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. భక్తులకు ఇబ్బందులు రాకుండా కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశామని, ఇందులో 24 గంటలు అన్ని శాఖల సిబ్బంది అందుబాటులో ఉంటారని అన్నారు. త్రాగునీరు అందుబాటులో ఉంచామని, మరుగు దొడ్లు, ఆలయ పరిసర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు పారిశుధ్యం మెరుగ్గా చేపట్టాలని అన్నారు. భక్తులు ఇబ్బంది లేకుండా అమ్మవారి దర్శనానికి వచ్చి వెళ్లేలా అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. వృద్ధులు, పిల్లలు, వికలాంగులు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, కృష్ణారెడ్డి, ఈ.ఈ. రవీంద్ర, తులసి కుమార్, ఆలయ ఈవో జయకుమార్, డీసీపీ మహాపాత్ర, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి. ఈ.లు శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

## ఆర్టీసీ బస్సు క్రిందపడి వ్యక్తి మృతి



**బద్వేల్ మే 8 (ప్రజా జ్యోతి న్యూస్)** ఇరిగేషన్ శాఖలో వాచ్మెన్ గా పనిచేస్తున్న గంధం శెట్టి నరసింహులు (70) కొన్ని సంవత్సరాలు క్రితం రిటైర్డ్ అయ్యారు, వారు వారి పనుల కోసం ఈరోజు ఉదయం గానుగ పెంట నుండి ఆర్టీసీ బస్సులో బయలుదేరి బద్వేల్ కు వచ్చారు, ఆర్టీసీ బస్టాండులో బస్సు దిగి అతను అక్కడినుండి ప్రధాన రహదారి చేరుకోవడంతో అప్పుడే బస్టాండ్ లో నుంచి బస్సు మరల గానుగ పెంట కు బయలుదేరి వస్తూ ఉండగా మలుపు తిరిగే వద్ద అదే వ్యక్తిపై ఫ్రెంట్ టైర్ ఎక్కడంతో మృతుడు నరసింహులు అక్కడికక్కడే మృతి చెందారు, దీంతో 20 నిమిషాలపాటు పూర్తిస్థాయిలో ట్రాఫిక్ జామ్ కావడంతో విషయం తెలుసుకున్న బద్వేల్ అర్బన్ పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని రోడ్డు ప్రమాదానికి గురైన ఆర్టీసీ బస్సును పోలీస్ స్టేషన్ కు తరలించి స్తంభించిన ట్రాఫిక్ యధావిధిగా వాహనాలు వెళ్లే విధంగా పోలీసులు చొరవ తీసుకున్నారు మృతదేహాన్ని బద్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ దృడంగా రోడ్డు నిర్మించాలి

ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ మే 8** ఏలూరు జిల్లా కుక్కునూరు భద్రాచలం రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవి కుమార్. రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ దృడంగా రోడ్డు నిర్మించాలని అధికారులకు ఆదేశం. త్వరితగతిన రోడ్డు నిర్మాణం చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కోరారు.

# హంద్రీనీవా ప్రాజెక్టు కాలువను పదివేల క్యూసెక్కుల సామర్థ్యంతో నిర్మించాలి!

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఐఎఫ్టియు బహిరంగ లేఖ





**గుంతకల్లు మే 8 (ప్రజాజ్యోతి):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు అనంతపురం జిల్లా, వజ్రకరూరు మండలం, చాయాపురం గ్రామంలో హంద్రీనీవా ప్రాజెక్టు కాలువ వెడల్పు చేసే కార్యక్రమాన్ని పరిశీలించడానికి వస్తున్నం దుకు వారికి హంద్రీనీవా కాల్వ ను పదివేల క్యూసెక్కుల కెపాసిటీతో కాలువను వెడల్పు చేయాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ,ఓపిడిఆర్,ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి బి.సురేష్ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబుకు బహిరంగ లేఖను విడుదల చేయడం జరిగినది. ఈ సందర్భంగా సిటీ ఐఎంఎల్ లో డెమోక్రసీ పార్టీ గుంతకల్లు డివిజన్ కార్యదర్శి బి.సురేష్, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ(ఓపిడిఆర్) జిల్లా ఉపాధ్యక్షులు అడ్వకేట్ నాగరాజు మాట్లాడుతూ హంద్రీనీవా ప్రాజెక్టు కాలువను మల్యాల నుండి జీడిపల్లి రిజర్వాయర్ వరకు 3850 క్యూసెక్కుల కెపాసిటీతో కాల్వను వెడల్పును,జీడిపల్లి రిజర్వాయర్ నుండి కుప్పం వరకు కాలువ లైనింగ్ పనులు చేయాలని ఎన్డీఏ ప్రభుత్వం జీవో నెంబర్ 404, 405ను విడుదల చేయడం జరిగినది. ఈ జీవోను అనంతపురం జిల్లా వామపక్ష పార్టీలు,రైతు సంఘాలు, మేధావులు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తూ ఆందోళన కార్యక్రమాలు చేయడం జరుగుతున్నది.అయినా ప్రభుత్వం జిల్లా ప్రయోజనా లను దృష్టిలో ఉంచకుండా మొండిగా అనాలోచితంగా కాలువను వెడల్పు చేసే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నది.చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో హంద్రీనీవా ప్రాజెక్టు కాలువను పదివేల క్యూసెక్కుల కెపాసిటీతో తాము అధికారంలోకి వస్తే కాలువను నిర్మిస్తామని హామీ ఇచ్చి దానికి విరుద్ధంగా ఎన్డీఏ ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. హంద్రీనీవా ప్రాజెక్టు వలన రాయలసీమ ప్రాంతంలో ఆరు లక్షల ఎకరాలకు ముఖ్యంగా అనంతపురం జిల్లాలో 3 లక్షల 45 వేల ఎకరాకులకు సాగునీరు అందించాలని ఉన్న జిల్లాలో 1263 చెరువులు ఉండంగా 200 చెరువులకు మాత్రమే హంద్రీనీవా ద్వారా నీటిని నింపడం జరుగుతున్నది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 33 లక్షల ఎకరాల సాగు విస్తీర్ణం ఉన్న మూడు నాలుగు శాతం మాత్రమే నీటి సౌకర్యం ఉన్నది.దేశంలోనే అతి స్వల్ప వర్షపాతం ఉన్న అనంతరం జిల్లాను ప్రతి సంవత్సరం ప్రభుత్వం కరువు ప్రాంతంగా ప్రకటిస్తూ ఉన్న కరువు నివారణ చర్యలు చేపట్టడంలో పాలకులు తీవ్ర నిర్లక్ష్యాన్ని చూపుతూ ఉన్నారు. దీనివలన అనేకమంది రైతులు కూలీలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లడం జరుగుతున్నది . 1988 సంవత్సరంలో ఎన్టీ రామారావు హంద్రీనీవా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి 37 సంవత్సరాలు అవుతున్న హంద్రీనీవా ప్రాజెక్టును నిర్మిస్తూనే ఉన్నారు.జిల్లాలో నీటి ప్రాజెక్టులను,పరిశ్రమల ను అభివృద్ధి ని చేయడంలో ప్రధాన పార్టీల ముఖ్యమంత్రు లు జిల్లా ప్రజలకు తీవ్ర ద్రోహం చేసినారు.ఇప్పటికైనా అనంతపురం జిల్లా మంత్రులు పయ్యావుల కేశవులు,సత్య కుమార్ యాదవ్,సవితమ్మ ప్రత్యేక చొరవ తీసుకొని హంద్రీనీవా ప్రాజెక్టు గురించి ప్రజల ఆకాంక్షలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి హంద్రీనీవా ప్రాజెక్టును పదివేల క్యూసెక్కుల సామర్థ్యంతో కాలువను వెడల్పు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి,సత్తార్, రామాంజనేయులు,సభ్యులు రామ్ దాస్,భాషా,గోపి తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వం మారిన అధికారుల పనితీరు మారలేదు మండలవాసుల ఆరోపణ.



**మే. 8 ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడి నేటికీ 9. నెలలు గడుస్తున్న వివిధ మండల శాఖ అధికారులపనితీరు ఎంత మాత్రం మారలేదని అనంతగిరి మండల వాసులు గగ్గోలు పెడుతున్నారు. వైయస్సార్ పార్టీ పాలనలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న. అధికారులే నేటికీ బాధ్యతలలో ఉండటం. బదిలీలు కాకపోవడం. వైయస్సార్ పార్టీ మత్తులో ఇంకకొనసాగడం జరుగుతుంది నీ.కూటమి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న. అభివృద్ధి పథకాలు ప్రజలకు వివరించకుండ. అప్పటి వైయస్సార్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలనే నేటికీ కొనసాగిస్తున్నట్లు. ప్రజల ఆరోపిస్తున్నారు కొంత మంది ప్రభుత్వ అధికారులు వైఎస్ఆర్ ప్రభుత్వమే నేటికీ ఉన్నట్లు భ్రమలో ఉన్నారని. ఏ ప్రభుత్వం పాలనలో ఉందో తెలియని పరిస్థితులలో అధికారులు బాధ్యతలు . ఏంటోతేట తెల్లమవుతుందని గిరిజన వాసులు విమర్శిస్తున్నారు. ఏ ఒక్క అధికారి ప్రజలకు అందుబాటులో లేరని. సమాచారం కోసం కార్యాలయాలు చుట్టూ ప్రజలు. నాయకులు ప్రదక్షిణ లు చేయవలసిన దుస్థితి నాయకులకు ఏర్పడిందని సో వేరి సుబ్బారావు. కరివేసు శ్రీను తదితరులు గురువారం నాడు తెలిపారు.. ఉపాధి హామీ. విద్యా వైద్యం మంచినీటి సదుపాయం వంటి అభివృద్ధి కార్యక్రమాల కోసం ప్రభుత్వం ఎంత మేర నిధులు కేటాయించిందో తెలియని దుస్థితి మండల వాసులకు ఏర్పడిందని. వైయస్సార్ ప్రభుత్వం పాలన సమయంలో అభివృద్ధి నిర్మాణపు పనులలో మండల స్థాయి అధికారులు అనేక అవినీతి.అక్రమాలకు పాల్పడి ఉన్నారని ఆరోపించారు.అధికారుల తీరుపై వస్తున్న ఆరోపణలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# సిసి రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే



**మే 8,(ప్రజా జ్యోతి)తిరుపతి జిల్లా ప్రతినిధి** 44వ డివిజన్ మధురానగర్ లో 36.65 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గురువారం ఉదయం ప్రారంభించారు. ప్రారంభానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుకు జనసేన కార్పోరేటర్ వరికుంట్ల నారాయణ ఆధ్వర్యంలో కార్పోరేటర్లు ఘన స్వాగతం పలికారు. అనంతరం పూజాకార్యక్రమం తరువాత శిలాఫలకాన్ని ఎమ్మెల్యే ఆరణి ఆవిష్కరించి రోడ్డును ప్రారంభించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నగరంలోని రోడ్ల ప్యాచ్ వర్కులను పూర్తి చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. గత పాలకుల తీరుతో మున్సిపల్ కార్పోరేషన్ ను అప్పుల కుప్పగా మారిందని ఆయన ఆరోపించారు. తిరుపతిని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనాయకులు ఐటి శాఖ మంత్రి లోకేష్ లు కట్టుబడి ఉన్నట్లు ఆయన చెప్పారు. కాగా నర్సరీరోడ్డు ఆక్రమణలతో రాకపోకలకు ఇబ్బందిగా మారిందని స్థానికులు ఎమ్మెల్యే కు విన్నవించుకున్నారు. రోడ్డును పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ ఎస్ ఈ శ్యామ్ సుందర్, ఎంఈ గోమతి, డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ, కార్పోరేటర్లు దూది కుమారి, సికే రేవతి, ఆదం సుధాకర్ రెడ్డి, దూది శివ, యాదవకృష్ణ, రాజా రెడ్డి, సుధాకర్, సాయిదేవ్ యాదవ్, బాజ్జీ, రాజేష్ ఆచ్చారి, ఆళ్వార్ మురళీ, ఆముదాల వెంకటేష్, ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, కొండా రాజ్ మోహన్, రమేష్, సుధీర్, మునస్వామి, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం






**ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు పామిడి** వాసవి కళ్యాణ మండపం అమ్మవారి శాల .పామిడి నందు ఈనెల 11/5/2025ఆదివారం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లిబెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి. లి వారు ఉచిత కంటి మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు లైన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మరియు ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు మరియు లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రఘువీర్ మరియు లైన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు .బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి కంటి వైద్య నిపుణులు కంటి చూపు మందగించిన వారిని పరీక్షించి అవసరమైతే అన్ని రకాల లికంటి ఆపరేషన్లకు లిఉచితముగా ఆపరేషన్లు చేస్తారు .శంకర కంటి ఆసుపత్రి వారు ప్రత్యేక బస్సుల్లో బెంగళూరుకు తీసుకెళ్లి ఆపరేషన్లు అనంతరం తిరిగి గమ్యస్థానాలకు చేరుస్తారని లైన్స్ క్లబ్ సభ్యులు తెలియజేశారు .కంటి వైద్య శిబిరానికి హాజరయ్యే వారు రెండు ఆధార్ కార్డు జిరాక్స్ రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలు తీసుకొని రావాలని తెలియజేశారు .ఉచిత కంటి మెగా వైద్య శిబిరాన్ని పామిడి మండల ప్రజలు మరియు పామిడి చుట్టూ ప్రక్కల ఉన్నటువంటి మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ నల్లపాటి తిరుపత నాయుడు మరియు రఘువీర్ కోరారు.

## ఆపరేషన్ సింధూర్ విజయంపై భారత సైన్యానికి భగవంతుని ఆశీస్సులు ఉండాలని మహిళలచే పార్వతి దేవి హవనము

### వాసవి జయంతి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు అమ్మవారికి అభిషేకాలు






**గుంతకల్లు మే 8 (ప్రజా జ్యోతి):** వాసవి జయంతి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు పట్టణంలోని శ్రీకన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారికి ఉదయం అభిషేకము, అలంకారము,పూజా కార్యక్రమం అనంతరము విష్ణు సహస్రనామ పారాయణము చేయడం జరిగింది.ముఖ్యంగా బుధవారం జరిగిన ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన పిదప భారతదేశానికి రాబోయే కాలంలో ఎలాంటి విపత్తు కలగకుండా విజయా లు లభించే విధంగా భగవంతుడు సైన్యానికి అదే విధంగా ప్రధానమంత్రి కి ఆ శక్తి యుక్తులు ప్రసాదించాలని సౌందర్య లహరి పారాయణ పూర్వక పార్వతీదేవి హవనము ఆర్యవైశ్య మహిళలచే నిర్వహించి అందరి చేత హెూమం నందు వాయనం వేయించి అమ్మవారిని సేవించి తదుపరి మహా మంగళహారతి అనంతరం అందరూ తీర్థ ప్రసాదములు స్వీకరించారు. భారతదేశాన్ని ఎల్లప్పుడూ రక్షించాలని అమ్మవారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో దాదాపు 500 మంది మహిళలు మరియు 300 మంది దాకా పురుషులు పాల్గొని విజయవంతం చేశారు.

## గృహ సారధులు త్వరగా నియమించుకోవాలని నాయకులకు కార్యకర్తలకు సూచనాలు

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ మే 8** బుట్టాయగూడెం మండలం బుసరాజు పల్లి క్యాంప్ కార్యాలయం నందు నాయకులతో కార్యకర్తలతో పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ గృహ సారధులు త్వరగా నియమించుకోవాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షులు పఠాన్ రసూల్ ఖాన్,మొడియం సింగరాజు,పసుమర్తి భీమేశ్వరరావు, బాడిస ముత్యాల రావు, చోడెం అర్జున్, చోడెం ప్రసాద్, పాయం అరుణ్ కుమార్, కప్పల నాగేశ్వరరావు ( జోష్), యూకేడి బాబు, కోమటి పద్మరాజు, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు జిల్లా కలెక్టర్ - ఎస్పీ ఆధ్వర్యంలో

# ఐఓసిఎల్ లో మాక్ డ్రిల్






**మే 8,(ప్రజా జ్యోతి)చిత్తూరు జిల్లా ప్రతినిధి** ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలలో భద్రతా ప్రమాణాల పై దృష్టి సారిస్తున్న నేపథ్యంలో గురువారం యాదమరిలో గల ఐఓసిఎల్ లో భద్రతా ప్రమాణాల పై జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పి మణికంఠ చందోలుతో, మాక్ డ్రిల్ నిర్వహించి అనంతరం చీఫ్ టెర్మినల్ అరుణ్ ప్రసాద్ తో సమావేశమై భద్రతా చర్యలు, ఇన్సైడ్ యాక్సిస్ లిమిటేషన్ లు, బయటి వ్యక్తుల అనుమతి నియంత్రణ, సిబ్బంది నైపుణ్యాభివృద్ధి పై సంబంధిత అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐఓసిఎల్ టెర్మినల్ వద్ద పూర్తి స్థాయిలో భద్రతా ప్రమాణాలను పర్యవేక్షించాలన్నారు. ఊహించని ఘటనలు జరిగితే తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాల పై పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పైప్ లైన్ సెక్యూరిటీ, నిర్వహణ, ఇంధనం స్టోరేజ్ ట్యాంక్ ల వద్ద భద్రత, అగ్ని ప్రమాదాలు సంభవిస్తే తీసుకుంటున్న చర్యల పై సమీక్షించి ముందస్తు జాగ్రతా చర్యలను తీసుకోవాలన్నారు. వాహనాల ప్రవేశ, నిర్గమ ద్వారాలను పరిశీలించాలని, కట్టుదిట్టమైన భద్రత ఉండాలన్నారు. అందుబాటులో ఉన్న వైద్య సేవల పై సమీక్షించి ఆదునిక సౌకర్యాల తో కూడిన అంబులెన్స్ ను అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. ఐఓసిఎల్ వద్ద నైట్ డ్యూటీ లో ఉండే సిబ్బంది అప్రమత్తంగా ఉండేలా చర్యలు చేపట్టాలని, ఇతర ప్రాంతాల నుండి ఇంధనం నింపుకోవడానికి వచ్చే లారీ లను పూర్తి స్థాయిలో తనిఖీ చేసే సమయంలో వాహనాల స్థితిని పరిశీలించి పంపాలన్నారు. అనుకోని సంఘటనలు జరిగినట్లైతే పూర్తి అప్రమత్తంగా ఉంటూ జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకోవాలన్నారు. జిల్లా ఎస్ పి మాట్లాడుతూ మాక్ డ్రిల్



సమయంలో ఐఓసిఎల్ లో ఉన్న స్టోరేజ్ పాయింట్లలో ఉగ్రవాదుల దాడులను ఎదుర్కొనేందుకు ఎలా స్పందించాలో తెలిపారు. ఐఓసిఎల్ వంటి ఇంధన సంస్థలు ఉగ్రదాడులకు ప్రధాన లక్ష్యాలుగా మారే అవకాశాలు ఉండడంతో భద్రతా ఏర్పాట్ల పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. భద్రతకు సంబంధించి మానవ వనరుల వివరాలు, వాటి విధులు అప్రమత్తతా స్థాయిలను అధ్యయనం చేశారు. పారిశ్రామిక సంస్థలు తమంతట అవే భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కలిసి పని చేస్తుందని హామీ ఇచ్చారు. ఐఓసిఎల్ టెర్మినల్ చీఫ్ వివరిస్తూ చెన్నై నుండి అండర్ గ్రౌండ్ పైప్ లైన్ ద్వారా ఇంధనం సరఫరా జరుగుతుందని, 2013 నుండి టెర్మినల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని, పూర్తి స్థాయిలో భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నామని, రాత్రి సమయంలో టెర్మినల్ కార్యకలాపాలు ఉండవని జిల్లా కలెక్టర్, ఎస్పీ కి వివరించారు. ఈ మాక్ డ్రిల్ లో ఐ ఓ సి ఎల్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకట శివ, అడిషనల్ ఎస్ పి రాజశేఖర్ రాజు, తహశీల్దార్ పార్థసారథి, ఇతర సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు

**కూటమి హయంలో ప్రగతి పథంలో రాష్ట్రం**
**తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలి**
**అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్న వైసిపి నేతలు**
**విజయనగరం పార్లమెంట్ బీసీ కమిటీ అధికార ప్రతినిధి కంచరాన సూరన్న నాయుడు**



**జి సిగడాం,ప్రజా జ్యోతి న్యూస్ :** విజయ్ ఉన్న నాయకుడు చంద్రబాబు అని ,ఆయన నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని విజయనగరం పార్లమెంట్ బీసీ కమిటీ అధికార ప్రతినిధి కంచరాన సూరన్న నాయుడు అన్నారు. జి సిగడాం మండలం ధవళ పేట గ్రామంలో పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం లో అభివృద్ధి ,సంక్షేమం సమపాలలో ప్రజలకు అందించే సత్తా ఉన్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని తెలిపారు. కూటమి హయంలో జరుగుతున్న అభివృద్ధి ప్రజల నుండి వస్తున్న ఆదరణ చూసి వైసిపి నేతలు ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. గ్రామాల్లో తిరిగి కూటమి ప్రభుత్వం పై బురద జల్లాలని ప్రయత్నాలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని ఎద్దేవా చేశారు. చంద్రబాబు నాయుడు ముందు చూపుతో అమరావతి రాజధానిని నిర్మిస్తే గత వైసిపి ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కల ఆట ఆడిందన్నారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన ప్రభుత్వం గత వైకాపా ప్రభుత్వమని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన నాటి నుండి ప్రజా సంక్షేమం ,అభివృద్ధి పైన దృష్టి సారించిందని పేర్కొన్నారు. ఎచ్చెర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వర రావు , ఎంపి కలిశెట్టి అప్పల నాయుడు ఆధ్వర్యంలో అభివృద్ధి పథంలో సాగుతుందన్నారు.


# పిల్లలు లేని అంగనవాడి సెంటర్...
# ఐసిడీఎస్ అధికారుల నిర్లక్ష్యం....

**విజయనగరం జిల్లా, శృంగవరపుకోట మండలం, ప్రజాజ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** పోతనపల్లి కొట్టం అంగన్వాడి కేంద్రంలో పిల్లలు లేకుండానే సెంటర్ నడుపబడుతున్నట్లు ఘటన బహిర్గతమైంది. ఈ విషయం ప్రజా జ్యోతి వార్తా సంపదకులు నేరుగా సెంటర్ను సందర్శించినప్పుడు బయటపడింది. ఉదయం 11 గంటల సమయంలో సెంటర్ను సందర్శించిన అక్కడ పిల్లలు లేని దృశ్యం కనిపించింది. బదులుగా, ఖాళీగా ఉన్న పుట్టి రూములు, తిరుగుతున్న ఫ్యాన్లు మరియు ఉడకబెట్టిన గుడ్లు మాత్రమే కన్పించాయి. ఈ స్థితిపై అంగన్వాడి టీచర్ను అడిగితే, పిల్లలు ఇప్పుడే వెళ్లిపోయారు అని సమాధానం వచ్చింది.

ఈ విషయంపై ఐసిడిఎస్ అధికారి ఉమా వివరణలు కోరినప్పుడు, ప్రతిరోజు ఒక సెంటర్ను పరిశీలిస్తున్నాము. టీచర్లకు మీటింగ్లు ఏర్పాటు చేసి, సెంటర్ టైమింగ్ పూర్తయ్యేవరకు పిల్లలను ఇంటికి పంపించకూడదని హెచ్చరిస్తున్నాము.అని చెప్పారు. అయితే, ఈ నియమాలు పాటించకపోవడంపై అధికారుల నిర్లక్ష్యం మరియు టీచర్ల అనాసక్తి ఆరోపణలు వస్తున్నాయి. స్థానికులు మరియు పాలకవర్గాలు,అంగన్వాడి సెంటర్లు పిల్లల ఆరోగ్యం, పోషణ మరియు ప్రాథమిక విద్యకు కీలకం. కానీ ఇలాంటి నిర్లక్ష్యం వల్ల ప్రయోజనం లభించడం లేదు.అని విమర్శిస్తున్నారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ అధికారులు కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ విన్పిస్తున్నారు.

ఈ ఘటనపై అధికారిక ప్రతిస్పందన మరియు విచారణ ఆశించబడుతోంది. సెంటర్ల నిర్వహణపై సక్రమ పర్యవేక్షణ మరియు నియమాల అమలు కోసం అవసరమైన చర్యలు తీసుకునేందుకు సంబంధిత అధికారులను కోరుతున్నారు.







## హంద్రీనీవా కాలువ పదివేల క్యూసెక్కులు సామర్థ్యం నీరు పారేలా వెడల్పు చేయాలని సీఎం చంద్రబాబుకు సిపిఎం బహిరంగ లేక



**గుంతకల్లు మే 8 (ప్రజా జ్యోతి):** హంద్రీనీవా కాలువ పదివేల క్యూసెక్కులు సామర్థ్యం నీరు పారేలా హంద్రీనీవా కాలువను వెడల్పుగా చేయాలని,రైతుల సమస్యలపై మరియు వజ్రకరూరు,గుంతకల్లు, పామిడి,గుత్తి మండలాల గ్రామ ప్రజలకు పిల్ల కాలువల ద్వారా సాగునీరు,తాగునీరు అందించాలని నేడు అనంతపురం జిల్లా కు వస్తున్న సీఎం చంద్రబాబుకు సిపిఎం గుంతకల్లు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయం ముందు సమస్యలతో కూడిన బహిరంగ లేఖను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.శ్రీనివాసులు,పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్, వజ్రకరూరు మండల కార్యదర్శి విరుపాక్షి,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు సాకే నాగరాజు,సీనియర్ నాయకులు డి.శ్రీనివాసులు, పట్టణ నాయకులు శాష, తిమ్మప్ప,షబ్బీర్,మక్బూల్ ఈరన్న,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన నగరి ఎమ్మెల్యే....





**మే 8,(ప్రజా జ్యోతి)తిరుపతి జిల్లా ప్రతినిధి** పుత్తూరు పట్టణం లో వెలిసిన శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ కళ్యాణోత్సవం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ కుటుంబ సమేతంగా స్వామి వారికీ పట్టువస్త్రాలు సమర్పించారు. ముందుగా ఆలయం వద్ద చేరుకున్న వారికి ఆలయ ఈవో,అర్చకులు, ఉత్సవ కమిటీ సభ్యులు పూర్ణ కుంభంతో ఘనంగా స్వాగతం పలికి, సత్కరించారు. ఎమ్మెల్యే కుటుంబ సమేతంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే దంపతులకు వేద ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పించడం వారి కృపా కటాక్షాల వల్లే సాధ్యమైందని అర్థం వ్యక్తం చేశారు.

## గ్రామపంచాయతీల అభివృద్ధి నిధులు వివరాలు వెల్లడించాలి



**మే.8. ప్రజా జ్యోతి. న్యూస్ రిపోర్టర్ శంకర్.** రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధి కొరకు నిధులు మరియు అభివృద్ధి పనుల బహిరంగంగా ఆయా గ్రామపంచాయతీల ప్రజలకు తెలియజేయాలని మండల తెలుగుదేశం పార్టీ నాయకుడు సోదరి సుబ్బారావు ఒక ప్రకటనలో కోరారు. ఈ ఏ ఏర్పాటు చేయకుండాడాది పంచాయతీల పరిధి గ్రామాల అభివృద్ధి కొరకు విడుదల చేసిన నిధులతో ఎటువంటి అభివృద్ధి పనులు మండల పరిషత్ అభివృద్ధి అధికారులుచేపట్టా రో తెలియటం లేదని కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులపై దృష్టి సారించి నిధులు మంజూరు చేస్తే వాటి యొక్క వివరాలు పంచాయతీ కార్యాలయాల్లో బోర్డులు కూడా ఏర్పాటు చేయకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని నాయకుడు ఆరోపించారు. ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన నిధులు. పనుల వివరాలు తదిత రసమాచారం వంటి విషయాలు గోపియంగా ఉంచుతున్నారని సుబ్బారావు ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నత స్థాయి అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## వ్యవసాయం అభివృద్ధికి రైతులకు తోడ్పాటునందించాలి.



**శృంగవరపుకోట, ప్రజాజ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** శృంగవరపుకోట. వ్యవసాయం అభివృద్ధికి రైతులకు తోడ్పాటునందించాలని ఉద్యాన వన శాఖ అధికారి అనిత, మండల వెలుగు సమాఖ్య అధికారి మధు మహేష్ లు అన్నారు. పట్టణంలోని రైతు సేవ కేంద్రంలో మండలంలో ఉన్న వి ఏ ఏ లు, వీహెచ్ ఏ లు, ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఇందులో భాగంగా ఆయిల్ ఫామ్ వేసిన రైతులను గుర్తింపు చేయలని మరియు అన్నదాత సుఖీభవ పథకం గూర్చి రైతులకు తెలియజేసి రైతులను గుర్తించాలని తెలియజేయడం జరిగిందని ప్రకృతి వ్యవసాయం భాగంలో నవధాన్యాలు వేసుకోవడం వలన ఉపయోగాలు తెలియజేసి ప్రతి రైతు సేవా కేంద్రంలో 150 ఎకరాల్లో నవధాన్యాలు వేయించాలని తెలియజేశామన్నారు. ఈ కార్యక్రమంలో విఏఏలు . వి హెచ్ ఏ లు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరం గ్రామంలో మురళిరాజు పర్యటన పెద్దింటి వారి కుటుంబాన్ని పరామర్శించిన మురళిరాజు



**ప్రజా జ్యోతి రిపోర్టర్ బివిస్సి ప్రసాద్** శంఖవరం మండలం అన్నవరం గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ పెద్దింటి నారాయణరావు గారి సోదరులు అన్నవరం దేవస్థానం ఎంప్లాయిస్ యూనియన్ సెక్రటరీ పెద్దింటి తలుపులు గారు ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించారు, వారి కుటుంబాన్ని ఓదార్చి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు %ఒ% నరసాపురం పార్లమెంటు పరిశీలకులు %ఒ% ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు గారు ఈ కార్యక్రమంలో అన్నవరం సీనియర్ నాయకులు కొండపల్లి అప్పారావు గారు, ఎంపీటీసీ దడాల సతీష్ గారు, వైస్ సర్పంచ్ బొబ్బిలి వెంకన్న బాబు గారు, తాటిపాక కృష్ణ గారు, %వా×జ% నాయుడు గారు, బలుబు బాబి గారు, పలివెల కొండలరావు గారు, గంపల జై గంగరాజు గారు,పెద్దింటి లక్ష్మణ్ గారు, వెలిశెట్టి దుర్గాప్రసాద్ గారు, %వా%. రవి గారు, కోలా తాతబాబు గారు, బొల్లు నాగేశ్వరరావు గారు, వైస్సార్సీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## దేశ సరిహద్దులో యుద్ధ వాతావరణంతో అప్రమత్తమైన పోలీసు యంత్రాంగం..

విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ , ఐపిఎస్.



**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో జిల్లాలో ముఖ్యమైన ప్రాంతాలు, తీర ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేసి, డ్రోన్స్, బాంబ్, డాగ్ స్క్వాడ్తో తనిఖీలు ముమ్మరం చేసి, ఎటువంటి ఆవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా అప్రమత్తమైనట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మే 8న తెలిపారు. దేశ సరిహద్దుల్లో యుద్ధ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో జిల్లాలో ముఖ్య ప్రాంతాలు, తీర ప్రాంతాల్లో అప్రమత్తమై, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నియంత్రించుటకు తనిఖీలు ముమ్మరం చేసామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలతో జిల్లాలోని కోరుకొండ సైనిక్ స్కూలు, చింతపల్లి లైట్ హౌస్, తీర ప్రాంతంలోని గ్రామాల్లోను మెరైన్ పోలీసులు, స్థానిక పోలీసులు సంయుక్తంగా తనిఖీలు చేపట్టి, తీరప్రాంత గ్రామస్థులను అప్రమత్తం చేసామన్నారు. అంతేకాకుండా, కోరుకొండ సైనిక్ స్కూలు, అధికార భవనాలు, చింతపల్లి లైట్ హౌస్ తోపాటు మరియు ఇతర తీరప్రాంత గ్రామాలైన తిప్పలవలస, ముక్కాం, నీలగెడ్డపేట, పాద్దూరు, చేపల కంచేరులో డ్రోన్స్, డాగ్స్, బాంబు స్క్వాడ్స్ తనిఖీలు చేపట్టామన్నారు. సముద్రంలో చేపల వేట పై నిషేదం ఉన్నందున మత్స్యకారులను వేటకు వెళ్ళవద్దని, తీర ప్రాంతంలో ఇతర ప్రాంతాల నుండి వచ్చే షిప్పులు, అనుమానస్పద వ్యక్తులు ఎదురుపడితే సమాచారాన్ని మెరైన్ లేదా స్థానిక పోలీసులకు అందించాలని కోరామన్నారు. యుద్ధ ప్రభావం తీర ప్రాంతాలపై ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తమై, మెరైన్ పోలీసుల సహకారంతో పటిష్టమైన భద్రత చర్యలుచేపట్టడంతోపాటు, తీరప్రాంతంలో నిఘా ఏర్పాటు చేసామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన తనిఖీల్లో భోగాపురం సిఐ కే.దుర్గా ప్రసాద్, మెరైన్ సిఐ బి.వి.జె.రాజు, భోగాపురం రూరల్ సీఐ జి. రామకృష్ణ, విజయనగరం రూరల్ సిఐ బి.లక్ష్మణరావు, పలువురు ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది, మెరైన్ పోలీసులు, డాగ్, బాంబ్ స్క్వాడ్స్, డ్రోన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మవారికి పండుగకై విస్తృతంగా విరాళాల సేకరణ

ఆర్థిక సహాయాన్ని అందిస్తూ దాతృత్వాన్ని చాటుకుంటున్న పట్టణ వాసులు





**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** వరాల కల్పవల్లి శ్రీ పొందూరు పైడితల్లి అమ్మవారి పండుగ నిర్వాహణకు పండుగ కమిటీ సభ్యులు విస్తృతంగా విరాళాలను సేకరిస్తున్నారు. పట్టణంలో పర్యటిస్తూ అమ్మవారి పండుగలో ప్రతీ ఒక్కరికి భాగస్వామ్యం కల్పిస్తున్నారు. పండుగ దిగ్విజయంగా జరిగేందుకు ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు తమ వంతు సహకరంగా పట్టణ వాసులు విరాళాలు అందజేశారు. ఈ సందర్భంగా పాలిశెట్టి అప్పల రాజు ,గంగా రత్నం రూ. 25 వేలు ,ఆర్టీసీ యూనియన్ జిల్లా అధ్యక్షులు , పట్టుశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు పూంద్రు రామకృష్ణ , మాజీ ఎంపీటీసీ పూంద్రు లక్ష్మీ రూ. 15 వేలు , వీటితో పాటు పలువురు దాతలు వారికి తోచినంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గత కొన్ని రోజులుగా చేపడుతున్న విరాళాల సేకరణ కార్యక్రమానికి విశేషంగా స్పందన లభిస్తుందని ,ఇదే విధంగా ప్రతీ ఒక్కరూ తమ సహకారాన్ని అందజేసి పండగ ను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు తోడ్పాటును అందించాలని పండుగ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యాలయంలో స్థానిక సర్పంచ్ రేగిడి లక్ష్మీ , రిటైర్డు ఉపాధ్యాయులు కోరుకొండ విజయ్ కుమార్ , రాంబిల్లి నాగరాజు ,అనకాపల్లి శ్రీనివాస రావు , ఉప సర్పంచ్ ,అనకాపల్లి గోవింద్ ,కాలేపు శ్రీనివాస రావు , గుంటుకు రాము , మల్లిక భుజంగ రావు ,మాసాడ భోగిరాజు , రాయిపిల్లి రాంబాబు , గిడిజాల భాస్కర రావు , అట్ల చంద్ర శేఖర్ ,అనకాపల్లి చిన్న ,గుడ్ల సాయి రాజు ,కాకర్ల సాయి తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలి - డివైఎఫ్ఐ



**బద్వేల్ మే 8 (ప్రజా జ్యోతి న్యూస్)** డీఎస్సీ అభ్యర్థులకు పరీక్ష సమయం 90 రోజులు గడువు ఇవ్వాలని జిల్లాకు ఒకే పేపర్ విధానం పెట్టాలని వయోపరిమితి 47 సంవత్సరాలు పెంచాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని తెలిపారు. గురువారం బద్వేల్ పట్టణంలోని డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఎస్కె ఆదిల్ పట్టణ నాయకులు మనోజ్ కుమార్ నరసింహాలతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ...... రాష్ట్రంలో నిరుద్యోగులు పోరాట ఫలితంగా డీఎస్సీ నోటిఫికేషన్ సాధించుకోవడం జరిగిందని అలాగే రాష్ట్రంలో నిరుద్యోగులు డీఎస్సీ నోటిఫికేషన్ కోసం సంవత్సరాల తరబడి ఎదురు చూసి ఏడు సంవత్సరాల తర్వాత ఎట్టకేలకు కూటమి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయడం పై హర్షం వ్యక్తం చేశారు. ఏడు సంవత్సరాల తర్వాత ఏలో ఓడినటువంటి నోటిఫికేషన్ లో నిరుద్యోగులు సన్నద్ధం అవ్వడానికి పరీక్షకు కనీసం 90 రోజుల సమయం లేకపోవడంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు. అలాగే వయోపరిమితి 44 సంవత్సరాలు కేటాయించడంతో ఇప్పటికే డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తూ ఉంటూ వయోభారంతో ఇబ్బంది పడుతున్నటువంటి వారికి ఇది చాలా ఇబ్బంది కలిగినటువంటి విషయం అన్నారు. ఒక రాష్ట్రంలో తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం 47 సంవత్సరాలకు ప్రభుత్వ ఉద్యోగులకు సన్నద్ధ మవడానికి వయోపరిమితి పెంచిందని రాష్ట్ర ప్రభుత్వం కూడా 47 సంవత్సరాల వరకు అవకాశం కల్పించాలని కోరుచున్నామన్నారు. అంతేకాకుండా నార్మలైజేషన్ రద్దుచేసి జిల్లాకు ఒకే పేపర్ నిర్వహించాలని అన్నారు అదేవిధంగా ఓపెన్ డిగ్రీలో పాస్ అయిన వారికి కూడా అవకాశం కల్పించాలని గ్రామీణ ప్రాంతాలలో మధ్యతరగతి ప్రజలు రెగ్యులర్ పరీక్షలు రాయాలంటే ఇబ్బంది పడే సందర్భంలో పనులు చేసుకుంటూ విద్యను సాగించడం లో ఓపెన్ చదవడం జరిగిందని ఇప్పుడు డీఎస్సీ నోటిఫికేషన్ లో ఓపెన్ వారికి అర్హతలు లేవని చెప్పడం దారుణం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం టెక్నికల్ సమస్యలను త్వరగా పరిష్కరించాలని మన రాష్ట్రంలో కూడా 47 సంవత్సరాల వరకు వయోపరిమితి పెంచాలని ఒకే పేపర్ జిల్లా అంతట నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో డీఎస్సీ అభ్యర్థులతో కలిసి ఆందోళన పోరాటాలు చేపడతామని వారు హెచ్చరించారు.

# యెహెూవాను సన్నుతించుము ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకము





**వీరవాసరం మే 8 ప్రజాజ్యోతి న్యూస్ :** నా ప్రాణమా యెహెూవాను సన్నుతించుము ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకము అని మాజీ శిశు సంక్షేమ శాఖ మంత్రి పీతల సుజాత తెలియజేశారు. పశ్చిమగోదావరి జిల్లా వీరవాసరం మండలం, జొన్నల పాలెం 2 నువుదూరు ప్యారిస్ నందు రూపాంతర దేవాలయము ఉద్యోగస్తులు, గ్రామస్తులు ఏకమై కృతజ్ఞతా కూటములను ఏర్పాటు చేశారు. ఈనెల 8 9 10వ తారీకు వరకు ఈ కూటములు దేవునికి మహిమార్థమై జరగనున్నాయి. కాగా ఈ కూటములు ప్రారంభం రోజున గురువారం ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, ఏపీ వినియోగదారుల పరిరక్షణ మండలి చైర్మన్ పీతల సుజాత హాజరయ్యారు. బహిరంగ సభల కూటములలో ఎనిమిదవ తేదీ రాత్రి రెవరెండ్ దాసరి లాజరస్, 9వ తేదీ రాత్రి రెవరెండ్ ఏ కృష్ణా ఫర్, పదవ తేదీ రాత్రి నపుంసకులలో భారతదేశ మొట్టమొదటి ఇవాంజెలిస్ట్ డాక్టర్ కె అంజలి వాక్యమును ప్రసంగిస్తారని సంఘ పెద్దలు తెలియజేశారు. ఈ సందర్భంగా పీతల సుజాత మాట్లాడుతూ దేవునికి మహిమార్థమై ఏర్పాటు చేసిన ఇలాంటి బహిరంగ సభలలో పాల్గొనడం, అలాగే సంఘస్తులు నన్ను ఆహ్వానించడం పట్ల నాకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని అందుకు దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లిస్తున్నానని అన్నారు. ఈ సభలలో పాల్గొనే భక్తులు ఏసుప్రభుకి మహిమ ఘనత ప్రభావములు కలుగు లాగున ఆయనను కీర్తనలతోనూ ఆరాధన తోనూ ఆరాధించి దేవునికి మహిమ అర్థమే ఈ సభలను జరిగించాలని సంఘస్తులను కోరుతున్నానని అన్నారు. అయితే ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి పీతల సుజాతను, రాయి కూతురు గ్రామ సర్పంచ్ భర్త, గ్రామ ప్రముఖులు, మంచి పేరుగాంచిన విద్యావేత్త అయినటువంటి గెడ్డం భాస్కరరావును, గ్రామస్తులు, సంఘ పెద్దలు అందరూ ఏకమై ఇరువురిని ఘనంగా సన్మానించారు. ఈ సభలలో పగటివేల రెవరెండ్ పి జయరాజు, రెవరెండ్ బి జయరాజు, రెవరెండ్ గోనుమండ జయ శేఖర్ బాబు, రెవ. డి స్టీఫెన్, రెవరెండ్ పొనుకు విజయకుమార్ రిటైర్డ్ ఏఎస్ఐ, రెవరెండ్ పొనుకు మీలాంగ్టన్, రెవరెండ్ వాగిరి పోలాస్ శ్యాంప్రసాద్, రెవరెండ్ పి ఝాన్సీ, రెవరెండ్ ప్రకాష్ రాజు, సాదె కేజియమ్మ, బి ఎం వి కుమార్, ఆర్ కృష్ణ ఫర్ ప్రసంగిస్తారని తెలియజేశారు. అలాగే ఈ సభలకు ప్రేమతో ఆహ్వానించువారు నవుదూరు ప్యారిస్ గురుమండల అధ్యక్షులు రెవరెండ్ ఎం నవీన్ కుమార్, సంఘ కాపరి రొక్కం సుందర్ కుమార్, సంగీత విధ్వంసులు గాతల జాన్ మిల్టన్, దేవుని మహిమార్థమై ఈ సభలను జరిగించు వారు బత్తుల సువర్ణ కుమార్ ట్రెజరర్, పొనుకు సుభాకర్ అసిస్టెంట్ ట్రెజరర్, బత్తుల రాజబాబు పిసిసి, విప్పర్తి పురుషోత్తం, వాగిరి రాజభూషణం, స్త్రీల సమాజం వారు, సంఘ పెద్దలు సండే స్కూల్ పిల్లలు, తదితరులు ఉన్నారు.

# డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చెయ్యాలి...

భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ

విజయనగరం జిల్లా కన్వీనింగ్ కమిటీ...







**విజయనగరం జిల్లా, ప్రజాజ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలని, వయోపరి మితి 47 సంవత్సరాలు పెంచాలని, జిల్లాకు ఒకే పేపర్ విధానం ఉండాలని, పరీక్షలు కు 90 రోజులకు గడువు ఇవ్వాలని కోట జంక్షన్ వద్ద నిరసన తెలియజేసి మానవహారం చేయడం జరిగింది. డీఎస్సీ అభ్యర్థులకు పరీక్ష సమయం 90 రోజులు గడువు ఇవ్వాలని, జిల్లాకు ఒక పేపర్ విధానం పెట్టాలని, వయోపరిమితి 47 పెంచాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కోట జంక్షన్ వద్ద నిరసన కార్యక్రమం అనంతరం మానవహారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ సిహెచ్ హరీష్ మాట్లాడుతూరాష్ట్రంలో నిరుద్యోగులు పోరాటపర్తితంగా డీఎస్సీ నోటిఫికేషన్ సాధించుకోవడం జరిగిందని అలాగె రాష్ట్రంలో నిరుద్యోగులు డీఎస్సీ నోటిఫికేషన్ కోసం సంవత్సరాల తరబడి ఎదురు చూసి ఏడు సంవత్సరాల తర్వాత ఎట్టకేలకు కూటమి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయడం హర్షం వ్యక్తం చేశారు ఏడు సంవత్సరాల తర్వాత ఏలోఓడినటువంటి నోటిఫికేషన్ లో నిరుద్యోగులు సన్నద్ధం అవ్వడానికి పరీక్షకు కనీసం 90 రోజులను సమయం లేకపోవడంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు అన్నారు. అలాగే వయోపరిమితి 44 సంవత్సరాల కేటాయించడంతో ఇప్పటికే డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తూ ఉంటూ వయోభారంతో ఇబ్బంది పడుతున్నటువంటి వారికి ఇది చాలా ఇబ్బంది కలిగినటువంటి విషయం అన్నారు. ఒక రాష్ట్రం తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం 47 సంవత్సరాలకు ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధమవడానికి వయోపరిమితి పెంచిందని రాష్ట్ర ప్రభుత్వం గుణ 47 సంవత్సరాలకు వరకు అవకాశం కల్పించాలని కోరుతున్నామన్నారు. అంతేకాకుండా నార్మలైజేషన్ రద్దుచేసి జిల్లాకు ఒకే పేపర్ నిర్వహించాలని అన్నారు. అదేవిధంగా ఓపెన్ డిగ్రీలో పాస్ అయిన వారిగున అవకాశం కల్పించాలని గ్రామీణ ప్రాంతాలలో మధ్యతరగతి ప్రజలు రెగ్యులర్ పరీక్షలు రాయాలంటే ఇబ్బంది పడే సందర్భంలో పనులు చేసుకుంటూ విద్యను సాగించకరంలో ఓపెన్ చదవడం జరిగిందని ఇప్పుడు డీఎస్సీ నోటిఫికేషన్ లో ఓపెన్ వారికి అర్హతలు లేదా అని చెప్పడం దారుణం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం టెక్నికల్ సమస్యలను త్వరగా పరిష్కరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో రాము,బాను, ఈశ్వర్ రావు, డీఎస్సీ అభ్యర్థులు పాల్గొన్నారు....

# గంగ జాతర ఏర్పాట్లపై చిత్తూరులో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించిన జిల్లా పోలీసులు.

**మే 8,(ప్రజా జ్యోతి)చిత్తూరు జిల్లా ప్రతినిధి** రాబోయే గంగ జాతరలను విజయవంతంగా నిర్వహించేందుకు చిత్తూరు జిల్లాలో ముందస్తు ఏర్పాట్లకు సంబంధించి అధికారులు సమాయత్తమవుతున్నారు.ఈ క్రమంలో జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ ఎస్. ఆర్.రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో జాతర ఏర్పాట్లపై పలు విభాగాల మధ్య సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో చిత్తూరు పట్టణంలోని 11 ప్రాంతాలకు చెందిన జాతర కమిటీ సభ్యులు, అలాగే రెవిన్యూ, ఫైర్, ఎక్సైజ్, ఆర్టీసీ, మెడికల్ %డ% హెల్త్ డిపార్ట్‌మెంట్లు పాల్గొన్నాయి.జాతర సమయంలో పౌరులు, కమిటీలు, మరియు వివిధ శాఖలు పాటించాల్సిన నియమాలు, జాగ్రత్తలు, బాధ్యతలపై చర్చించడం జరిగిందని అడిషనల్ ఎస్పీ తెలిపారు.

ఈ సందర్భముగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ

గంగ జాతరకు వేలాది మంది భక్తులు హాజరవుతారు. వారంతా భద్రంగా, సురక్షితంగా జాతరను ఆస్వాదించాలంటే, ప్రతి శాఖ సమర్థవంతంగా పనిచేయాలి. పోలీసు, రెవెన్యూ, హెల్త్, ఫైర్, ఆర్టీసీ, ఎక్సైజ్, జాతర కమిటీల మధ్య సమన్వయం అత్యంత అవసరం," అని తెలిపారు.

అలాగే, జాతర సందర్భంగా తీసుకోవాల్సిన ప్రధాన జాగ్రత్తలను కూడా స్పష్టంగా తెలియజేశారు.

జాతరకు వచ్చే భక్తులకు అవసరమైన మౌలిక వసతులు ముందుగానే సిద్ధం చేయాలి.

ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండాలి.

మహిళలు, వృద్ధులు, పిల్లలకు సురక్షితమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలి.



ఎటువంటి అపశ్రుతులు లేకుండా ప్రతి సంఘటనపై నిఘా ఉంచేందుకు ప్రత్యేక నిఘా బృందాలు ఏర్పాటు చేయాలి.

జాతర ప్రాంతాల్లో మద్యం అమ్మకాలు పూర్తిగా నిషేధించాలని, ఎక్సైజ్ శాఖ బలంగా పర్యవేక్షించాలని సూచించారు.

మెడికల్, హెల్త్ శాఖలు హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలి. అత్యవసర సేవలకు యాంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ఈ సమావేశంలో చిత్తూరు డీఎస్పీ సాయినాథ్, పట్టణ సీఐలు మహేశ్వర, నెట్టికంటయ్య, తాలూకా ఎస్ఐ మల్లికార్జున, మహిళా ఎస్ఐ శ్ర నాగ సౌజన్య, ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీనివాస్, ఫైర్ ఆఫీసర్ కరుణాకర్, ఆర్టీసీ డిపో మేనేజర్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించిన పార్టీ టీడిపి





### టీడిపి క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఎమ్మెల్యే కూన రవికుమార్

**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్:** దేశ రాజకీయాల్లోనే కార్యకర్తలకు సముచిత స్థానం పార్టీ ఏదైనా ఉంది అంటే అది తెలుగుదేశం పార్టీ అని ఆమదాలవలస నియోజకవర్గం ఎమ్మెల్యే , రాష్ట్ర పి. యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ అన్నారు.ఆమదాలవలస పట్టణం మెట్టక్కివలస వార్డులలో తెలుగుదేశం పార్టీ క్రియాశీల సభ్యత్వం పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న వారి ఇంటింటికి వెళ్లి సభ్యత్వం కార్డులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనలో సంక్షేమ పథకాలు అందుతున్నావా లేవా అని ఆరా తీశారు. అంతేకాకుండా అభివృద్ధి పనులు అద్భుతంగా జరుగుతున్నాయని చెప్పారు. ఈ క్రమంలో రోడ్డు మీద పకోడీ వ్యాపారం చేసుకుంటున్న వ్యక్తి దగ్గరికి వెళ్లి చంద్రన్న పాలనపై ఆరాతీసి తన వద్దనున్న పకోడీ మొత్తాన్ని కొని కార్యకర్తలకు పంచిపెట్టారు. చంద్రబాబు నాయుడు పాలన లో ప్రజలు సంతోషంగా ఉన్నారని , నేడు ఇంటింటికి తిరుగుతున్న సమయంలో ప్రజల కళ్ళల్లో కనిపిస్తున్న ఆనందమే నిదర్శనమని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో సభ్యత్వాలు నమోదు అయ్యాయని , ప్రజలకు చంద్రబాబు నాయుడు పైన విశ్వాసం తో నేడు అధిక సంఖ్యలో సభ్యత్వాలు పొందుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెట్టెక్కివలస మూడు వార్డుల్లో ఇంచార్జ్ ఎన్ని శ్రీదేవి బరాటం వైకుంఠ రావు ధర్మారావు జగన్నాథం అన్నపు కృష్ణ కాంత్ బమ్మిడి రాజేందర్ నాగాల మురళి రాజు ,రాచకొండ రాజు కనిమట్ట అశోక్ ,టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా యండల మల్లికార్జునుని 72 వ వార్షికోత్సవం



**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ :** కలియుగ ఆరాధ్య దైవం ,అఖిలాంధ్ర కోటి బ్రహ్మాండ నాయకుడు యండల మల్లిఖార్జున స్వామివారి 72 వ వార్షికోత్సవం వేడుకలు మండలం బెర్రి శాస్త్రులు పేట గ్రామంలో వెలసియున్న గురువారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా వేకువజాము నుండి ఆలయ అర్చకులు మీగడ కృష్ణా రావు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు , పూజలు చేశారు. వార్షికోత్సవం లో భాగంగా లంక ఆదినారాయణ , శారద దంపతులు , ముండేటి గోవింద రాజు , తార కేశ్వరి దంపతులచే స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కల్యాణాన్ని వీక్షించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా స్వామి దర్శనం చేసుకుని అనంతరం కల్యాణాన్ని వీక్షించారు. అనంతరం ఆలయ ప్రాంగణం వద్ద అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గ్రామస్తులతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు తరలివచ్చి స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మ కర్త కుటుంబీకులు ,పాత్రికేయులు సనపల రాజు ,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థిని అభినందించిన యువనాయకులు రాజీవ్ కృష్ణ



**తూ.గో.జిల్లా, తాళ్లపూడి మండలం,మే8, ప్రజా జ్యోతి న్యూస్** మద్దూరు గ్రామానికి చెందిన టి.సాయి ఎంపీసీ మ్యాథమెటిక్స్ లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించినందుకు చాలా సంతోషంగా ఉందని తెలుగుదేశం యువ నాయకులు ఎస్.రాజీవ్ కృష్ణ అన్నారు గురువారం ఆయన క్యాంప్ ఆఫీసులో విద్యార్థిని సన్మానించి అభినందించడం జరిగినది అంతేకాకుండా త్వరలో దేశంలోనే అత్యుత్తమ కాలేజీలో సీటు సాధించబోతున్నందుకు ఆనందంగా ఉందన్నారు. పేద కుటుంబానికి చెందిన ఈ విద్యార్థి ఎంతో కష్టపడి ప్రతిరోజు మద్దూరు నుండి సమీశ్ర గూడెం లో ఉన్న కాలేజ్ కి సైకిల్ పై వెళ్లి ఎంతో శ్రద్ధగా చదివి ఈ ర్యాంకు సంపాదించారని ఈ ర్యాంకు సాధించినందుకు నిండు మనసుతో ఆశీర్వదిస్తున్నానని అన్నారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి నియోజవర్గానికి మంచి పేరు తీసుకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు అంతేకాకుండా తనవంతుగా విద్యార్థి చదువుకు అవసరమైన వనరులు సమకూరుస్తానని రాజీవ్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఇమ్మని శంకరం, తల్లిదండ్రులు,గ్రామ పెద్దలు, నాయకులు తల్లిదండ్రులు విద్యార్థిని అభినందించిన వారిలో ఉన్నారు

## కొత్త రేషన్ కార్డులపై మార్గదర్శకాలు జారి చేసిన పౌరసరఫరాల అధికారి






**నందిగామ మే 08 – ప్రజాజ్యోతి** నూతన రేషన్ కార్డు దారులుకు సచివాలయం పరిధిలోని సిబ్బందికి జిల్లా పౌర సరఫరాల అధికారి పాపారావు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.నందిగామ పట్టణంలోని అశోక నగర్ సచివాలయం పరిధిలోని నూతన కార్డు దారులు మరియు రైస్ కార్డు లకు సంబంధించిన వివరాలను పరిశీలించి సిబ్బందికి తదితర సూచనలు తెలిపినా జిల్లా పౌర సరఫరాల అధికారి పాపారావు తెలియచేసినారు. ఈ కార్యాక్రమం లో జిల్లా పౌర సరఫరాల అధికారి పాపారావు పీ డీ ఎస్ డీటీ రామూర్తి రెడ్డీ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మంచిని కాపాడటానికి, శ్రీకృష్ణ పరమాత్ముడు అవతరించారు

ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్య తంగిరాల సౌమ్య





**చందర్లపాడు, మే 08 – ప్రజాజ్యోతి** ధర్మ సంస్థాపనార్థం శ్రీ మహావిష్ణువు దశావతారాలలో ఎనిమిదవది శ్రీకృష్ణ అవతారం, మనకు మార్గదర్శి శ్రీకృష్ణ పరమాత్ముడుఅని ఎమ్మెల్యే సౌమ్య పేర్కొన్నారు.చందర్లపాడు మండల పరిధిలోని పాత బెల్లంకొండ వారి పాలెం గ్రామం నందు గురువారం శ్రీకృష్ణుని విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి మరియు కూటమినేతలతో కలిసి ఎమ్మెల్యే సౌమ్య పాల్గొన్నారు సందర్భంగా ఆమె మాట్లాడుతూ దైవమై రక్షిస్తూ, గురువులా నేర్పిస్తూ, స్నేహితుడై వెన్నంటి నిలుస్తున్న నందగోపాలుని ఆశీస్సులతో ప్రజలంతా ఆనందమయ జీవితం గడపాలని ఆ శ్రీకృష్ణ భగవానుడు మీ కుటుంబాన్ని ఆనందంతో, ఆరోగ్యంతో, ఐశ్వర్యంతో ఆశీర్వదించాలి. గీతాసారంతో జీవితసారం చెప్పిన శ్రీకృష్ణ పరమాత్ముడిని స్మరించుకోవడం అంటే మన కర్తవ్యాన్ని మనం గుర్తుచేసుకుని ముందుకు సాగడమేఅని తెలియజేశారు.ఏ విషయంలో అయినా మనకు స్ఫూర్తినిచ్చే శ్రీ కృష్ణ తత్వాన్ని సరిగ్గా అర్థం చేసుకుంటే ప్రతి అంశంలో మనం విజయం సాధించవచ్చు.కృపా, కటాక్షం రాష్ట్రంపై సదా ఉండాలని వేడుకుంటున్నట్లు తెలియజేశారు.

## రోడ్డు ఇలా.. ప్రయాణం ఎలా



**కంచికచర్ల, మే 08 – ప్రజా జ్యోతి** కంచికచర్ల మండల పరిధిలోని గండేపల్లి నుంచి కీసర వెళ్లే రహదారి మధ్యలో భారీ గుంత ఏర్పడింది. మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి గుంతలోకి భారీగా వర్షపు నీరు వచ్చి చేరింది. దీంతో ఈ మార్గం గుండా వెళ్లే వాహనదారులు, పాదాచారులు, గర్భిణీ స్త్రీలను తీసుకెళ్లి ఆటోలు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కనీసం గుంతనైనా పూడ్చాలని ప్రమాదాలను నివారించాలని రహదారుల మధ్య వెళ్లేవారు స్థానికుల కోరారు.

## నూతనగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన 8అడుగుల శ్రీదత్త వేంకటేశ్వరస్వామి నూతన విగ్రహ ప్రతిష్ట

**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ మే 8** ఏలూరు జిల్లా పోలవరం మండలం నూతనగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీదత్త వేంకటేశ్వరస్వామి నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం గురువారం ఆలయ నిర్వహకులు వే పకాయల. వెంకన్నబాబు, దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా వేద పండితులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గణపతి హెూమం, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భారీ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలవరం మండలంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం...



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండల పరిధిలోని మారేళ్ళ గ్రామంలోని స్థానికంగా ఉన్న పంచాయతీ కార్యాలయంలో పత్తికొండ ఎమ్మెల్యే కెయి శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు తుగ్గలి మండల టీడీపీ కన్వీనర్ ఆర్ తిరుపాలు నాయుడు ఆద్వర్యంలో స్థానిక గ్రామ టీడీపీ నాయకులు సమక్షంలో కర్నూల్ జిల్లా సుశీల నేత్రాలయ వారి సౌజన్యంలో గ్రామ ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ ఆర్ తిరుపాలు నాయుడు మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు కంటి సమస్యలతో బాధ పడే వారికి పత్తికొండ ఎమ్మెల్యే కెయి శ్యామ్ కుమార్ నిర్వహణలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం సంతోషంగా ఉన్నదని,ఇందుకు మారెల్లా చుట్టూ ప్రక్కల ఉన్న గ్రామాల ప్రజలు యువత వచ్చి అనుభవమైన వైదులచేత కంటి పరీక్షలు చేయించుకోవడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తోట చంద్ర శేఖర్,జయంతి,టీడీపీ సీనియర్ నాయకులు ఎద్దుల దొడ్డి శ్రీనివాసులు గౌడ్, మారేళ్ళ మాజీ ఎంపీటీసీ సభ్యులు ఈ వెంకట రాముడు,గ్రామ టీడీపీ సీనియర్ నాయకులు దేవరింటి వెంకటరాముడు,ధనుంజయ,మద్దయ్య, మొర్రి శంకర్,బల్లె కిట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలి



**ప్రజా జ్యోతి తుగ్గలి** అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల ద్వారా రైతులు రూ 20 వేలు ఆర్థిక సహాయం పొందేందుకు రైతులు సంబంధిత రైతు సేవ కేంద్రంలో దరఖాస్తులు చేసుకోవాలని తహసిల్దార్ రమాదేవి, వ్యవసాయ అధికారి పవన్ కుమార్ లు తెలిపారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో విఆర్వోలు, ఏఈఓ లు, ఎంపీఈవోలు, సచివాలయం అగ్రికల్చర్ సహాయకులతో సమావేశం జరిగింది. సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం కొరకు రైతులు ఆధార్ కార్డు, వన్ బి, అడంగల్ జిరాక్స్ పత్రాలను సంబంధిత రైతు సేవా కేంద్రం నందు ఇచ్చి తమ పేర్లు నమోదు చేయించుకోవాలని వారు తెలిపారు. అలాగే కౌలుదారులు కూడా సంబంధిత రైతు సేవ కేంద్రాల్లో కౌలు రైతు కార్డులను పొందాలని తెలిపారు. త్వరలోనే కౌలు కార్డులపై సచివాలయాల్లో మీటింగ్లు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. అందువల్ల రైతులు అవకాశాల్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు

## గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న బాపట్ల కలెక్టర్ ..

**రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదులో జిల్లా అగ్రగామిగా నిలిపినందుకు ప్రశంసలు..**



**బాపట్ల, మే 8 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి బాపట్లలో చేపడుతున్న సేవలను ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రశంసించారు. సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోనే బాపట్ల జిల్లాను అగ్రగామిగా నిలిపినందుకు బాపట్ల జిల్లా కలెక్టర్ కలెక్టర్ జె వెంకట మురళి కి అవార్డు, పతకాన్ని ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రదానం చేశారు. గురువారం ఏపీ రాజభవన్ లో గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ వెంకట మురళి అవార్డును అందుకున్నారు. గడిచిన ఏడాది కాలంలో బాపట్ల జిల్లాలో 1,200 మందిని రెడ్ క్రాస్ సభ్యులుగా చేర్పించారు. జిల్లాకు 12 లక్షలు సొమ్మును సభ్యత్వ నమోదుతో రెడ్ క్రాస్ సంస్థకు ఆర్థిక వనరులను పెంచారు. అలాగే వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడాన్ని గవర్నర్ ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవల కృష్ణానది వరద విపత్తు సమయంలోనూ బాపట్ల జిల్లాలో ఎలాంటి ప్రాణ హాని జరగకుండా ముందస్తు ప్రణాళికతో జాగ్రత్త చర్యలు తీసుకున్నారని ప్రశంసించారు. ఆ సమయంలో ప్రజలకు విశేషంగా సేవలందించినందుకు జిల్లా కలెక్టర్ ను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో జిల్లా నుంచి రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నారాయణ భట్టు, తదితరులు పాల్గొన్నారు.

## మాక్ డ్రిల్ పై ప్రజలకు అవగాహన కల్పించిన అధికారులు



**తూ.గో.జిల్లా, తాళ్లపూడి మండలం, మే8, ప్రజాజ్యోతిన్యూస్** కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి బస్టాండ్ వద్ద ఆపరేషన్ సింధూర్ పై ప్రజలకు అవగాహన కల్పించిన మండల అధికారులు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ ఇటీవల భారత భూ భాగంలో పెహ్లగం ప్రాంతంలో పాకిస్తాన్ కు చెందిన ఉగ్రవాదుల దాడుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన "ఆపరేషన్ సింధూర్" నేపథ్యంలో యుద్ధ పరిస్థితులు సమయంలో ప్రజలు ఎలా స్పందించాలి, ఎటువంటి ఇబ్బందులూ లేకుండా, ప్రాణ నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవడం పై అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశ్యం ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రయత్నం చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం పరిస్థితుల దృష్ట్యా ఎప్పటికప్పుడు సూచనలను చేస్తూ అప్రమత్తం చెయ్యడం జరుగుతుందని, బాధ్యత కలిగిన పౌరులుగా మీ భాగస్వామ్యం ఎంతో కీలకం అన్నారు. అంతేకాకుండా ఆకాశంలో మెరుపులు కనిపిస్తే ఫోటోలు గాని వీడియోలు గాని తీయొద్దని అన్నారు. ప్రజలు వారిని వారు రక్షించు కోవడం, ఇతరులను రక్షించడంలో భాగస్వామ్యం కావాలని పిలుపు ఇచ్చారు. విపత్తు నివారణ సమయంలో స్పందించే విధంగా యుద్ధ హెచ్చరికల నేపథ్యంలో కూడా ఒక నిర్దిష్ట సమాచారం అనుసరించి ప్రజా స్పందన కలిగి ఉండాలన్నారు. సముద్ర తీరం దగ్గర ఉండడం వల్ల నావికా దళం, మరియు వైమానిక దళాల ద్వారా శత్రుదేశం మన దేశంపై దాడులు జరిపే అవకాశం ఉందన్నారు. అంతే కాకుండా మన ప్రాంతంలో అనుమానితులు గా ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీస్ లేదా రెవెన్యూ శాఖకు సమాచారం ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ మోహన భారతి, ఎస్.ఐ. టి. రామకృష్ణ, ఎంపీడీవో టీ.బీ.వి రమణ, ఏ ఎస్ ఓ. జోడాల వెంకట్ మరియు వివిధ ప్రభుత్వ శాఖ అధికారులు ప్రజలు పాల్గొన్నారు

# ఆర్ఆర్ఆర్ సౌత్ అలైన్‌మెంట్‌లో మార్పులు

**హైదరాబాద్ :** రీజినల్ రింగ్ రోడ్డు (దక్షిణ భాగం) నిర్మాణంపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. అలైన్‌మెంట్‌ను పరిశీలించిన అనంతరం? పలు మార్పులు సూచించారు. ఎటువంటి పొరపాట్లకు తావివ్వరాదని అధికారులకు స్పష్టం చేశారు.రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణ పనులను తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ నిర్ణయాలు తీసుకునే పనిలో ఉంది. తాజాగా ముఖ్యమంత్రి రెడ్డి?ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం నిర్మాణ పనులపై సమీక్షించారు. అధికారులకు కీలక సూచనలు చేశారు.తెలంగాణలో వచ్చే 50 ఏళ్ల అవసరాలకు తగినట్లుగా రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్ల నిర్మాణం ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇతర రహదారుల నిర్మాణం, జంక్షన్లు, వాటి మధ్య అనుసంధానత ఉండాలని సూచించారు. ఆర్ఆర్ఆర్ (దక్షిణ భాగం) కు సంబంధించిన అలైన్‌మెంట్‌ను పరిశీలించిన అనంతరం?.. పలు మార్పులు సూచించారు.


ఆర్ఆర్ఆర్(సౌత్) పనులు – సీఎం కీలక సూచనలు:

ఆర్ఆర్ఆర్ (దక్షిణ భాగం)కు సంబంధించిన అలైన్‌మెంట్‌కు సంబంధించి అటవీ ప్రాంతం, జల వనరులు, మండల కేంద్రాలు, గ్రామాల విషయంలో ముందుగానే లైడర్ సర్వే చేపట్టాలని ఆదేశించారు.అలైన్‌మెంట్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎటువంటి పొరపాట్లకు తావివ్వరాదని స్పష్టం చేశారు.శాటిలైట్ టౌన్‌షిప్‌లు, పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు అనుగుణంగా రేడియల్ రోడ్లకు రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకు అనుసంధానం చేసే రేడియల్ రోడ్ల నిర్మాణం ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు.హైదరాబాద్ నుంచి వెళ్లే జాతీయ, రాష్ట్ర రహదారులు ఆర్ఆర్ఆర్ వెలుపలికి వెళ్లే ప్రాంతంలో తగు రీతిలో ట్రంపెట్స్ నిర్మించాలి. ఎటువంటి గందరగోళానికి తావులేకుండా, ట్రాఫిక్ సిగ్నల్స్ లేకుండా దాటేలా చూడాలని దిశానిర్దేశం చేశారు.హైదరాబాద్ – శ్రీశైలం జాతీయ రహదారిలో ఎలివేటెడ్ కారిడార్, నూతన అలైన్‌మెంట్‌కు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు. రాజీవ్ రహదారికి ప్రత్యామ్నాయంగా ఓఆర్ఆర్ నుంచి మంచిర్యాల వరకు నూతన రహదారి నిర్మాణానికి సంబంధించి ప్రత్యామ్నాయ అలైన్‌మెంట్‌ను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఆ మార్గంలో పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలను పరిశీలించాలన్నారు. ఈ నూతన రహదారులకు సంబంధించి జాతీయ రహదారుల శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు.తెలంగాణకు మరో మణిహారంగా రీజినల్ రింగు రోడ్డు ప్రాజెక్టు నిలవనుంది. ఆర్ఆర్ఆర్‌ను 348 కిలోమీటర్ల పొడవున రెండు భాగాలుగా (ఉత్తర, దక్షిణ) నిర్మించనున్నారు. దీనికి పది వేల ఎకరాల వరకు భూసేకరణ చేపట్టాల్సి ఉంటుంది. ఇప్పటికే ఈ ప్రక్రియ కూడా షురూ అయింది.రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగంలో భూసేకరణతో పాటు ఇతర ప్రాథమిక ప్రక్రియలు మొదలయ్యాయి. మొత్తం ఐదు ప్యాకేజీల్లో చేపడుతున్నారు. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల మీదుగా దీన్ని నిర్మించనున్నారు. ప్రధానంగా ఔటర్ రింగ్ రోడ్డు తోపాటు.. జాతీయ రహదారులు, ఇతర జిల్లా కేంద్రాలకు వెళ్లే మార్గాలను దృష్టిలో పెట్టుకుని ఇంటర్‌ఛేంజ్‌లను ఏర్పాటు చేయనున్నారు. మొత్తం 11 ఇంటర్‌ఛేంజ్‌లతో పాటు టోల్‌ప్లాజాలు, రెస్టరూంలు, సర్వీసు రోడ్లు, బస్‌బేలు, ట్రక్ బేలు నిర్మించనున్నారు ఇప్పటికే పలువురు రైతులు భూసేకరణను వ్యతిరేకిస్తూ ఆందోళనలు చేస్తున్నారు. కొందరు బాధితులు ఇప్పటికే న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. వీరితో అధికారులు చర్చలు జరుపుతోంది. నష్ట పరిహారం విషయంలో చర్చలు కొలిక్కి వస్తే? ఉత్తర భాగం పనులు పూర్తిస్థాయిలో సుగమం అవుతుందని స్పష్టం చేస్తున్నారు.హైదరాబాద్‌కు చుట్టూ 60 – 70 కిలోమీటర్ల అవతల తెలంగాణలోని పలు ప్రధాన జిల్లాల మీదుగా రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని చేపడుతున్నారు. ఇక దక్షిణ భాగం 182 కిలోమీటర్ల మేర ఉంటుందనేది ప్రాథమిక అంచనా. ఇది సంగారెడ్డి నుంచి కంది,నవాబ్‌పేట, చేవెళ్ల, షాబాద్, షాద్‌నగర్, ఆమన్‌గల్, మర్రిగూడ, సంస్థాన్ నారాయణపూర్ మీదుగా చౌటుప్పల్ వరకు పొడవు విస్తరించి ఉండనుంది. ఇక్కడ కూడా భూసేకరణ విషయంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వీటిని అధిగమించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.



# గ్రామాల్లో ఎన్నికల హడావిడి

**హైదరాబాద్ :** తెలంగాణలో ఏడాదిగా ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్న గ్రామ పంచాయితీలు, మండల పరిషత్‌లకు త్వరలో ఎన్నికలు జరగనున్నాయా? అంటే అవుననే సమాధానమే ప్రభుత్వ వర్గాల నుండి వినిపిస్తోంది. ఇప్పటికే ఎన్నికల నిర్వహణకు ఆలస్యం కావడంతో త్వరలోనే ఈ ప్రక్రియను పూర్తిచేసి గ్రామాల్లో పాలకవర్గాలను ఏర్పాటుచేయాలని సర్కార్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో స్థానిక సంస్థలకు పాలకవర్గాలు లేక గ్రామాల్లో అభివృద్ధి కుంటుబడుతోంది. ఏడాదికాలంగా గ్రామ పంచాయితీల్లో ప్రత్యేక అధికారుల పాలన సాగుతోంది... అధికారంలోకి వచ్చింది మొదలు రేపు మాపు అంటూనే ఎన్నికలను వాయిదా వేస్తూ వస్తోంది కాంగ్రెస్ సర్కార్. అయితే మరో రెండునెలల్లో రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయితీలు, మండల పరిషత్ లకు ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరోసారి సిద్ధమైందంటూ ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే తెలంగాణలో కులగణన చేపట్టిన విషయం తెలిసిందే. ఈ డేటా ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని ప్రభుత్వం భావిస్తోంది. కానీ ఈ రిజర్వేషన్ల అంశం పెండింగ్ లో ఉండటంవల్లే ఎన్నికలు ఆలస్యం అవుతున్నట్లు తెలుస్తోంది. దీనిపై స్పష్టత రాగానే ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉన్నట్లు సమాచారం. జూలైలో పంచాయితీ ఎన్నికలు నిర్వహించేందుకు దిశగా ప్రభుత్వం పావులు కదుపుతున్నట్లు రాజకీయ వర్గాల సమాచారం.ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘం పంచాయితీ ఎన్నికలకు సిద్దమయ్యింది. బ్యాలెట్ బాక్సులను సమకూర్చుకుంది. ప్రభుత్వం నుండి ఆదేశాలు వెలువడగానే షెడ్యూల్ విడుదలచేసి నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. జూన్ చివర్లో లేదంటే జూలై ఆరంభంలో పంచాయితీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు. సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు కొద్దిరోజుల వ్యవధిలోనే నిర్వహించాలని రేవంత్ సర్కార్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. పంచాయితీ ఎన్నికలను ఒకే విడతలో నిర్వహించి కేవలం 15-20 రోజుల్లో ఈ ప్రాసెస్ ను పూర్తిచేయాలని... మండల, జిల్లా పరిషత్ ఎన్నికలను కూడా ఇలాగే తక్కువ సమయంంలో పూర్తిచేయాలన్నది ప్రభుత్వ ఆలోచనగా తెలుస్తోంది. ఇలా ఒకే విడతలో ఎన్నికల నిర్వహణ సాధ్యాసాధ్యాలను ఈసి పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అంతా ఒకే అయితే జూలైలో గ్రామాల్లో ఎన్నికల హడావిడి మొదలుకానుంది.



### స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు..

ఇక తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం బిల్లును ఆమోదించింది. ఈ బిల్లు ఆమోదం పొందితే.. తెలంగాణలో మొత్తం రిజర్వేషన్లు 67 శాతానికి చేరుతాయి ఇది సుప్రీంకోర్టు నిర్దేశించిన 50 శాతం పరిమితిని దాటుతుంది. అయితే ఈ బిల్లును తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్ని కోరుతోంది, తద్వారా న్యాయ సమీక్ష నుండి రక్షణ పొందే అవకాశం ఉంది. ప్రస్తుతం ఈ బిల్లు ప్రస్తుతం గవర్నర్ ఆమోదం కోసం ఎదురుచూస్తోంది. ఈ బిల్లు ఆమోదం పొందిన తర్వాత తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ బిల్లు ఆమోదం పొందితే, తెలంగాణలో బీసీలకు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం పెరుగుతుంది.తెలంగాణ రాష్ట్రంలోని 540 మండలాల పరిధిలో ఉన్న 12,966 గ్రామాలకు సర్పంచ్ ఎన్నికలు జరగనున్నాయి. అలాగే, 1,14,620 వార్డులకు పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ ఎన్నికలకు సంబంధించిన జాబితాను పంచాయతీరాజ్ శాఖ ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘానికి అందజేసింది. గత ఎన్నికల్లో 535 మండలాల్లోని 12,732 గ్రామాల్లో 1,13,152 వార్డులకు ఎన్నికలు జరిగాయి. ఈసారి అదనంగా 5 మండలాలు, 234 గ్రామాలు, 1,468 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు.

# నీళ్లు లేకుండా వరి

**హైదరాబాద్ :** వరి సాగులో హైదరాబాద్ శాస్త్రవేత్తలు అద్భుతం చేశారు. కరువును తట్టుకుని అధిక దిగుబడినిచ్చే వంగడాలను సృష్టించారు. ధన్ 100 వరి రకం 30శాతం అధిక దిగుబడినిస్తుందని రాజేంద్రనగర్ ఐఐఆర్ఆర్ తెలిపింది. ఈ పూసా రైస్ డీఎస్‌టీ1 గా చెప్పుకునే వరివంగడం కరువు, చౌడును తట్టుకుని నిలబడుతుంది. అన్నింటికంటే ఇది 20 రోజులు ముందే చేతికొస్తుందని, ఇది రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని వెల్లడించారు. ఈ మేరకు క్రిస్పర్?కాస్9 అనే జీనోమ్?ఎడిటింగ్ సాంకేతికతతో అభివృద్ధి చేసిన రెండు వరి వంగడాలను కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆవిష్కరించారు. ఇది ప్రపంచంలోనే తొలి జన్యు సవరణ వరి రకంగా పేర్కొన్నారు. వాతావరణ మార్పులు, భూతాపం తట్టుకుని అధిక దిగుబడిని ఇస్తుందని చెప్పారు. 'దేశంలో ప్రజాదరణ పొందిన సాంబ మసూరి వంగడానికి జన్యుసవరణ చేసి ధన్ 100 (కమల)' రకాన్ని అభివృద్ధి చేశాం. 'క్రిస్పర్'ను వినియోగించి సాంబ మసూరిలోని సైటోకినిన్ ఆక్సిడేస్ జన్యువుకు సవరణ చేశాం. సుమారు 3 ఏళ్లు పట్టింది. 2 ఏళ్లు వివిధ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పరీక్షలు చేశాం. ప్రస్తుతం మావద్ద ఈ రకానికి సంబంధించి మూల విత్తనాలు ఉన్నాయి. విత్తనాల విడుదలకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్నాం. 19 శాతం పెరుగుదలతోపాటు 20 రోజుల ముందే పరిపక్వతకు వచ్చింది. ఈ వరి బలమైన కాండాలను కలిగివుండటంతో కరువును తట్టుకుని నిలబడుతుంది' అని డాక్టర్ సతేంద్ర కుమార్ మంగ్రౌతియా స్పష్టం చేశారు.

బిజినెస్

# ఆ పోస్టును అస్సలు నమ్మవద్దు



టెక్నాలజీ పెరిగే కొద్దీ ప్రజలు తమ పనులను చాలా సులువుగా చేసుకోగలుగుతున్నారు. గతంలో రోజంతా కష్టబడి చేసే పనులు.. నేడు నిమిషాల మీద జరిగిపోతున్నాయి. ఇదే సమయంలో సైబర్ నేరగాళ్లు విపరీతంగా పెరిగిపోయారు. వివిధ రకాల మోసాలతో బ్యాంకు ఖాతాల్లో డబ్బులను కాజేస్తున్నారు. ముఖ్యంగా ఏటీఎంల దగ్గర అనేక రకాల మోసాలు జరుగుతున్నాయి. వాటితో జాగ్రత్తగా ఉండాలని ప్రజలను ప్రభుత్వం హెచ్చరిస్తోంది. ఇటీవల సోషల్ మీడియాలో ఓ పోస్టు వైరల్ అవుతోంది. ఏటీఎంలో బ్యాంకు డెబిట్ కార్డును పెట్టే ముందు రద్దు చేయి బటన్ ను రెండు సార్లు నొక్కితే మోసాల బారిన పడకుండా ఉండొచ్చని దాని సారాంశం. అది నిజమేనా.. దాని వెనుక ఉన్న అసలు సంగతి ఏమిటో తెలుసుకుందాం. ఏటీటఎంలో లావాదేవీలు నిర్వహించే ముందు మెషీన్ లోని రద్దు చేయి అనే బటన్ రెండు సార్లు నొక్కితే మంచిదని ఇటీవల సోషల్ మీడియలో ఓ పోస్టు వైరల్ అవుతోంది. అది రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా విడుదల చేసినట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో చాలామంది వినియోగదారులు దాన్ని నిజమనుకుంటున్నారు. ఏటీఎం వద్దకు వెళ్లినప్పుడు అలాగే చేస్తున్నారు. అసలు ఇది నిజమేనా అనే సందేహాన్ని కొందరు వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియా పోస్టు నేపథ్యంలో ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూర్ (పీఐబీ) రంగంలోకి దిగింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న పోస్టును పరిశీలించింది. అనంతరం అది నకిలీ పోస్టుగా తేల్చింది. ఏటీఎం మెషీన్ లో అలా చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని వెల్లడించింది. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆ పోస్టు చేయలేదని కూడా తేల్చి చెప్పింది. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఏటీటఎం వద్ద అపరిచితులను నమ్మవద్దని హెచ్చరించింది. టెక్నాలజీపై అవగాహన పెంచుకుని, దానికి అనుగుణంగా లావాదేవీలు నిర్వహిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపింది. ఆధునిక కాలంలో పెరిగిన సాంకేతికత తో బ్యాంకు లావాదేవీలు చాలా సులువుగా జరుగుతున్నాయి. గతంలో డబ్బులను తీసుకోవాలంటే ఉదయాన్నే బ్యాంకుకు వెళ్లాల్సి వచ్చేది. అక్కడ లైన్ లో నిలబడి మన వంతు వచ్చాక డబ్బులను తీసుకునేవాళ్లం. ఈ పని చేయడానికి దాదాపు ఒక పూట సమయం పట్టేది. కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. ప్రతి ఊరిలోనూ ఏటీటఎం లు వచ్చేశాయి. ఏ సమయంలోనైనా అక్కడకు వెళ్లి చాలా సులువుగా డబ్బులు తీసుకోవచ్చు. అయితే ఏటీఎం వద్ద అనేక మోసాలు జరుగుతున్న నేపథ్యంలో జాగ్రత్తల పేరుతో నకిలీ పోస్టులు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వాటితో కూడా చాలా జాగ్రత్తగా ఉండాలని అధికారులు చెబుతున్నారు.

## పసిడి ప్రియులకు షాక్



బులియన్ మార్కెట్‌లో బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి.. ఇటీవల గతంలో ఎన్నడూ లేని విధంగా ఆల్‌టైమ్ హైకి ఎగబాకి.. లక్ష మార్కు దాటిన విషయం తెలిసిందే.. ఆ తర్వాత పసిడి ధరలు క్రమంగా తగ్గుతూ వచ్చినట్లే వచ్చి.. మళ్లీ ఎగబాకుతున్నాయి. బులియన్ మార్కెట్‌లో బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి.. ఇటీవల గతంలో ఎన్నడూ లేని విధంగా ఆల్‌టైమ్ హైకి ఎగబాకి.. లక్ష మార్కు దాటిన విషయం తెలిసిందే.. ఆ తర్వాత పసిడి ధరలు క్రమంగా తగ్గుతూ వచ్చినట్లే వచ్చి.. మళ్లీ ఎగబాకుతున్నాయి.. వాస్తవానికి అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం.. బంగారం, వెండి ధరల్లో ఎప్పటికప్పుడు మార్పులు, చేర్పులు జరుగుతుంటాయి. ఒక్కోసారి ధరలు తగ్గితే.. మరికొన్నిసార్లు పెరుగుతుంటాయి. ప్రస్తుతం బులియన్ మార్కెట్‌లో స్వచ్ఛమైన పసిడి ధర 99వేలకు పైగా ఉంది. మే 08 2025 గురువారం ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. ధరలు స్వల్పంగా పెరిగాయి.. దేశీయంగా 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.90,760 గా ఉండగా.. 24 క్యారెట్ల పది గ్రాముల గోల్డ్ ధర రూ.99,010 గా ఉంది. వెండి కిలో ధర రూ.99,100లుగా ఉంది. పదిగ్రాముల బంగారంపై రూ.100, కిలో వెండిపై రూ.100 మేర ధర పెరిగింది. కాగా.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యత్యాసం ఉంటుంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.90,760, 24 క్యారెట్ల ధర రూ.99,010 గా ఉంది. విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.90,760, 24 క్యారెట్ల ధర రూ.99,010 గా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.90,910, 24 క్యారెట్ల ధర రూ.99,160 గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.90,760, 24 క్యారెట్ల ధర రూ.98,010 గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.90,760, 24 క్యారెట్ల రేటు రూ.99,010 గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.90,760, 24 క్యారెట్ల ధర రూ.99,010 గా ఉంది.

## కోల్ ఇండియాకు రూ.9,593 కోట్ల లాభాలు




దేశంలోనే అతిపెద్ద బొగ్గు ఉత్పత్తిదారు కోల్ ఇండియా 2024-25 మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో 12 శాతం వృద్ధితో రూ.9,593 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.8,530 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఆర్థిక సంవత్సరం 2024-25కుగాను తుది డివిడెండ్ కింద ప్రతీ ఈక్విటీ షేర్‌పై రూ.5.15 చెల్లించడానికి కోల్ ఇండియా బోర్డు నిర్ణయించింది. ఎజిఎం తర్వాత ఈ మొత్తాన్ని 30 రోజుల్లో చెల్లించనుంది. గడిచిన క్యూ4లో కంపెనీ మొత్తం వ్యయాలు రూ29,057 కోట్లకు పెరిగాయి. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.28,950 కోట్లుగా నమోదయ్యాయి. 2024-25లో మొత్తంగా 781.05 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసింది. ఇంతక్రితం 2023-24లో 773.65 మిలియన్ టన్నుల ఉత్పత్తి జరిగింది. బుధవారం ఎన్ఎస్ఇలో కోల్ ఇండియా షేర్ 1.6 శాతం పెరిగి రూ.384 వద్ద ముగిసింది.

## స్టైలిష్ లుక్‌తో స్టన్నింగ్ ఫీచర్స్‌తో రియల్ మీ ఫోన్



ఇటీవల కాలంలో యువత అధికంగా స్మార్ట్ ఫోన్స్ వాడుతున్నారు. ముఖ్యంగా భారతదేశంలో చాలా మంది బడ్జెట్ ఫ్రెండ్లీ స్మార్ట్ ఫోన్స్‌ను ఇష్టపడుతున్నారు. ఈ నేపథ్యంలో చాలా కంపెనీలు బడ్జెట్ ఫ్రెండ్లీ స్మార్ట్ ఫోన్స్ అధునాత ఫీచర్స్‌తో రిలీజ్ చేస్తున్నాయి. తాజాగా ప్రముఖ కంపెనీ రియల్ మీ సీ-75 పేరుతో అధునాతన ఫీచర్స్‌తో భారతదేశంలో కొత్త స్మార్ట్ ఫోన్‌ను రిలీజ్ చేసింది. ప్రముఖ స్మార్ట్ ఫోన్ కంపెనీ రియల్ మీ సీ-75 స్మార్ట్ ఫోన్ లాంచ్ చేయడంతో తన సీ-సిరీస్ స్మార్ట్ ఫోన్స్‌ను విస్తరించింది. సరసమైన ధరలోనే వచ్చే ఈ రియల్ మీ స్మార్ట్ ఫోన్ హెచ్‌డీ ప్లస్ డిస్ ప్లేతో వస్తుంది. అలాగే మీడియా టెక్ చిప్ సెట్ ద్వారా శక్తిని పొందుతుంది. ఈ స్మార్ట్ ఫోన్ ఆండ్రాయిడ్-15 ఆపరేటింగ్ సిస్టమ్ ఆధారంగా పని చేస్తుంది. అలాగే 6000 ఎంఏహెచ్ బ్యాటరీ ఈ స్మార్ట్ ఫోన్ ప్రత్యేకతగా ఉంటుంది. రియల్ మీ సీ-75 రెండు వేరియంట్లలో వస్తుంది. 4 జీబీ ం 128 జీబీ వేరియంట్ స్మార్ట్ ఫోన్ దర రూ.12,999గా ఉంటే 6 జీబీ ం 128 జీబీ వేరియంట్ ధర రూ. 13,999గా ఉంది. ఈ స్మార్ట్ ఫోన్ లిల్లీ వైట్, మిడ్నైట్ లిల్లీ, పర్పుల్ బ్లోసమ్ కలర్ ఆప్షన్లలో వస్తుంది. ఈ స్మార్ట్ ఫోన్ రియల్ మీ అధికారిక వెబ్‌సైట్‌తో పాటు ఫ్లిప్ కార్ట్, రిటైల్ దుకాణాల ద్వారా కొనుగోలు చేయవచ్చు. ఈ స్మార్ట్ ఫోన్ 720ఐ1604 పిక్సెల్ రిజల్యూషన్తో 6.67 అంగుళాల హెచ్‌డీ ప్లస్ ఎల్‌సీడీ డిస్ ప్లేతో వస్తుంది. 120 హెచ్‌జెడ్ వరకు రిఫ్రెష్ రేటుతో వచ్చే ఈ స్మార్ట్ ఫోన్ ఆక్టా-కోర్ మీడియాటెక్ డైమెన్సిటీ 6300 చిప్సెట్ ద్వారా శక్తిని పొందుతుంది. అలాగ ఈ ఫోన్ మెమరీను మైక్రో ఎస్‌డీ కార్డు ద్వారా 2 టీబీ వరకు విస్తరించుకోవచ్చు. ఈ స్మార్ట్ ఫోన్ హైబ్రిడ్ డ్యూయల్ సిమ్ సపోర్ట్‌తో వస్తుంది. రియల్ మీ సీ-75 స్మార్ట్ ఫోన్ 32 ఎంపీ ప్రధాన కెమెరా, 8 ఎంపీ సెల్ఫీ కెమెరాతో వస్తుంది. ఈ స్మార్ట్ ఫోన్ సైడ్-మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సార్, ఐపీ64 రేటింగ్‌తో వస్తుందిఈ స్మార్ట్ఫోన్ మిలిటరీ గ్రేడ్ సర్టిఫికేషన్‌తో వస్తుంది. 45 వాట్స్ ఫాస్ట్ ఛార్జింగ్ సపోర్ట్‌తో 6000 ఎంఏహెచ్ బ్యాటరీతో వస్తుంది.

స్పోర్ట్స్

# గిల్, బుమ్రా, పంత్ కాదు..
# టీమిండియా కెప్టెన్‌గా అతడే




ఇంగ్లండ్ పర్యటనకు ముందు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. రోహిత్ శర్మ బుధవారం తన నిర్ణయాన్ని వెల్లడించి అందరికి షాకిచ్చాడు. ఇకపై కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగనున్నట్లు హిట్‌మ్యాన్ తెలిపాడు. ఈ క్రమంలో ఇంగ్లండ్ టూర్‌కు కేవలం నెల రోజుల సమయం మాత్రమే ఉండడంతో కొత్త టెస్టు కెప్టెన్‌ను ఎంపిక చేసే పనిలో బీసీసీఐ సెలక్షన్ కమిటీ పడింది. కెప్టెన్సీ రేసులో స్టార్ ప్లేయర్లు శుబ్‌మన్ గిల్, రిషబ్ పంత్, జస్ప్రీత్ బుమ్రా ఉన్నారు. ప్రస్తుతం బుమ్రా.. టీమిండియా టెస్ట్ వైస్ కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. కానీ గాయాల బెడద, వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా అతన్ని ఈ కెప్టెన్స్ రేసు నుంచి గ్రూప్ నుంచి తప్పించే యోచనలో బీసీసీఐ ఉన్నట్లు వినికిడి. తాజాగా ఈ జాబితాలోకి కేఎల్ రాహుల్ చేరినట్లు సమాచారం. కెప్టెన్‌గా తక్కువ అనుభవం ఉన్న గిల్, పంత్ కంటే సీనియర్ ప్లేయర్ అయిన రాహుల్‌కు పగ్గాలు అప్పగిస్తే బెటర్ అని సెలక్టర్లు భావిస్తున్నట్లు అజిత్ అగార్కర్ అండ్ కో భావిస్తున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా ఇంగ్లండ్ సిరీస్ తర్వాత పూర్తి స్థాయి కెప్టెన్‌ను నియమించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

**కెప్టెన్‌గా రాహుల్..**

టెస్టు కెప్టెన్సీ పరంగా కేఎల్ రాహుల్‌కు అనుభవం ఉంది. గతంలో మూడు సార్లు టీమిండియాకు రాయల్ నాయకత్వం వహించాడు. 2022లో అతడి సారథ్యంలోనే బంగ్లాదేశ్‌తో రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను భారత్ సొంతం చేసుకుంది. అదేవిధంగా దక్షిణాఫ్రికాతో జరిగిన ఓ టెస్టు మ్యాచ్‌లో కూడా రాహుల్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. అయితే ఆ మ్యాచ్‌లో టీమిండియా 7 వికెట్ల తేడాతో ఓటమి పాలైంది. ఇంగ్లండ్‌లో వ్యక్తిగత గణాంకాల పరంగా కూడా రాహుల్‌కు మంచి రికార్డు ఉంది. ఇంగ్లండ్ గడ్డపై ఈ వికెట్ కీపర్ ఈ కీపర్-బ్యాటర్ 9 మ్యాచ్‌ల్లో 614 పరుగులు చేశాడు. ఈ టెస్టు పర్యటనకు బీసీసీఐ భారత జట్టును మే రెండో వారంలో ప్రకటించే అవకాశముంది.జ

## మిస్టరీ స్పిన్నర్‌కు భారీ షాక్..
## ఏకంగా 25 శాతం జరిమానా..!




కోల్‌కతా నైట్ రైడర్స్ మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి కి భారీ షాక్. అతడికి మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత పడింది. చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్‌లో వరుణ్ ఐపీఎల్ కోడ్ ఉల్లంఘించడమే అందుకు కారణం. అసలు ఏం జరిగిందంటే.. ఈడెన్ గార్డెన్స్‌లో సీఎస్కే హిట్టర్ డెవాల్డ్ బ్రెవిస్‌ను వరుణ్ ఔట్ చేశాడు. ఆ తర్వాత బ్రెవిస్ వైపు చూస్తూ.. కుడిచేతి చూపుడు వేలిని తిప్పుతూ సెలబ్రేట్ చేసుకున్నాడు. అయితే.. అతడి చర్యను తప్పుపట్టిన రిఫరీ ఐపీఎల్ క్రమశిక్షణ కమిటీకి ఫిర్యాదు చేశాడు. ఈ విషయంపై కోల్‌కతా స్పిన్నర్‌ను ప్రశ్నించగా అతడు తన నేరాన్ని అంగీకరించాడు. దాంతో, లెవల్ 1 తప్పిదంగా గుర్తించిన కమిటీ వరుణ్‌పై కఠిన చర్యలు తీసుకుంది. మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానా విధించడమే కాకుండా ఒక డీమెరిట్ పాయింట్‌ను కూడా కేటాయించింది.

## పీసీబీకి చావు దెబ్బ!
## రావల్పిండి స్టేడియంపై డ్రోన్ దాడి?..



పహల్గామ్ ఉగ్రదాడికి బదులిచ్చేందుకు భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోంది. మంగళవారం అర్ధరాత్రి తర్వాత భారత సైన్యం ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా మెరుపు దాడులు చేసిన విషయం విదితమే. ఈ క్రమంలో పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలు ధ్వంసమయ్యాయి. ఇందుకు బదులుగా పాకిస్తాన్ సరిహద్దుల వెంట కాల్పులకు తెగబడటంతో పాటు.. మిస్సైళ్లతో దాడికి దిగింది. ఇందుకు భారత సైన్యం ధీటుగా బదులిస్తోంది. యాంటీ మిస్సైల్ స్టిసమ్‌తో గాల్లోనే పాక్ క్షిపణులను పేల్చివేసింది. ఇందులో భాగంగా లాహోర్, రావల్పిండిలోని పాక్ సైనిక స్థావరాలపై దాడులు చేస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో రావల్పిండి క్రికెట్ స్టేడియం సమీపంలో భారత్ డ్రోన్ అటాక్ జరిగినట్లు తెలుస్తోంది. మైదానానికి దగ్గర్లోనే దాడి జరిగినట్లు సమాచారం. కాగా ఇక్కడే గురువారం రాత్రి పాకిస్తాన్ సూపర్ లీగ్ (%ూూూ%) మ్యాచ్ జరగాల్సి ఉంది. బాబర్ ఆజం కెప్టెన్సీలోని పెషావర్ జల్మీ- డేవిడ్ వార్నర్ సారథ్యంలోని కరాచీ కింగ్స్ మధ్య మ్యాచ్ నిర్వహించేందుకు పాక్ క్రికెట్ బోర్డు షెడ్యూల్ ఖరారు చేసింది. అయితే, స్టేడియానికి దగ్గర్లోనే డ్రోన్ దాడి జరగడంతో అప్రమత్తమైన పాక్ బోర్డు.. క్రికెటర్లు రావల్పిండి విడిచి వెళ్లిపోవాలని ఆదేశించినట్లు వార్తలు వస్తున్నాయి. పాకిస్తాన్‌కు చెందిన ఓ జర్నలిస్టు సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని వెల్లడించినట్లు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. డ్రోన్ దాడి నేపథ్యంలో అత్యవసరంగా సమావేశమైన పీసీబీ అధికారులు పీఎస్ఎల్ కొనసాగింపు , వేదికల మార్పు తదితర అంశాల గరించి చర్చినట్లు తెలుస్తోంది. కాగా న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, సౌతాఫ్రికా, జింబాబ్వే తదితర దేశాలకు చెందిన పలువురు క్రికెటర్లు ప్రస్తుతం పాక్‌లోనే ఉన్నారు. మరోవైపు.. భారత్- పాక్ పరస్పర దాడుల నేపథ్యంలో తమ పౌరులను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అమెరికా చెప్పడం పరిస్థితుల తీవ్రతకు అద్దం పడుతోంది.ఇలాంటి సమయంలో పాక్ టీ20 లీగ్ కొనసాగకపోవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు.. రావల్పిండిలో ఈరోజు జరగాల్సిన మ్యాచ్‌ను కరాచీకి తరలించారనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి. కాగా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025 నిర్వహణ హక్కులు దక్కించుకు న్న పాక్.. ఇటీవలే భారీగా డబ్బు ఖర్చు పెట్టి స్టేడియాలను పునరుద్ధరించింది.




# నాని 'హిట్ 3' సంచలనం..
# విడుదలైన ఆరు రోజుల్లోనే బ్రేక్ ఈవెన్!

టాలీవుడ్ టాలెంటెడ్ హీరో నాని నటించిన తాజా చిత్రం 'హిట్ 3' బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. మే 1, 2025న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం.. ఆరు రోజుల్లోనే బ్రేక్ ఈవెన్ సాధించి ట్రేడ్ వర్గాలను సైతం ఆశ్చర్యపరిచింది. విడుదలైన మొదటి రోజు నుంచే పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతున్న 'హిట్ 3' ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. నాని కెరీర్‌లోనే అత్యంత వేగంగా బ్రేక్ ఈవెన్ సాధించిన చిత్రం ఇదే కావడం విశేషం. ఈ సినిమా ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్ల గ్రాస్ వసూళ్లను దాటి, నిర్మాతలకు లాభాల పంట పండిస్తోంది. 'హిట్' ఫ్రాంచైజీలో వచ్చిన ఈ మూడో చిత్రంపై విడుదలకు ముందు నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. వాటిని అందుకుంటూ, హిట్ 3 సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించడంలో సఫలమైంది. నాని నటన, శైలేష్ కోలను కథనం, దర్శకత్వం సినిమా విజయానికి ప్రధాన కారణాలని విశ్లేషకులు చెబుతున్నారు. తక్కువ సమయంలోనే బ్రేక్ ఈవెన్ సాధించిన ఈ చిత్రం రాబోయే రోజుల్లో మరిన్ని రికార్డులు సృష్టిస్తుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. దాంతో, నాని అభిమానులతో పాటు సాధారణ ప్రేక్షకులు కూడా ఈ సినిమా బ్లాక్ బస్టర్ కావడంతో ఆనందిస్తున్నారు.

# ఈసారి తిరుమల దర్శనం.. జీవితంలో మర్చిపోను

'నా జీవితంలోనే ఈ రోజు (మే 08) స్వామి దర్శనం అద్భుతంగా జరిగింది. థ్యాంక్స్ టూ అభయ్(కొడుకు). నిన్న రాత్రి స్వాతి(భార్య)-నేను మా రూంలో నిద్రపోతుంటే.. అభయ్ ఎవరితోనూ మాట్లాడుతున్నట్లు అనిపించి వచ్చి చూశాం. చేతిలో స్వామి కీ చైన్ పట్టుకుని దేవుడితో మాట్లాడుతూ కనిపించాడు. తనతో పాటు ఇంటికి వచ్చేయమని వెంకటేశ్వర స్వామిని అడుగుతున్నాడు. ఇదంతా చూసి నాకు చాలా ముద్దుగా అనిపించింది. ఈ రోజు ఉదయం దర్శనం ముగిసిన తర్వాత బయటకొచ్చేస్తుంటే అయ్యగారు(దేవుడు) నుంచి మరోసారి పిలుపు వచ్చింది. దాదాపు 10 నిమిషాల పాటు గర్భగుడిలో కూర్చున్నాం. ఇదంతా అనిర్వచనీయమైన అనుభూతి. అభయ్ కి దేవుడి ఇచ్చిన బహుమతిలా అనిపించింది. నమో వెంకటేశాయ' అని శైలేష్ కొలను రాసుకొచ్చాడు. స్వతహాగా డాక్టర్ అయిన శైలేష్ కొలను.. ఆస్ట్రేలియాలో జాబ్ చేశాడు. కానీ సినిమాలపై ఆసక్తితో తిరిగి స్వదేశానికి వచ్చేశాడు. 2020లో 'హిట్' మూవీతో సక్సెస్ అందుకున్నాడు. దీని తర్వాత హిట్ 3, సైంధవ్, తాజాగా హిట్ 3 చిత్రాలతో ప్రేక్షకుల్ని ఎంటర్ టైన్ చేశాడు. త్వరలో కొత్త ప్రాజెక్ట్ గురించి ప్రకటించనున్నాడు.





## వీరమల్లు పరాక్రమం చూపించేది జూన్‌లోనా..
# కొత్త రిలీజ్ డేట్‌పై ఆసక్తికర చర్చ

రాజకీయాలలోకి వచ్చాక పవన్ కళ్యాణ్ సినిమాలు చేయడం పూర్తిగా తగ్గించేశారు. ఆయన ఎప్పుడో కమిటైన హరిహర వీరమల్లు చిత్రం పూర్తి చేసి త్వరగా ప్రేక్షకుల ముందుకు తేవాలని అనుకున్నా కూడా అది కుదరడం లేదు. రిలీజ్ డేట్ చెప్పడం సడెన్ గా వాయిదా వేయడం గత ఏడాదిగా చూస్తూనే ఉన్నాం. దాదాపు 12 సార్లు మూవీ రిలీజ్ వాయిదా పడింది. చివరిగా మే 9న రిలీజ్ అంటూ మరో తేదీ ప్రకటించారు. కానీ పవన్ అప్పటికి పూర్తి చేయాల్సిన పార్ట్ మిగిలిపోవడంతో చిత్రం తిరిగి వాయిదా పడింది. అయితే ఇటీవల చిత్రానికి సంబంధించి ఓ అప్‌డేట్ ఇచ్చారు. మూవీ షూటింగ్ పూర్తైందని తెలిపారు. దీంతో అందరు మూవీ జూన్‌లో వస్తుందేమో అని అనుకుంటున్నారు. తాజాగా హరిహర వీరమల్లు రిలీజ్ డేట్‌కి సంబంధించిన ఓ వార్త నెట్టింట హల్‌చల్ చేస్తుంది. ఈ మూవీ జూన్ 12 రిలీజ్ కానున్నట్లు టికెట్స్ బుకింగ్ యాప్ 'బుక్ మై షో తెలిపింది. దీనికి సంబంధించి ఓ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే, ఇదే రిలీజ్ డేట్ అంటూ పవన్ ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్ కూడా ఫిక్స్ చేసేస్తున్నారు. మరి ఇది నిజమా? అబద్ధామా? అన్నది తేల్చా ల్సింది మేకర్స్. వాళ్లు అధికారికంగా ఇంకా ఎలాంటి రిలీజ్ డేట్ ప్రకటించలేదు. మరి ఈ తేదీ విషయంలో మేకర్స్ ఆలోచన చేస్తున్నట్లుగా లీక్ రావడంతో బుక్ మై షో ఇలా ప్రకటించి ఉంటుందా అనే దానిపై క్లారిటీ రావలసి ఉంది. అయితే ప్రస్తుతం సినిమాకి సంబంధించి ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. చిత్రీకరణ పూర్తయినంత వరకూ సీజీ పూర్తయింది. బ్లాక్ బస్టర్ సాంగ్స్, అదిరిపోయే ట్రైలర్ త్వరలోనే విడుదల కానున్నట్టు తెలుస్తుంది. ఇప్పటికే రీ రికార్డింగ్, డబ్బింగ్, వీఎఫ్ఎక్స్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. చిత్రానికి సంబంధించి విడుదలైన లుక్స్, సింగిల్స్ ఆకట్టుకుంటున్నాయి.పవన్ సరసన నిధి అగర్వాల్ జంటగా నటిస్తుండగా.. బాబీ డియోల్, అనుపమ్ ఖేర్, నోరాహి ఫతేహి, విక్రమ్ జీత్, జిషుసేన్ గుప్తా, సునీల్, నాజర్, కబీర్ సింగ్, సుబ్బరాజు తదితరులు కీలక పాత్రలు పోషించారు.

# మరో డిఫరెంట్ మూవీతో మంచు హీరో

గత కొన్నిరోజుల నుంచి మంచు కుటుంబం వార్తల్లో నిలుస్తూనే ఉంది. ఎందుకంటే మనోజ్-విష్ణు మధ్య మొదలైన పంచాయితీ.. కొన్నిరోజుల ముందు వరకు కూడా సాగింది. మరీ ముఖ్యంగా 'కన్నప్ప'కు పోటీగా తన 'భైరవం' సినిమాని రిలీజ్ చేస్తానని మనోజ్ ప్రకటించడం హాట్ టాపిక్ ?అయింది. కన్నప్ప వాయిదా పడటంతో మనోజ్ కూడా సైలెంట్ అయిపోయాడు. సరే ఈ సంగతులన్నీ పక్కనబెడితే మంచు మనోజ్ నుంచి మరో క్రేజీ న్యూస్ బయటకొచ్చింది. 'అత్తరు సాయిబు' పేరుతో ఓ సినిమా చేయబోతున్నాడని టాక్ వినిపిస్తుంది. గతంలో '90 ఎమ్ఎల్' తీసిన దర్శకుడు శేఖర్ రెడ్డి.. మనోజ్ తో మూవీ చేయబోతున్నాడని తెలుస్తోంది. టైటిల్ చూస్తేనే సమ్ థింగ్ డిఫరెంట్ అనేలా ఉంది. మరి ఈ మూవీలో మనోజ్ ఎలా కనిపిస్తాడో ఏమో? ప్రస్తుతానికి ఇదంతా ఇంకా అనధికారికమే. త్వరలో ప్రకటిస్తారేమో? మనోజ్ కెరీర్ విషయానికొస్తే.. చాన్నాళ్లుగా సినిమాలకు దూరమైన ఇతడు.. 'మిరాయ్', 'భైరవం' సినిమాల్లో నటించాడు. ఈ రెండు ఈ ఏడాదే థియేటర్లలోకి రానున్నాయి



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com